

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ ఆదివారం 26-3-89 సంపుటం:75 సంచిక: 355 పుటలు:8+ అనుబంధం 24పేజీలు చెల:రు.1-25

తమిళనాడు

అసెంబ్లీలో బాక్సింగ్

28మంది సస్పెన్షన్

జయలలిత, మూపనార్, మంత్రులు సహా అనేకమందికి గాయాలు

మద్రాసు, మార్చి 25 : తమిళనాడు శాసనసభలో అధికార ఎ. డి. ఎం. కె సభ్యులు ప్రతిపక్ష డి. ఎం. కె సభ్యులు పరస్పరం కొట్లాటలకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది. ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తన బడ్జెట్ ఉపన్యాసాన్ని చదివి వినిపించలేకపోయారు.

మైకులు విరగగొట్టడంతో పాటు సభ్యులు బడ్జెట్ పత్రాలను ఒకరిపై ఒకరు విసురుకొన్నారు.

ప్రతిపక్ష నాయకురాలు కుమారి జయలలిత ముఖ్యమంత్రి శ్రీకరుణానిధిపై వెంటనే సభాహక్కుల ఉల్లంఘన నోటీసుకు అనుమతి యివ్వాలని పట్టుబట్టడంతో సభలో గలభా మొదలైంది.

పరిస్థితి తీవ్రమై కొందరు బడ్జెట్ పత్రాలనుముఖ్యమంత్రి వైపు విసరడం ప్రారంభించిందరంలో మార్షల్స్ అయనకు రక్షణ కల్పించవలసిన పరిస్థితి ఏర్పడింది.

కుమారి జయలలితపైకూడా కొందరు బడ్జెట్ పత్రాలను విసిరారు. అవి పేరుతూ బయటకు రావడం కన్పించింది.

స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ వీరపాండి ఆదిత్యన్ గాయపై రక్తం కారింది. ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చుట్టూ మంత్రులుండడం రక్షణగా నిలబడ్డారు. శనివారం సభలో గందరగోళం గత సంవత్సరం జనవరి 28న జరిగిన పరిస్థితిని గుర్తుకు తెచ్చింది.

ఎ.ఐ.డి.ఎమ్.కె సభ్యులు ముందుగా ప్రేమలతకు ఒక సభ్యుడు ప్రశ్నం ప్రారంభించకముందే [illegible] శ్రీ కరుణానిధి విలేకరులతో చెప్పారు. తాను నేరాలకు పాల్పడుతున్నట్లు కుమారి జయలలిత ఆరోపించినప్పుడు కూడా అధికారపక్ష సభ్యులు మౌనంగానే ఉన్నారని ఆయన అన్నారు. బడ్జెట్ ఉపన్యాసం చదవడం పూర్తి చేసిన వెంటనే ఏదుఎడి ఎంకె సభ్యులు ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె సభ్యులు దూసుకువచ్చి మీద గుద్దారని. దానితో తన అడ్డాలు పగిలి పోయాయని శ్రీ నిధి ఆరోపించారు.

సభను కొట్టివేసిందాగ్రీ సంగోట్టియన్ కుమారి జయలలిత ప్రవేశపెట్టిన తీర్మానం మేరకు ఈ సస్పెన్షన్లు చేశారు.

సభా కార్యక్రమాలు జరగకుండా అన్నాడిఎంకె సభ్యులు అడ్డుకున్నారని సభ ప్రకటించారు. క్రమశిక్షణను భంగ కరంగా ఉండే విధంగా వ్యవహరించారని శ్రీ అంబజగన్ ఈ తీర్మానంలో ఆరోపించారు.

బడ్జెట్ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి చదవకుండా వారు నిరోధించారని. ఆయన చేతుల నుండి బడ్జెట్ కాగితాలు గుంజుకున్నారని కూడా ఆయన ఆరోపించారు.

అన్నాడిఎంకె కాంగ్రెస్(ఐ) సిపిఐ. జనతా, ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సభ నుండి బయటికి వెళ్ళిన సమయంలో ఈ తీర్మానాన్ని ఓటింగుకు పెట్టారు. సభదీనిని ఆమోదించింది.

కుమారి జయలలిత శ్రీమూపనార్‌లతోసహా అనేకమందికి ఎమ్.కె., ఎ.ఐ.ఎడి.ఎం.కె.కాంగ్రెస్ పార్టీలను చెందిన సభ్యులు శనివారం శాసనసభలో జరిగిన ఘర్షణలో గాయపడ్డారు. సభ్యులు పరస్పరం ఒకరిపై ఒకరు పైన్ను, మైకులు బడ్జెట్ పత్రాలు విసురుకొన్నారు.

అఖిలభారత అన్నా డి ఎం కెకు చెందిన 28 మంది సభ్యులను శనివారం 31 వరకు శాసనసభ నుండి సస్పెండ్ చేశారు.

సభా నాయకుడు శ్రీ కె. అంబజగన్ ప్రవేశపెట్టిన తీర్మానం మేరకు ఈ సస్పెన్షన్లు చేశారు.

సభా కార్యక్రమాలు జరగకుండా అన్నాడిఎంకె సభ్యులు అడ్డుకున్నారని సభ ప్రకటించారు. క్రమశిక్షణను భంగకరంగా ఉండే విధంగా వ్యవహరించారని శ్రీ అంబజగన్ ఈ తీర్మానంలో ఆరోపించారు.

బడ్జెట్ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి చదవకుండా వారు నిరోధించారని. ఆయన చేతుల నుండి బడ్జెట్ కాగితాలు గుంజుకున్నారని కూడా ఆయన ఆరోపించారు.

అన్నాడిఎంకె కాంగ్రెస్(ఐ) సిపిఐ. జనతా, ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సభ నుండి బయటికి వెళ్ళిన సమయంలో ఈ తీర్మానాన్ని ఓటింగుకు పెట్టారు. సభదీనిని ఆమోదించింది.

శ్రీ కరుణానిధి బడ్జెట్ ఉపన్యాసాన్ని చదవడం ప్రారంభించారు.

శాసనసభ బడ్జెట్ సమావేశాలకోసం శనివారం సమావేశమైన వెంటనే సభలో కాంగ్రెస్ ఉపనాయకుడు కుమారి ఆనందన్ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి వ్యతిరేకంగా సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. కుమారి జయలలిత స్పీకర్ శ్రీ తనుశకుడిమగన్‌కు వ్రాసిన లేఖను తెరవవలసిందిగా శ్రీకరుణానిధి పోలీసులను ఆదేశించిన కారణంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

దీర్ఘకాలం తరువాత సభా కార్యకలాపాలలో పాల్గొన్న కుమారి జయలలిత ఈ అంశాన్ని వెంటనే చేపట్టాలని కోరారు. ఒక నేరపూర్వకమైన కుట్ర పన్నినందుకు శ్రీకరుణానిధి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

మాజీ స్పీకర్ శ్రీ పి.హెచ్. పాండియన్ కొన్ని వ్యాఖ్యలు చేయడంతో ఎ ఐఎడిఎమ్‌కె ప్రతిపక్షసభ్యులు నిరసన తెలిపారు.

ఈ విషయానికి ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయా లేవా అని పరిశీలించి సోమవారం ఈ విషయం చేపడతామని స్పీకర్ చెప్పారు. బడ్జెట్ సమర్పించడానికి గవర్నర్ ఈ రోజు విజ్ఞప్తి చేయనందున ఈ అంశాన్ని ఈరోజు చేపట్టమని చెప్పారు.

కుమారి జయలలిత శ్రీమూపనార్‌లతోసహా అనేకమందికి ఎమ్.కె., ఎ.ఐ.ఎడి.ఎం.కె సభ్యులు పరస్పరం ఒకరిపై ఒకరు పైన్ను, మైకులు బడ్జెట్ పత్రాలు విసురుకొన్నారు.

అఖిలభారత అన్నా డి ఎం కెకు చెందిన 28 మంది సభ్యులను శనివారం 31 వరకు శాసనసభ నుండి సస్పెండ్ చేశారు.

సభా నాయకుడు శ్రీ కె. అంబజగన్ ప్రవేశపెట్టిన తీర్మానం మేరకు ఈ సస్పెన్షన్లు చేశారు.

సభా కార్యక్రమాలు జరగకుండా అన్నాడిఎంకె సభ్యులు అడ్డుకున్నారని సభ ప్రకటించారు. క్రమశిక్షణను భంగకరంగా ఉండే విధంగా వ్యవహరించారని శ్రీ అంబజగన్ ఈ తీర్మానంలో ఆరోపించారు.

బడ్జెట్ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి చదవకుండా వారు నిరోధించారని. ఆయన చేతుల నుండి బడ్జెట్ కాగితాలు గుంజుకున్నారని కూడా ఆయన ఆరోపించారు.

అన్నాడిఎంకె కాంగ్రెస్(ఐ) సిపిఐ. జనతా, ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సభ నుండి బయటికి వెళ్ళిన సమయంలో ఈ తీర్మానాన్ని ఓటింగుకు పెట్టారు. సభదీనిని ఆమోదించింది.

గవర్నర్‌కు విన్నవించిన

గందరగోళం, గలాభా, కొట్లాటలతో రాష్ట్ర శాసన సభలో నెలకొన్న వాతావరణంపట్ల కలవర పడిన ప్రతిపక్ష నాయకురాలు కుమారి జయలలిత తన పార్టీకిచెందిన 27మంది సభ్యులను వెంట బెట్టుకొని వెళ్ళి గవర్నర్ శ్రీ సి. సి. అలెగ్జాండర్‌ను కలిసారు.

డి ఎంకెకు చెందిన మంత్రులు, సభ్యులు తనపై జరిపిన దాడితో సహా శనివారం శాసన సభలో జరిగిన దుర్ఘటనలన్నింటినీ ఆమె గవర్నర్‌కు వివరించారు.

తన విన్నపాన్ని లిఖిత పూర్వకంగా ఇచ్చిన పక్షంలో కేంద్ర ప్రభుత్వానికి పంపగలనని గవర్నర్ ఆమెకు సూచించారు.

హత్యకు కుట్ర

తననుసభలోనే హత్య చేయడానికి పన్నాగం పన్నారని ఆమెఆరోపించారు. పలువురు మంత్రులు, డి. ఎం. కె సభ్యులు పైళ్ళతో తన తలపై మోదారని కూడా ఆమె చెప్పారు.

మంత్రిగారు నాచీర చింపారు

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ దురై మురుగన్ తనచీర చింపారన్నారని దానితో తాను కింద పడిపోయానని ఆమె గవర్నర్‌కు విన్నవించారు.

శనివారం శాసనసభలో జరిగిన ఘర్షణలో గాయపడిన కుమారి జయ

(మిగతా 2 వ పేజీలో)

రాజీనామాలకు 27న ముహూర్తం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: అనమోదితవర్గానికి చెందిన మాజీ మంత్రి శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి శ్రీ కె. జానారెడ్డి తమ శాసన సభ్యత్వాలకు రాజీనామాలు చేయడానికి శనివారంనాడు ముహూర్తం కుదరలేదు.

ఉదయం 11గంటల ప్రాంతంలో శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి రాజీనామా లేఖ ఇవ్వడానికి స్పీకర్ దగ్గరకు వెళ్ళారు. అయితే శాసనసభ బయట పేరే ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్ళినందువల్ల శ్రీకృష్ణమూర్తి తన ప్రయత్నాన్ని విరమించుకొని ఇంటికి వెళ్ళిపోయారు.

విలేకర్లు అడిగినప్పుడు రాజీనామా చేసి మీకు వార్త అందివ్వాలనే వచ్చాను. అయితే స్పీకర్ గారు లేరు అని శ్రీ కృష్ణమూర్తి అన్నారు.

శ్రీ కృష్ణమూర్తి వచ్చిన కొద్ది సేపటికే శ్రీ జానారెడ్డి కూడా స్పీకర్ చాంబర్‌కు వచ్చి ఆయన లేకపోవడంతో వెనుదిరిగారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాకు క్రెడిబిలిటీ (ప్రతిష్ఠ) ఉందేట్లు చూడండి అని కోరారు.

ఇదిలా ఉండగా ముఖ్యమంత్రిని ఘాటుగా విమర్శిస్తూ దుర్వాకరలో ప్రకటన చేసిన అనమోదితవర్గం శాసన సభ్యుడు శ్రీదామోదరామచంద్రారెడ్డిని సస్పెండ్ చేసి సంజాయిషీ కోరేందుకు పార్టీ అధిష్ఠానవర్గం ఆలోచిస్తున్నది. శ్రీరామచంద్రారెడ్డి చేసిన ప్రకటనలను పరిశీలిస్తున్నామని పార్టీప్రధానకార్యదర్శి శ్రీఅలోకగజపతిరాజు చెప్పాడు.

శ్రీ రామచంద్రారెడ్డి రాజీనామా చేస్తానని కూడా ప్రకటించాడు. అయితే అయన రాజీనామా ఇంతవరకు చేయలేదు. ఈరోజు రాజీనామా చేయలేకపోయిన శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి, శ్రీ జానారెడ్డి సోమవారం సాయంత్రం రాజీనామా చేయడం జరుగుతుందని ధృవపరిస్తున్నారు.

థక్కర్ నివేదిక తారుమారుకాదు

న్యూఢిల్లీ, మార్చి 25. థక్కర్ కమీషన్ నివేదికను తారుమారు చేసే ప్రసక్తి లేదని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ స్పష్టం చేశారు. రాష్ట్రపతిభవన్‌లో ఆయన పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా ముచ్చటిస్తూ, ఈ విషయం తెలియజేశారు. "ఇందిరాగాంధి హత్యకేసు సంబంధించి థక్కర్ కమీషన్ రూపొందించిన నివేదికను వచ్చే సోమవారం పార్లమెంటులో ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. ఒక వేళ అవసరమని భావిస్తే సభ దానిపై చర్చను కూడా చేపడుతుంది" అని శ్రీరాజీవ్ చెప్పారు. "ఒక సారి ఆనివేదికను సభముందుంచితే నిజం బయటపడుతుంది" అని కూడా ప్రధాని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

అక్రమ ప్రాజెక్టులను ఆపండి

కర్ణాటకకు రాష్ట్రఅసెంబ్లీ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా కర్ణాటక ప్రభుత్వం అనేక నీటి పారుదల ప్రాజెక్టులను అక్రమంగా నిర్మించుకుంటున్నందున ఈ పరిస్థితిని పరిశీలించడానికి సభాసంఘాన్ని నియమించి నిపుణుల సహాయంతో పరిశీలించి తగునివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు చేసిన సూచనను శనివారం నాడు అసెంబ్లీలో ప్రతిపక్షనాయకులందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు.

ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కర్ణాటక రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతూ శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు చేసిన సూచనను సభ అంగీకారం తెలిపింది.

ప్రశ్నోత్తరాల సమయంలో కర్ణాటక ప్రభుత్వం ఎగువ కృష్ణా ప్రాజెక్టు ఎత్తును పెంచే విషయంపై శ్రీయుతులు సి. విఠల్‌రెడ్డి, వి. నారాయణరావు, జి. యాదగిరిరెడ్డి ప్రభృతులు అడిగిన ప్రధాన ప్రశ్నకు చిన్ననీటి వనరుల శాఖామంత్రి శ్రీ జి. నాగిరెడ్డి సమాధానం చెపుతుండగా పలు అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ పై సూచన చేసారు.

ఈ విషయాలను లోతుగా చర్చించేందుకు ఒకటి రెండు రోజులలో ప్రతిపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది.

కృష్ణానది జలాల ట్రిబ్యునల్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు 800 టి.ఎం.సి.లు, కర్ణాటకకు 700 టి.ఎం.సి.లు, మహారాష్ట్రకు 560 టి.ఎం.సి.ల నీరు పంపిణీ సమానంగా జరగవలసి ఉన్నందున ఈ మూడు రాష్ట్రాలకు 2 వేల 60 టి.ఎం.సి.ల నీరు కేటాయించడం జరిగిందని ఈ మూడు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ చివరి రాష్ట్రం కనుక సముద్రంలో కలిసే మిగులు జలాలను వినియోగించుకోవడానికి బచావత్ అవార్డు ప్రకారం మన రాష్ట్రానికి హక్కు ఉన్నదని దాని ప్రకారం మనం ప్రాజెక్టులను అమలు జరుపుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

బచావత్ అవార్డు ప్రకారం కర్ణాటక ప్రభుత్వం వ్యవహరించకుండా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగిందని మన రాష్ట్ర హక్కులకు కర్ణాటక ప్రభుత్వం భంగకరంగా వ్యవహరిస్తున్నందున ఈ విషయంలో ఒక తీర్మానం చేసి సంఘానికి పంపితే సమంజసంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

మైనర్ ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ జి. నాగిరెడ్డి ప్రధాన ప్రశ్నకు సమాధానం చెబుతూ మొత్తం 80.1 టి.ఎం.సి.ల నీరును నిలువ చేయడానికి వీలుగా కర్ణాటక ప్రభుత్వం ఎగువ కృష్ణా ప్రాజెక్టుకుగాను రెండు రిజర్వాయర్లను అంటే 1615 అడుగుల పూర్తి రిజర్వాయరు మట్టంతో నారాయణపురం వద్ద ఒక రిజర్వాయరును 1680 అడుగుల పూర్తి రిజర్వాయరు మట్టంలో ఆల్‌మట్టి కార్యక్రమంలో రిజర్వాయరును నిర్మించేందుకు కేంద్రప్రభుత్వం నుంచి ఆమోదం పొందిందని తెలిపారు.

నీటి నిల్వ శక్తిని 227.10 టి.ఎం.సి.లకు పెంచడానికి ఆల్‌మట్టి డామ్ పూర్తి రిజర్వాయరు మట్టాన్ని 1680 అడుగులు నుంచి 1720 అడుగులకు పెంచాలని కోరుతూ కర్ణాటక ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని అయితే కేంద్ర ప్రభుత్వం ఇందుకు ఆమోదం తెలపలేదని మంత్రి తెలిపారు.

ఆల్‌మట్టి డామ్ పూర్తి రిజర్వాయరు మట్టాన్ని 1720 అడుగులకు పెంచినట్లయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చే కృష్ణానది ప్రవాహం తగ్గిపోయి సగటు సంవత్సరంలో రాష్ట్రం తనవంతు 800 టి.ఎం.సి.ల నీరును వినియోగించుకోవడానికి వీలుపడదని మంత్రి తెలిపారు.

ఈ అంశాన్ని పరిశీలించడానికి మన రాష్ట్రానికి అవకాశం ఇచ్చేంతవరకు ఎగువ కృష్ణాప్రాజెక్టు రెండవదశకు అనుమతి మంజూరు చేయరాదని మన ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని, మన ప్రభుత్వం తెలియజేసిన అభ్యంతరం కేంద్రం పరిశీలనలో ఉన్నదని మంత్రి తెలిపారు.

ఈ రెండు రిజర్వాయర్లు ద్వారా 260 టి.ఎం.సి.ల నీరును వినియోగించుకోవడానికి కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదనలను కేంద్రానికి పంపి 340 టి.ఎం.సి.ల నీరు సామర్థ్యానికి మార్చుకుంటూ, మళ్ళీ ప్రతిపాదనలను కేంద్రానికి పంపానని కేంద్రం 103 టి.ఎం.సి.ల నీరును మాత్రమే 6 లక్షల ఎకరాల విస్తీర్ణానికి వినియోగించవలసిందిగా అనుమతి ఇచ్చిందని, అనుమతి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనల ప్రకారం నిర్మాణం ప్రారంభించకుండా 440 టి.ఎం.సి.ల నీరు వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి కర్ణాటక ప్రభుత్వం పంపిందని వివిధ అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానంగా తెలిపారు.

బచావత్ అవార్డు ప్రకారం కాకుండా ఈ రెండు రిజర్వాయర్ల సామర్థ్యాన్ని కర్ణాటక ప్రభుత్వం పెంచడం అన్యాయం అని మనరాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వానికి తెలియజేసిందని, ఈ అవార్డు ప్రకారం ఏవి ప్రాజెక్టులకు ప్రతిపాదనలు పెట్టారో వివరాలు అడగటం కూడా జరిగిందని ఆయన తెలిపారు.

ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల శ్రీశైలం, జూరాల, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని ఈ విషయంలో చర్య తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి లేఖకూడా రాసారని మంత్రి శ్రీ నాగిరెడ్డి మరో అనుబంధ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి శ్రీ శంకరానంద్ ఈ విషయంలో ఎవరికి అన్యాయం జరగదని ట్రిబ్యునల్ అవార్డును అమలు జరుపుదామని రాష్ట్రప్రభుత్వానికి తెలియచేసారని

(మిగతా 2 వ పేజీలో)

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వస్తే....

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: కేంద్రంలో నేషనల్ ఫ్రంటు అధికారంలోకివస్తే బచావత్ అవార్డుప్రకారం వివిధ రాష్ట్రాలు నీరును సమానంగా వినియోగించే విషయంలో ఎటువంటి అవకతవకలు జరగనివి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శనివారంనాడు అసెంబ్లీలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో కర్ణాటక ప్రభుత్వం ఎగువ కృష్ణాప్రాజెక్టు ఎత్తును పెంచే విషయంపై శ్రీయుతులు సి. విఠల్‌రెడ్డి, వి. నారాయణరావు, జి. యాదగిరిరెడ్డి ప్రభృతులు అడిగిన ప్రధాన ప్రశ్నకు చిన్ననీటి వనరుల శాఖామంత్రి శ్రీ జి. నాగిరెడ్డి సమాధానం చెపుతుండగా పలు అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ పై సూచన చేసారు.

ఈ విషయాలను లోతుగా చర్చించేందుకు ఒకటి రెండు రోజులలో ప్రతిపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది.

కృష్ణానది జలాల ట్రిబ్యునల్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌కు 800 టి.ఎం.సి.లు, కర్ణాటకకు 700 టి.ఎం.సి.లు, మహారాష్ట్రకు 560 టి.ఎం.సి.ల నీరు అవార్డు ప్రకారం కేటాయించిన దాని కంటే ఎక్కువ నీళ్ళు వినియోగించుకుంటున్నారు.

అటువంటప్పుడు శ్రీ ఎన్టీ ఆర్ తన మిత్రపక్ష ప్రభుత్వంతో చర్చలు జరిపి ఈ సమస్యను పరిష్కరించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

అవార్డు ప్రకారం కేటాయించిన దాని కంటే ఎక్కువ నీళ్ళు వినియోగించుకుంటున్నారు.

అటువంటప్పుడు శ్రీ ఎన్టీ ఆర్ తన మిత్రపక్ష ప్రభుత్వంతో చర్చలు జరిపి ఈ సమస్యను పరిష్కరించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

నదీజలాల వివాదాలుండవు : ఎన్టీఆర్

(కాం) మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంటు అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన మిత్రపక్షమే కర్ణాటకలో అధికారంలో ఉన్నది. కర్ణాటక రాష్ట్రానికి బచావత్ అవార్డు ప్రకారం కేటాయించిన దానికంటే ఎక్కువ నీళ్ళు వినియోగించుకుంటున్నారు.

కేంద్రం ఒక మిత్రపక్ష ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్ రామారావు చెపుతున్నారు. అటువంటి మిత్రపక్ష అయిన కేంద్రం వద్దకు వెళ్ళి అది ఇవ్వండి అని అడగటం దేనికని ఆయన ప్రశ్నించారు.

నేను నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడిగానే చెపుతున్నాను అని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు అంటూ నేషనల్ ఫ్రంటులో మిత్రావమానం పటిష్టమైన మైత్రీభావం ఉన్నది. నేషనల్ ఫ్రంటు మైత్రికి రాష్ట్రాభివృద్ధికి సంబంధంలేదు. రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగానా బాధ్యత నెరవేర్చడం జరుగుతున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు బాధ్యతల విషయంలో రాజీ పడడం జరగదని అన్నాడు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును ఆయన నివాసంలో కలుసుకొన్న జనతాదళ్ ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే

పెడితే పెళ్ళి లేకపోతే పెటాకులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: పెడితే పెళ్ళి, లేకపోతే పెటాకులు అన్నట్లుగా, పదవులోనే రాజకీయాలను కాలిచేసే సంస్కారం శ్రీ వసంత నాగేశ్వరరావుకు బాగా వంట పట్టిందని పురపాలక శాఖమంత్రి శ్రీ వడ్డి రంగారావుపోలాటు మాజీముఖ్యులు శ్రీ కళావెంకట్రావు, శ్రీ యనుమల రామకృష్ణుడు, శ్రీమతి ప్రతిభాభారతి, శాసన సభ్యులు శ్రీ చిక్కాల రామచంద్రరావు, శ్రీమతి ఎం. ఇందిర విమర్శించారు.

శనివారంనాడు ఒక సంయుక్త ప్రకటనలో పైవిధంగా విమర్శించగా పార్టీకి సంబంధించిన మౌలిక నిర్ణయాలన్నీ వివిధ స్థాయిల్లోని పార్టీ వ్యవస్థల్లో చర్చించి తీసుకున్న నిర్ణయాలేనని, ఈ సమావేశాలలో శ్రీ వసంత స్వయంగా పాల్గొని సహోపన్యాసాలు కూడా చేశారని, ఈరోజు 'అంతర్గత ప్రజాస్వామ్యం' లేదనడం హాస్యాస్పదమని వారు విమర్శించారు.

కక్షక పరిషత్‌కు శ్రీ చంద్రదాబే అధ్యక్షుడని అప్పుడు చెప్పి, యిప్పుడు ఆ వివరాలే తనకు తెలియలేకనడం పదవి వుంటే పాదాలివందనం లేకపోతే చిల్పిచెండాటలా చందంగా ఉందన్నాడు.

ఎన్టీఆర్ మద్రాస్ పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావు శనివారంనాడు మద్రాసు బయలుదేరి వెళ్లాడు. రేపంతా ఆయన మద్రాసులో వుండి సోమవారం ఉదయం కాళహస్తి వెళ్తాడు.

టి.వి. సీరియల్ మహాభారత్

(4వ పేజీలో)

నాచారంలో కార్మికులు రోడ్డున పడుతున్నారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తన స్టూడియోని నాచారం ప్రాంతానికి మార్చినప్పటినుంచీ కార్మికులకు కడగండ్లు మొదలయినాయనీ, కాలవ్యయం పెరుగడే ప్రమాదముస్తదని అదికారులు ఆ ప్రాంతంలో పరిశ్రమలను బలవంతంగా మూసివేయిస్తున్నారని జనతాదళ్ శాసనసభ్యుడు శ్రీ నాలుసని నర్సింహారెడ్డి ఆరోపించాడు.

పరిశ్రమలు, కార్మిక, ఉపాధి కల్పనారాధల పద్దులపై శాసనసభలో జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ నర్సింహారెడ్డి పైవివరాలు చెప్పారు. శ్రీ ఎన్.టి.ఆర్. తన స్టూడియోను నాచారానికి మార్చిన కారణంగా పరిశ్రమలు మూతపడి అడుపండల మంది కార్మికుల బ్రతుకులు బజారునపడ్డాయని ఆయన పేర్కొంటూ ఎన్.టి.ఆర్‌లాంటి ఒక వర్ధమాన సామాన్యులయితే మరో పద్దతా అని ప్రశ్నించాడు.

సంస్థలలో పడిన పారిశ్రామిక రంగాన్ని దాగు పరిచేందుకు ముఖ్యమంత్రి దోక్యం కల్పించు కోవలసిన అవసరమేంలయినా వున్నదని ఆయన అన్నాడు. పారిశ్రామికాభివృద్ధిరాష్ట్రంలో కుంటు పడుతుంటే కేంద్రం మీద నెపాన్ని నెట్టడితే ఫలిత ముండదనీ, మన వంతు కృషి మనమూ చేయాలని శ్రీ రెడ్డి చెప్పాడు.

రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శిస్తూ తమ హక్కుల కోసం సమ్మె చేసిన కార్మికులపై కేసులు నమోదుచేసి ప్రభుత్వంఅక్రమాలకోట్లు ప్రకటించే యాజమాన్యాలపై కేసులెందుకు పెట్టదని ప్రశ్నించాడు.

ఈ సందర్భంలోనే శ్రీరెడ్డి చిన్న పరిశ్రమల పరిశ్రమల మంత్రి శ్రీ ఇషి కుర్దీన్ రాజుఖాన్‌ను వుద్దేశించి."పాపం దాదుఖాన్ హెల్పులెస్. ఆయన చేతిలో ఏముంది సాపం? పరిశ్రమలు బాగు పడేందుకు చర్యలు ముఖ్యమంత్రి తీసి కోవాలిగాని" అని అన్నాడు.

ఇది ఇలా వుండగా కార్మికశాఖ

(మిగతా 2 వ పేజీలో)

అష్టపది

నవారలుంటేసరి
ఓటులతోయ్‌నీతులు,
పుగులోకి రాగానే
స్వాధీనం బూతులు

శీలవతిని చీరలూడ్చి
గేలిచేయు అక్రమాలు
తెలుగుబిడ్డ వీనాడో
దద్దినాడు ఓటమాలు

-మధుర

ఉమాశంకర్ దీక్షిత్‌కు పద్మభూషణ్

న్యూఢిల్లీ, మార్చి 25 ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా. శ్రీ ఎం. యస్. స్వామినాథన్, వృద్ధరాజకీయ నాయకుడు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌కు రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ శనివారం 'పద్మభూషణ్' బిరుదు ప్రధానం చేసారు. భారత దేశంలోని అత్యున్నత అవార్డులలో రెండవదైన బిరుదును స్వీకరించడానికి శ్రీ దీక్షిత్ వచ్చేటప్పుడు సభ్యులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేసారు. రాష్ట్రపతి వేదిక నుండి క్రిందికి దిగి శ్రీ దీక్షిత్‌కు అవార్డు బహూకరించారు.

అంతర్జాతీయ గుర్తింపు గల సర్జన్ విద్వాంసుడు శ్రీ ఉస్మాన్ అలీ అక్బర్ ఖాన్ సభకు హాజరు కాలేదు.

వివిధ రంగాలలో ప్రసిద్ధి గాంచి తమ ఉత్తమ సేవలందించిన వారికు 14మందికి పద్మభూషణ్, 23మంది పద్మశ్రీ ప

గ్రామకక్షల నివారణ

నల్లగొండ, మార్చి 25 :

నల్లగొండ జిల్లాలోని అడవిదేవులపల్లి గ్రామంలో రాజకీయ పార్టీలకార్యకర్తలమధ్య ఇకపై ఎలాంటి ఘర్షణలు జడ్డగకుండా నివారించడానికి ఇష్టపడ్డాలకు చెందిన నాయకులను కలిసి గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి నల్లగొండ జిల్లా జర్నలిస్టులు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులను కలిసి సంప్రదించడం జరిగింది

గతంలో జరిగిన దాడులను మరచి ఇకపై ఎలాంటి ఘర్షణలు జరగకుండా అందరూ స్నేహపూర్వకంగా ఉండడానికి ప్రముఖ జర్నలిస్టు శ్రీ కంచర్ల పూర్ణచంద్రరావు నాయకత్వంలో జర్నలిస్టుల సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన అడవిదేవులపల్లిగ్రామసర్పంచ్ శ్రీకుర్రాకుల చినరామయ్య, ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్‌నుండి హరిశ్చంద్ర, హనుమంతరావులు, ఇతర కార్యకర్తలు త్వరలో సమావేశమవుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ గ్రామంలో కాంగ్రెస్, 'దేశం' వర్గాల మధ్య జరిగిన ఘర్షణల్లో హత్య, దాడుల వల్ల అనేక విధాలుగా ఉభయవర్గాలు నష్టపోవడం జరిగింది. అస్తుం నష్టం జరగడమే కాకుండా ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియక గ్రామప్రజలు భయపడేవారు.

వివాదాస్పదమైన పొనుగోడు గ్రామంలో జర్నలిస్టులు కాంగ్రెస్, సి.పి.ఎం నాయకులను కలిసి ఇకపై రాజకీయ ఘర్షణలు జడ్డగకుండా ఒప్పించి వారి నాయకత్వంలో నెలరోజులక్రితం శాంతి సమావేశం కూడా జరిపించారు. ప్రస్తుతం పొనుగోడు గ్రామంలో ఎలాంటి రాజకీయ ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా ఉంది.

(నవవార్త)

ఐదుగురు దొంగల అరెస్టు

కామారెడ్డి, మార్చి 25:

క్యాసంపల్లిలో గత జనవరి 6రాత్రి గణపవరం కిష్టయ్య ఇంట్లో జరిగిన దొంగతనం సంబంధంగా పర్యాప్తు జరిపాక వడ్లహరి, వడ్ల రమేశ్, తిప్పావురం భూమ్‌రెడ్డి, మీసాలగంగారెడ్డి, బాకరి పాయిలులను అరెస్టుచేశామని ఎస్.ఐ. శ్రీపాతి నారాయణ తెలిపారు. వారంతా అదే గ్రామానికి చెందినవారు.

ఈ ముఠానుంచి రెండున్నర తులాల బంగారం, 12 తులాల వెండి స్వాధీనపరచుకున్నామని చెప్పారు.

నాచారంలో...

(1 వ పేజీ తరువాయి)

కేటాయించిన బడ్జెట్ చాలా తక్కువగా వుందని ఆరోపణ సరైంత భవనమేది చేరని ఆయన పేర్కొన్నారు.

కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోక పోవటం వల్లనే కార్మికులు కొన్ని ప్రాంతాల్లో సమ్మెబాట పట్టారని ఆయన పేర్కొన్నారు.

సంగారెడ్డి కార్పొరేషన్‌లో అవకతవకలు జరుగుతున్నాయని అయిదేళ్ళ యినప్పటికీ కార్మికులకు పెర్మనెంట్ చేయటం లేదని తెదేపా చెందిన శ్రీ ఎం. మల్లేష్ అన్నాడు.

కేంద్రం శీతకన్ను

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి విషయం పై కేంద్ర ప్రభుత్వం శీతకన్ను చేసిందని ఎం.సి.పి.ఐ సభ్యుడు శ్రీ వద్దిరాజుల ఓంకార్ విమర్శించారు.

కాయిలా పరిశ్రమం పేరిట యాజమాన్యాలు పెద్ద ఎత్తున మోసాలకు, పన్నుల్ని ఎగ్గొడుతున్నాయని, వీటిపై దర్యాప్తు చేయించాలని ఆయన డిమాండు చేశారు.

జయవర్గం 28మంది సస్పెన్షన్

(1 వ పేజీ తరువాయి)

లలిత ఏడుస్తూ బయటకు వచ్చారు.

ఆమె విపరీతంగా భయాందోళనలకు గురయ్యారు. ఆమె మైకంకమ్ముకున్న పరిస్థితిలో ఉన్నారు. ఆ పరిస్థితిలోనే తన తండ్రి గాయాల సు ఆమె విలేకరులకు చూపించారు. చిరిగిన చీరలో పాటు, కాళ్ళ మీద, చేతుల మీద పిడుగుగాన అయిన గాయాలను కూడా చూపించారు.

గవర్నర్‌ను కలసి వచ్చినఅనంతరం తన నివాసంలోవిలేకరులతోమాట్లాడుతూ ఇర్రడిబెల్‌తోనూ, బుట్టలతోనూ, పైళ్ళతోనూ తన తలపై మోదారని, వెంటనే తాను మైకంకమ్మి స్పృహతప్పిపోయానని ఆమె చెప్పారు.

తిరిగి స్పృహలోకి వచ్చి బయటకు వస్తుండగా ప్రజాపనులశాఖ మంత్రిగారు తన చీరలాగివేయించారని ఆమె ఆరోపించారు.

ముఖ్యమంత్రి ఏ శ్రీ తిరిగి చెప్పకుండా వందలమైన ఇవలో తీసుకు దూషించారని ఆమె విమర్శించారు.

ముందుపేసుకొన్న పథకం ప్రకారం డి.ఎమ్.కె. ఈ దురాగతానికి పాల్పడిందని, శుక్రవారం తామచేసిన నిరసన ప్రదర్శనకు ప్రతిగా వారీపనికి పాల్పడ్డారని, ప్రేక్షకుల గేలరీ నుండి తనపై చెప్పులు విసిరారని ఆమె ఆరోపించారు.

ఒక ప్రతిపక్ష నాయకురాలికే ఇటువంటి గతిపడితే భవిష్యత్తులోరాష్ట్రంలో మహిళల పరిస్థితి ఏమిటని కుమారి జయలలిత వ్యక్తంచారు

తనపైనా తన పార్టీ సభ్యులపైనా జరిగిన దాడిగురించి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి,రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌కు లేఖలు రాయనున్నట్లు ఆమె వెల్లడించారు.

ఆమెకు మైకం తీవ్రమవుతున్న పరిస్థితి ఏర్పడడంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని అర్థాంతరంగా ముగించి ఆమెను మైలాపూర్‌లోని ఒక ప్రవేటు ఆసుపత్రిలో చేర్చారు.

కరుణానిధి

అనంతరం శ్రీ కరుణానిధి తన విరిగిన కర్రదండాలను, చేతిపై ఏర్పడిన తెలిగి గీతలను విలేకరులు చూపించారు.

ఇది ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె ఒక ప్రణాళిక ప్రకారం చేసినది అని అంటూ సభా కార్యకలాపాలు కొనసాగనీయమంటూ శ్రీ రామచంద్రన్ ప్రకటనే దీనికి సాక్ష్యమని అన్నారు.

లోటు రు. 288 కోట్లు

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిపవకను 1989-90 సంవత్సరానికి సమర్పించిన బడ్జెట్ లోటు రు. 288.49 కోట్లు ఉంది.

సభ 20 నిమిషాలు వాయిదాపడ్డ అనంతరం సమావేశమైన వెంటనే ఆర్థిక శాఖను కూడా నిర్వహిస్తున్న శ్రీ కరుణానిధి బడ్జెట్ నివేదికను చదివి వినిపించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతానికి ఉండే రు. 75.4 కోట్లను కూడా కలుపుకొంటే మొత్తం బడ్జెట్‌లోటు వచ్చే సంవత్సరాంతానికి రు.325.07 కోట్లకు చేరుకొంటుంది.

తమిళనాడు రాష్ట్ర బడ్జెట్‌నుద్దేశించి, 1989-90 సంవత్సరానికి ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి, దిగువ వర్గాల ప్రజలకోసం వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించారు.

తమిళనాడు కొత్త వింవత్సరంలోజు, పొంగల్, దీపావళి పండుగల రోజు జరుగు వర్గాల ప్రజలకు ఒక్కొక్కరికి బట్టలిచ్చే విధ్యం చొప్పున ఉచితంగా ఇస్తారని ఆయన తెలిపారు.

పొంగల్‌రోజు 50 లక్షల మందికి ఉచితంగా చెనేత చొక్కలు, చీర, కూడా పంపుతామని ఆయన చెప్పారు.

రాష్ట్ర అసెంబ్లీ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

మంత్రి తెలిపారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి మాట్లాడుతూ తాను కర్ణాటక రాష్ట్రంలో పలుప్రాంతాలను పర్యటించినప్పుడు కర్ణాటక ప్రభుత్వం కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా మైనర్ ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను వందలకొలది నిర్మించి అక్రమంగా నీరు వినియోగించుకుంటున్నారని, ఎన్ని టి.ఎం.సి.ల నీరును కర్ణాటక వినియోగిస్తున్నారో అంచనా వేయాలని ఆయన కోరారు.

కర్ణాటకలో నిర్మాణంలో ఉన్న మైనర్ ప్రాజెక్టులను తాను చూసి వచ్చానని ఈ విషయంపై మన ముఖ్యమంత్రి కర్ణాటక ముఖ్యమంత్రితో చర్చించి సమస్యను పరిష్కరించాలి తప్ప లేఖల ద్వారా పరిష్కారం కాదని శ్రీ బాగారెడ్డి అన్నారు.

మనరాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న విషయంపై సభ్యులు వెలిబుచ్చిన ఆందోళనలో తాను పాలుపంచుకుంటానని బచావత్ అవార్డును అమలు జరిపే బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉన్నదని ఇది చాలా ముఖ్యమైన విషయమని ఇంజనీర్ల సహాయంతో సభాసంఘం నివేదిక కేంద్రానికి పంపి రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని తెలుపుతామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు అన్నారు.

స్పీకర్ శ్రీ జి. నారాయణరావు జోక్యం చేసుకుంటూ ఈ విషయంలో అందరి అభిప్రాయాలు ఒకే విధంగా ఉన్నాయి. సభ ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి ఎందుకు పంపకూడదని అన్నారు.

శ్రీ ఎ. బాగారెడ్డి (కాం) ఇది చాలా తీవ్రమైన సమస్య అని ఈ విషయంలో తీర్మానం చేస్తే 31 వ తేదీనాటికి సభ్యులు ఇంటికి పోతారు. ఆ తరువాత ఈ తీర్మానం జిల్లాకి పోతుంది. ఈ సమస్య పరిష్కారం కాదు. ఈ సమస్యను సభానాయకునితో చర్చించలేరు. ఈ విషయంలో మేమంతా ఏకాభిప్రాయంతో ఉన్నామని అన్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (బిజెపి) కర్ణాటక ప్రభుత్వం నిర్మించిన అక్రమ కట్టడాలపై ఏమి చర్య తీసుకుంటారని ప్రశ్నించారు. శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఇం) కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బొమ్మై ఇందుకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేస్తామని అప్పటి కేంద్ర నీటివనరుల శాఖామంత్రి శ్రీ శంకరానంద్ కూడా ముగ్గురు ముఖ్యమంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెబితే మన ముఖ్యమంత్రి హాజరు కాలేదని అన్నారు.

కర్నూలు పాలఉత్పత్తిదార్ల సంఘానికి 2నెలల్లో ఎన్నికలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25 :

కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదార్ల సహకార సంఘానికి రెండు నెలల్లో ఎన్నికలు జరిపిస్తామని ఆటవీ వన సంవర్ధక శాఖమంత్రి శ్రీ కె. శుభేంద్ర రెడ్డి శనివారంనాడు శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు జి. ప్రభాకరరెడ్డి, డి. కె. సమరసింహారెడ్డి, ఎం. వి. మైసూరారెడ్డి, మహమ్మద్ జానీ, జె.సి. దివాకరరెడ్డి బి. జనార్దనరెడ్డి, ఆర్. దామోదరరెడ్డి కె. దామిరాజు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నలకు మంత్రి సమాధానంగా పై విషయాన్ని తెలిపారు.

శాసనసభ్యుడు శ్రీ జి. ప్రభాకరరెడ్డి సోదరుడు శ్రీ ప్రభాకరరెడ్డి తాను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికకావాలని పాల ఉత్పత్తి దార్ల సహకార సంఘ సభ్యులను కిడ్నాప్ చేసారని వారిలో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న శ్రీ నారాయణరెడ్డి అనే వ్యక్తినికూడా కిడ్నాప్ చేయడంతో ఫిర్యాదును పురస్కరించుకుని ఎన్నికలు నిలిపివేయడం జరిగిందని మంత్రి ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

సభ్యులను కిడ్నాప్ చేసిన ప్రాంతంలో తానే అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు శ్రీ ప్రభాకర్‌రెడ్డి ప్రకటించుకున్నారని ఇది చట్ట వ్యతిరేకంగా జరిగిందని ఈ ఎన్నికను అధికారులు అంగీకరించలేదని మంత్రి తెలిపారు.

శ్రీ నారాయణరెడ్డి తనను కిడ్నాప్ చేసి ఎన్నికలు నిర్వహించారని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో ఆ ఎన్నికలను నిలుపుదలచేయటం జరిగిందని ఆ ఎన్నికలు చట్ట బద్ధం అని ప్రభుత్వం తేల్చిందని ఈ విషయంలో దర్యాప్తు జరపవలసిందిగా ఆదేశాలు కూడా జారీ చేసామని మంత్రి తెలిపారు.

ట్రక్కు ప్రమాదం: 16మంది మృతి

బిలాస్‌పూర్, మార్చి 25:

మోర్గా గ్రామంలో ఒక ట్రక్కు బోల్తా పడినప్పుడుఅందులో ప్రయాణం చేస్తున్న పదహారుమంది వనిటగా 31 మంది గాయపడ్డారు. ఇందులో ఏడుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

గాయపడినవారిలో అంబికాపూర్‌లోని ఆస్పత్రిలో 13 మందిని జేర్చినట్లు సర్గుజా జిల్లా కలెక్టర్ శ్రీ డి. కె. సామంత్రే తెలియజేసారు. మరో 18 మందిని లఖన్‌పూర్ ఆస్పత్రిలో జేర్చారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మోతీలాల్ వోరా చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు, గాయపడ్డవారికి ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున సహాయం ప్రకటించారు.

పాకిస్తాన్‌కు బాంబుల తయారీశక్తి

న్యూఢిల్లీ, మార్చి 25:

పాకిస్తాన్ వద్ద 4నుండి 6వాంబుల తయారీకి సరిపడే 100కిలో గ్రాముం శుద్ధయురేనియం ఉన్నదని జేన్స్‌రక్షణ పత్రిక వెల్లడించింది.

ఈ పరిస్థితిలో అమెరికా పాకిస్తాన్‌కు క్లీన్ సర్టిఫికేట్ ఇవ్వడం సాధ్యంకాదని అమెరికా అధికారులు వెల్లడించినట్లు ఈ పత్రిక తెలియజేసింది.

పాకిస్తాన్ సెంట్రిఫ్యూగ్ సదుపాయం వద్ద 100కిలో గ్రాముల శుద్ధ యురేనియం ఉందనే వార్త అమెరికా దృష్టికి వచ్చింది.

ఎఫ్-16 యుద్ధవిమానం ద్వారా ఈ యురేనియం యుద్ధ పరికరాలు విడుదల చేసే సామర్థ్యం పాకిస్తాన్‌కు కలదని వాషింగ్టన్‌కు చెందిననిపుణుడొకడు వ్యాఖ్యానించాడు.

బెనజీర్ ప్రభుత్వం అణుబాంబుల కార్యక్రమానికి స్వస్తి పలుకుతుందన్న ఆశలేదని ఈపత్రిక వ్యాఖ్యానించింది.

అణ్వాయుధాలు ఉత్పత్తి చేయగల మార్గంలో తమదేశం ఉంది కానీ వాటిని ఉత్పత్తిచేసే ఉద్దేశ్యం తమదేశానికి లేదని అమెరికాలోని పాకిస్తాన్ విలేఖరి ప్రకటించాడు.

80 కిలో మీటర్లు, 30కిలో మీటర్ల దూరానికి ప్రయోగించగల రెండు భూ ఉపరితల మిస్సైల్‌లను పాకిస్తాన్‌తయారు చేసిందని పాకిస్తాన్ ప్రధాన సైన్యాధికారి జనరల్ ఎ. మిర్జా అస్లామ్‌బేగ్ పాకిస్తాన్ జాతీయ రక్షణ కళాశాలలో చెప్పాడు.

మిసైల్ తయారీకి పాకిస్తాన్ తన మిత్రదేశాల నుండి సహాయం పొందిఉంటుందని భారత రక్షణ పరిశోధన సంస్థ డైరెక్టర్ ఎయిర్ కమడోర్ శ్రీ జస్జిత్‌సింగ్ వ్యాఖ్యానించాడు.

విద్యాశాఖను మెరుగుపరచండి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25:

విద్యాశాఖ మంత్రులను మాటి మాటికి మార్చడం వల్ల వారికి విద్యాశాఖపై సరిఅయిన అవగాహనలేక పోవడం ఒకకారణమని రంగారెడ్డిజిల్లా డి.ఇ.ఒ. కార్యదర్శి శ్రీవి.సుధాకర్‌శర్మ శుక్రవారంనాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత విద్యాశాఖమంత్రి శ్రీఎర్నేని నీలాదేవి విద్యాశాఖను పటిష్టవంతంగా నిర్వహించడంలో విఫలమయిందని ఆయన తెలిపాడు.

పదవతరగతి లెక్కల పేపరు అధికార్ల నిర్లక్ష్యం వల్ల తప్పుగా ముద్రించి నందున విద్యార్థులందరికి రెండవదోసన్ మార్కులు ఇవ్వాలని సెంటర్లను కేటాయించినపుడు విద్యార్థి అట దగ్గరగా వున్న సెంటర్లనే కేటాయించాలని హాల్‌టికెట్‌లో తప్పులు లేకుండా సెంటర్ పేర్లను, అడ్రసులను తికమక లేకుండా స్పష్టంగా ముద్రించాలని ఆయన కోరాడు.

దొంగలముఠా అరెస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25:

నగరంలోని వివిధ ప్రాంతాలలో35 పైగా ఇళ్లలో దొంగతనాలు చేసిన ముగ్గురు దొంగల ముఠాను లాలాగూడ పోలీసులు అరెస్టుచేశారు. వారి వద్ద నుంచి సుమారు లక్ష 53 వేలరూపాయల విలువగల బంగారు,వెండి ఆభరణాలు దేవుడి రికార్డులు,చేతిగడియారాలు, బట్టలు, సైకిళ్ళు మొదలగునవి స్వాధీనపరచుకున్నారు. కె.ఉపేంద్ర కె.నర్సింగరావు వి.జగన్ అనే ఈ ముగ్గురు దొంగలుశాంతినగర్‌కు చెందినవారని పోలీసులు తెలిపారు.

రంగారెడ్డిజిల్లా మైనికపురికి చెందిన ఇంటిదొంగదిన్నఅరికదాస్‌నుమారెడుపల్లి పోలీసులు అరెస్టుచేసి అతనివద్ద నుంచి అరుకంపలరూపాయల విలువగల దొంగ సొత్తును స్వాధీనపరచుకున్నారు.

అనుమానాస్పద పరిస్థితులల్లో తిరుగాడుతున్న ఇద్దరు దొంగలు సత్యన్నారాయణ అలియాస్ సత్తిరాజగోపాల్‌ను రాంగోపాల్‌పేట పోలీసులు అరెస్టుచేసి వారి వద్ద నుంచి 2వేలరూపాయల విలువగల బట్టలను స్వాధీనపర్చుకున్నారు. నిందితులు బస్తీలాల్ పేటకు చెందిన వారని పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితి లో ఆటోరిక్షా (ఎఆటి1236)లో తిరుగుతున్న వీరాస్వామిని గాంధీనగర్‌పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

రంగారెడ్డిజిల్లా గం పకిరి గాజులను దొంగిలించి వడ్డీవ్యాపారాలను మోసగించిన కయ్యిద్‌కాసిం అలియాస్ చుట్టను హుమాయూన్‌నగర్ పోలీసులు అరెస్టుచేసి జుడిషియల్ కస్టడీకి పంపారు.

చీర అంటుకొని మహిళ మృతి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25:

ఉప్పల్ ప్రాంతంలో చీరప్పగూడాలో నివసిస్తున్న శ్రీమతి రేణుక వంటచేస్తున్నపుడు ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని మరణించినట్లు పోలీసులు తెలిపారు. రేణుక భర్త మోండామార్కెట్‌లో కూరగాయల వర్తకుడని తెలిసింది.

ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

భారతప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి శ్రీసత్యపాల్ డిజిటల్ బ్రాంచ్ పద్ధతికి శనివారం ప్రారంభోత్సవం చేసిన చిత్రం.

5లక్షల మందికి టెలిఫోన్‌లు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25:

1989–90 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 5 లక్షల మందికి కొత్త టెలిఫోన్ కనెక్షన్లు ఇస్తున్నామని అలాగే సప్పటికీ ఇంకా 14 లక్షల మంది వెయిటింగ్ లిస్టులో వుంటారని కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ కార్యదర్శి శ్రీ సత్యపాల్ అన్నారు.

శనివారం ఆయన గౌరిగూడ ఎంట్రాన్స్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనానికి శంకుస్థాపన చేసిన తర్వాత రవీంద్రభారతిలో 2,500 లైన్ల డిజిటల్ ఆటోమెటిక్ బ్రాంచ్ ఎక్స్ఛేంజీని ప్రారంభించి పైచిరగా అన్నాడు.

దేశంలో అన్ని జిల్లా కేంద్రాల్లో ఎస్.టి.డి సౌకర్యం కలిగిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని ఆయన తెలిపాడు.

ఈడిజిటల్ ఎక్స్ఛేంజి రాష్ట్రంలో రెండోది, గత సంవత్సరం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది మొదటిదని ఆయన తెలిపాడు.

రాష్ట్రంలో ఎక్కువశాతం టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లను ఎలక్ట్రానిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌లుగా మారుస్తున్నామని. కొత్త గూడెం రామచంద్రాపురం, అర్మూర్, కాడిపత్రి, భద్రాచలం, దేవరగుంట, విశాఖపట్నంలో మూర్చామని- ఇంకా విజయవాడ మచ్చిలీపట్ట, బస్సులలో కొత్తగా ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్‌లను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర టెలికమ్యూనికేషన్స్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీడి. ఎస్. నందా అన్నాడు.

విద్యుత్ పంపిణీకి జాతీయ గ్రిడ్

కోల్కతా, మార్చి 25:

జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థ, జాతీయ జల విద్యుత్ సంస్థలను విలీనం చేసి జాతీయ విద్యుత్ సంస్థను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఈ నూతన సంస్థ ద్వారా దేశవ్యాపంగా విద్యుత్ పంపిణీ చేయాలని ఉద్దేశించినట్లు కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీవసంత సాఠే గురువారం నాడు తెలిపారు.

మొదట ప్రాంతీయ విద్యుత్ గ్రిడ్‌లను నెలకొల్పుతారు. తరువాత జాతీయ స్థాయిలో గ్రిడ్‌ను ఏర్పాటు చేస్తారు. కోర్బాసూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రంలో 500 మెగావాట్ల మూడవ యూనిట్‌ను తరువాత జాతీయ గ్రిడ్ స్థాపన జరుగుతుంది.

ఆదోనిలో రైతుసమస్యలపైధర్నా

ఆదోని, మార్చి 25 :

రాష్ట్ర రైతు సంఘ నేతృత్వం పురస్కరించుకొని కర్నూలు జిల్లా రైతు సంఘం ఆదోని తాలూకా రైతు సమస్యలపై ఆదోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాడు. రైతు సంఘం నాయకులు శ్రీనరసన్న, శ్రీఅబ్బాస్, శ్రీరాంభీమ్ ధర్నాకు నాయకత్వం వహించాడు.

ప్రారంభంలోఅధికవర్షం, ఆతర్వాత వర్షాలు లేనందున పంటలన్నీ దెబ్బతిని రైతులు ఆర్థికంగా దివాలాతీశారని, వాణిజ్యపంటలైన వేరుసెనగ, దనియాలు దరలు నానాటికీ పడిపోతున్నాయని, రైతుల వడ్డీపై రాయితీలు ఇవ్వడంలేదని, కరెంటుకోత లోఓల్టేజి వలన మోటార్లు కాలిపోతున్నాయని, రైతులు మిక్కిలి ఆందోళన చెందుతున్నట్లు సి.పి.ఎం సభ్యుడు శ్రీ బి. రామాంజనేయులు అన్నారు.

రైతులు బురాణాలు చెల్లించే వరకు వడ్డీ మాఫీ పొడిగించాలని, నాబార్డ్ అంక్షలను తొలిగించాలని, రైతులు తీసుకొన్న అప్పులు పంటల దుణాలుగా మార్చి, అసలు వడ్డీకి సహా మొత్తం అప్పులను రద్దు చేయాలని, పంటల భీమా పథకాన్ని గ్రామ ప్రాతిపదికగా అమలు చేయాలని, రాష్ట్రంలోని నిటి పారుదల ప్రాజెక్టులను కేంద్రం అనుమతి ఇవ్వాలని, చేపట్టిన ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేసి త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని, దేవాదాయ ధర్మాదాయ భూములలో పేద కౌలుదార్లకు రక్షణ కల్పించాలని, వ్యవసాయపంపు సెట్లకు 'లోవోల్టేజి' లేకుండా క్రమపద్ధతితో విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని, ప్రాజెక్టుల నిర్మాణానికి గాను స్వాధీనం చేసుకొన్న భూములకు సరైన నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం డిమాండు చేసింది.

(కం)

ఇంటికి చేరుతున్న అంటార్కిటికా బృందం

పణజిని, మార్చి 25:

అంటార్కిటికా 8వ పరిశోధక బృందం ఆదివారం నాటికి గోవాలోని మార్మగోవాకు చేరుతుందని.

ఈ బృందాన్ని తీసుకొని ఎం. వి. తులేలాండ్ నౌకఉదయం గంటలకు ఇక్కడకు చేరుకొంటుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ డైరెక్టర్ శ్రీ వి. ఎల్. దేశాయ్ శనివారం చెప్పాడు.

అతి రద్దీ విమానాశ్రయం

చికాగో, మార్చి 25:

ఓహారే విమానాశ్రయం ప్రపంచంలోనే అతి రద్దీ కలిగిన విమానాశ్రయంగా తన పేరు తిరిగి నిలబెట్టుకొంది. గత సంవత్సరం హార్ట్స్‌ఫీల్డ్ విమానాశ్రయంలన్న ఎక్కువమంది ప్రయాణీకులు ఈ విమానాశ్రయం నుండి సేవలు పొందారని తెలిసింది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

స్టేట్‌రౌడీ - దేవి70, జగదీశ్వరి, రామచంద్ర, కోణార్క్, మేనక, రాజేశ్వర్, సవరంగ్, అనంత్, మీరా, రోజన, సత్యం, అరుణ, సురేష్, శ్రీరమణ, సుష్మ, ఆరాధన, యాదగిరి, షాధినేటర్, శ్రీనివాస (రామచంద్రాపురం)

వెంకటేశ్వర (పటాన్‌చెరువు) శ్రీనివాస (ఉప్పల్)

ప్రజారిత్సు - సుదర్శన్35, మనోహర్, వికీదాదా - సంధ్య35 మంజు, గోకుల్

శ్రీరామచంద్రుడు - సుదర్శన్70 దామ్మాటబంగారు బాట- శాంతి రణరంగములు - శ్రీనివాస, అత్తకుయముడుఅమ్మాయికిమొగుడు. సంధ్య70,

సింధూరపువ్వు - తారకరామ, గుండమ్మ కథ - రాజధాని

విల్లారంగా - దీపక్, అంజలి

కైదీ బాబాయ్ - వెంకటేశ

పాండవ వనవాసము - సుభాష్

ప్రేమ - రాధిక

నడువుకున్న అమ్మాయిలు - ద్వారకామాయి, వెంకటాద్రి, మీరాడింక్స్

సంపూర్ణ రామాయణము - శ్రీదేవి

దాలనాగమ్మ - శీషమహల్

హిందీ

టైగర్ కానూన్ - రామకృష్ణ35, పరమేశ్వరి, పటరాజ్, మిలన్, రామా, క్యామ్ విమల్

కహోహై కానూన్ - సప్న అజంతా, ఓడియన్, సూరజ్

దో కైదీ - అల్కా, రామచంద్ర, గీత(రామచంద్రాపురం)

సాధి - లత

లావారిస్ - రాజాడీలక్స్

ఏన్ ఈవెనింగ్ ఇన్ పారిస్ - పద్మావతి

నజరకి అంధీ - జమ్మూద్, హత్యార్ - రామకృష్ణ 70, అమ్మాన్ సేడంచా - పల్లవిడీలక్స్

తేజాబ్ - వెంకటరమణ, మహేశ్వర్ - రాయల్, రామలఖన్ - సంతోష్, ప్రశాంత్

పురానిహవేలి - సత్య

సగీనా - సప్తగిరి

లోఫా - కమల్

అంధేరీ రాత్‌మే దీయా తేరేహాత్‌మే - అశోక్

కయామత్‌సే కయామత్ తక్ - జ్యోతి (రామచంద్రాపురం)

గుడ - దిలీప్

హమ్‌సే బడ్‌కర్ కౌన్ - పాలెన్

డాన్స్ డాన్స్ - రామ

సురక్ష - దాల్మిక్ష

ఇంగ్లీషు

డ్రీమ్ లవర్ - సంగీత70, సూర్య35

ది ఆర్మర్ ఆఫ్ గాడ్ - షాలిమార్

రైవల్స్ - సూర్య70

టాంగో స్ట్రైయిక్స్ ఎగైన్ - కుమార్ 70

కేమిలా - సైక్లైన్

లవ్ క్రేజీ లవ్ - స్టెర్లింగ్

కోటేస్ డైమండ్ - లాండా

కింగ్ కాంగ్‌లివ్స్ - అమరావతి

మలయాళం

నక్షత్రంగలే కావల్ - లైట్‌హౌస్

ఉదయం ఆటలు

తెలుగు

స్టేట్‌రౌడీ - రామకృష్ణ 70, మంజు

ప్రజారిత్సు - దీపక్, అంజలి

ఇంటిగుట్టు - సుదర్శన్ 70

దామ్మాటబంగారుబాట - సుభాష్, అనురాధ

అత్తకుయముడు అమ్మాయికిమొగుడు తారకరామ

అనుభవం - షాలిమార్

హైహైనాయకా - శాంతి, శ్రీదేవి

చాలెంజ్ - సంధ్య 35

సింధూరపువ్వు - సుదర్శన్ 35

ఎక్కిదాదా - మనోహర్, కుమార్70 (1-00).

సతీ అనసూయ - వెంకటేశ

నాగు - సప్తగిరి

ఏడంతస్తుల మేడ - శ్రీనివాస

హిందీ

తేజాబ్ - సంతోష

హంటోలి - రాయల్

ఆస్మాన్‌సే ఠంచా - వెంకటరమణ

పురాని హవేలి - రాజడీలక్స్

కాలచక్ర - జమ్మూద్

ఇంగ్లీషు

టాంగో స్ట్రైయిక్స్ ఎగైన్ - సంగీత 70

ఆంధ్రపత్రిక వారపత్రిక

24-30మార్చి, '89 సంచిక వెలువడింది!

ఈవారం ప్రత్యేకం:–

విశ్వ విద్యాలయాల మధ్య పోటీ (సంపాదకీయం) లక్షణపెళ్ళి , బీహార్ సంక్షోభం! (తాజాకాలమ్) , చెవి- గొంతు వాటి వ్యాధులు: జాగ్రత్తలు , 'పందిబాబు' గురక , ట్రెంచ్‌వర్క్ , 'జాకీ'ల కాలేజీ.

కథలు :–

క్రికెట్... క్రికెట్ , పిరికిపంద , మనిషి (పెద్దకథ) , సరస్వతి నమస్తుభ్యం ట్రాన్స్‌ఫర్

సీరియల్ నవలలు:–

ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా? , సూపర్ గర్ల్ , మైథిలి , అన్వేషి

వ్యాసాలు, శీర్షికలు :

పిక్టోస్ , యువతా... కవితా , ధర్మపథం , నవ్వు నాలుగందాల ఆరోగ్యం , 'వేమన' పద్యాలు , సినిమా , కాల

ప్రత్తి రైతులకు కమ్మని కబురు

హైదరాబాద్, మార్చి 25: : క్రిమినాశక మందుల వాడకం పెరిగిపోయిన కొద్దీ తెగుళ్లు కూడా పెరిగిపోతున్నాయి. తెగుళ్లను నిర్మూలించడానికి రైతులు మార్కెట్లలో దొరికే రకరకాల మందులు వాడినా ఒక్కోసారి ఫలితం లేకపోవడం వల్ల నిరాశ చెందవలసివస్తోంది. పైరుకు పట్టిన చీడలను వదిలించడానికి రైతులు అప్పులుపాలై ఆత్మహత్యలు చేసుకున్న కథలు అందరికీ తెలుసు.

ప్రత్తి రైతులు ఇప్పుడు నిరాశపడనవసరంలేదు. ప్రత్తిపైరుకు వచ్చే తెగుళ్లను నిర్మూలించడానికి శాస్త్రజ్ఞులు ఒక క్రొత్త పద్ధతిని కనుగొన్నారు.

ప్రత్తిపైరు తెగుళ్లను నిర్మూలించడానికి శాస్త్రజ్ఞులుక్రొత్తరసాయనాలను తయారు చేశారు. ఆ రసాయనాలను చూడగానే పైరు నాశించిన క్రిములకు పెక్కువాంఛ కలుగుతుంది. ఇలా హాంచ కలగడానికి కారణం లేకపోలేదు. క్రిములు తమ జంటలను ఆకర్షించడానికి 'ఫెరోమోన్స్' అనే రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. శాస్త్రవేత్తలు ఈ కీలకాన్ని గుర్తించి సింథటిక్ ఫెరోమోన్స్‌ను ఉత్పత్తి చేసారు. ఈ కృత్రిమ ఫెరోమోన్స్‌కు ఆకర్షినబడిన క్రిములు మరణించినట్లే, సాదా క్రిమినాశక మందులకు కూడా చావని క్రిములు ఈ పద్ధతి వల్ల నాశన మయినట్లు పరిశోధనలో తేలింది.

ఈ ఫెరోమోన్‌లు విషపూరితం కావు గనుక పంటలకుగానీ, మనుషులకు గానీ, పరిసరాలకుగానీ హానీవుండదు.

ప్రత్తిపైరును ఆశించే తెగుళ్లను నిర్మూలించడానికి 'ఫెరోమోన్'లను ఉపయోగించడాన్ని ప్రభుత్వం గుర్తించింది.

ప్రత్తిపంట అభివృద్ధి పథకం క్రింద ప్రత్తిపండించే రాష్ట్రాలలో ఈ ఫెరోమోన్‌ల ఉపయోగానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది.

పైరులకు నష్టాన్ని నివారించడానికి సింథటిక్ ఫెరోమోన్‌లను ఉపయోగించవచ్చునని పరిశోధనచేసి కనుగొన్నామని లేబోరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.రామారావు చెప్పారు.

ఇటీవల వరకు తెగుళ్ల నిర్మూలనలో ఫెరోమోన్‌లను ఉపయోగించడం చాలవరకు విస్మరించడం జరిగింది.

దేశీయంగా లభించే పదార్థాలతో ఎనిమిది ఫెరోమోన్ మిశ్రమాలను తయారుచేసే పద్ధతులను ఇప్పుడు అభివృద్ధిపరచడం జరిగిందని డాక్టర్ రావు చెప్పారు.

సింథటిక్ ఫెరోమోన్‌లను ప్రత్తి పొలాలలో ఉపయోగించగా, సత్ఫలితాలు లభించినట్లు తెలిసింది.

ప్రస్తుతం దేశంలో విస్తృతంగా ఈ ఫెరోమోన్‌లను వాడటానికి సాధ్యం కావడంలేదు.

మాలవిక అద్భుత నృత్య ప్రదర్శన

నాట్యశాస్త్రమందు గాని, దాని భంగిమలందు గాని ప్రవేశము లేనివారికి కూడ 'నృత్య కళ' ఆనందాన్ని కలిగిస్తుంది. నాట్యం చేసేవారికి, చూచేవారికి కూడ శోభాయమాన మగుటవలననే నాట్య విద్య ఎక్కువ వ్యాప్తి చెందుచున్నది. ఎందరో ఈ నాట్యాన్ని ప్రదర్శిస్తున్నా, కొందరే పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోగలుగుతున్నారు. సాంప్ర దాయం, శాస్త్రీయ జ్ఞానం, వానికితోడు కావలసిన రూపురేఖలు ఉన్న వ్యక్తులు కొద్దిమందే. వారిలో 'మాలవిక' చెప్పుకోదగ్గ భరత నాట్య కళాకారిణి. దేశ, విదేశాలలో అనేక ప్రదర్శనలిచ్చి ప్రేక్షకుల మన్ననలను పొందింది. ప్రతి అంశములోను ప్రత్యేక శ్రద్ధతో అలౌకిక అనుభూతిని కలిగించటంలో ఆమె సిద్ధహస్తురాలు.

ఈమధ్య ఆమె భాగ్యనగరంలో ఒక చక్కని, చిరస్మరణీయమైన కార్యక్రమం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ అంశం-నటరాజ నృత్య నన్ని వేశం -సంగీత, నృత్య ఆవిర్భావ నన్ని వేశం. నటరాజస్వామి నృత్యం చేసినప్పుడు, కాలి గజ్జెలలోని మువ్వలు పైకెగిరినప్పుడు, భూమిమీద గట్టిగా కాలిని త్రొక్కినప్పుడు ఆవిర్భవించిన శబ్దమే 'ఢై'. అదేవిధంగా ఆ గజ్జెలు నటరాజుని తల మీద పడి 'ఢా' అనే శబ్దానికి నాంది అయినది. ఈ శబ్దాల ఆవిర్భావాన్ని, మాలవిక తమ నృత్యం ద్వారా ఎంతో అద్భుతంగా వివరించినది.

ఆ తర్వాత ప్రదర్శించిన తోడిరాగ వర్ణం 'రూపముచూసి' అనే అంశంలో అద్భుత పదవిన్యాసాలు, చక్కని శాస్త్రీయత చక్కగా చూపబడినవి. ఒక నాయకి తన నాయకునితో తనను నిర్లక్ష్యం చేయవద్దని, తనను విడనాడవద్దని కోరే కోర్కెను చక్కని భావంతో ప్రదర్శించినది మాలవిక. చక్కని జతులు మరి ఎంతో చక్కని నృత్య దర్శకత్వం, దీని తర్వాత పావనాశనం శివన్ విరచిత 'ఎన్న తవం అనే తమిళ గీతంలో యశోద మాతృప్రేమను ఎంతో ఉదాత్తంగా చూపించినది. మాలవిక అభినయం ఈ అంశములో పరాకాష్ఠనందుకున్నది. ఆతర్వాత, జయదేవుని 'లలితలవంగ' అనే అష్టపది ద్వారా, చెట్లు, పుట్టలు, లతలు ఆ చక్కని వాతావరణంలో, ఆ మృదు మధుర గానానికి పరవశించిన విధానాన్ని కళ్ళకు కట్టినటుల ఉదాత్త అభి నయంతో చూపించినది. తానే'లత'వలె, తానే 'తుమ్మెద'వలె ప్రేక్షకులను సమ్మోహన పరవశులను చేసినది కుమారి మాలవిక. ఆనాటి ప్రదర్శనలో ఇది అత్యుత్తమ అంశం. వెంటనే ప్రదర్శించిన జానపద విప్రలబ్ధ నాయకిగా, ఆతర్వాత ఖండిత నాయకిగా చక్కని మనోధర్మాన్ని ప్రదర్శించింది. చివరగా సింహేంద్ర మధ్యమ రాగంలో ప్రదర్శించిన సీతారామశర్మగా ర'తిల్లాన' శుద్ధ నృత్యముతోపాటు, జన రంజకంగా, చక్కని వైవిధ్యంతో సాగింది.

శ్రీ సీతారామశర్మగారు ఆనాటి కార్యక్రమానికి ఉదాత్తంగా నట్టువాంగం అందార్చారు. ప్రేమా రామమూర్తి ఎంతో మధురంగా గాత్ర సహకారం అందచేసారు. చక్కని వాద్య సహకారం, ఇతరులు అందజేసారు. -గాయత్రి

జలాలాబాద్-కాబూల్ వంతెన పేల్చివేత

కాబూల్, మార్చి 25: అఫ్ఘన్ తిరుగుబాటుదార్లు ఒక వంతెనను పేల్చి వేసి, జలాలాబాద్, కాబుల్‌కి మధ్య ఉన్న ప్రధాన దారికి అంతరాయం కలిగించారని ఒక విదేశాంగ ప్రతినిధి తెలిపాడు.

అయితే ఈప్రదేశాలకు చేర్చగల మరో మూడు సాధారణరోడ్లు ఎలాంటి అంతరాయాలకు గురి కాలేదని అయన చెప్పాడు.

విదేశీ పత్రికా ప్రతినిధులతో మచ్చటిస్తూ యీ ప్రతినిధి శ్రీమోహమ్మద్ నాబి అహమీ పై విషయాలను వివరించాడు.

బోర్క్‌హామ్ అనే గ్రామంలో తిరుగుబాటుదారులు పద్దెనిమిది మంది మహిళలను సంహరించినట్లు అఫ్ఘన్ అధికార రేడియో తెలిసింది. తమ భర్తల మృత దేహాలను వెతకటానికి బోర్క్‌హామ్ వెళ్ళిన మహిళలను తిరుగుబాటుదార్లు సంహరించారనిరేడియో ప్రకటించింది. తిరుగుబాటుదార్ల ఆధీనంలో ఉన్న వార్తా సంస్థ నుండి ప్రభుత్వ స్థావరాలను ఉత్తర, పశ్చిమ ప్రాంతంలో తిరుగుబాటు దాడులు జైపసం చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి, పొడులు కాల్పులకు గురి కాకుండా ఉండేందుకుగాను అఫ్ఘన్ ప్రభుత్వం పట్టణంలో 24 గంటల పాటు కర్ఫ్యూ విధించింది.

ప్రభుత్వ భద్రతా స్థావరాల పై తిరుగుబాటుదాడులు రెండు నేల రాత్రిల్లు, ఇతర భారీ పండుగుండు సామగ్రి ప్రయోగించారని శ్రీ అహమీ తెలిపాడు.

ఇజ్రాయిల్‌తో పోరాడేందుకుగాను, పాలస్తీనా వర్గాలతో చేరిపోవాలని అఫ్ఘన్ ముస్లిమ్ తిరుగుబాటుదారుడు యాసిస్తున్నాడు. ఇజ్రాయిల్‌పై యుద్ధం ప్రకటించాడని అఫ్ఘన్ సమాచార మంత్రి శ్రీ మొహ్మద్ యూసర్ ఆసోసియేటెడ్ ప్రెస్‌కి తెలిపాడు.

సోవియట్ వర్గాలను తిప్పికొట్టినతర్వాత ముజహిద్దీన్ వర్గాలు పాలస్తీనాలో తమ ముస్లిమ్ సోదరులతో పోరాడేందుకు సన్నద్ధమౌతున్నాయని శ్రీ మహమ్మద్ యూసర్ చెప్పాడు.

తిరుగుబాటు ప్రభుత్వానికి శ్రీ అబ్దుల్ రసూల్ సయ్యాద్ ప్రధాని కాగా, రాజకీయ కమిటీకి శ్రీ యునీర్ చేర్మన్ సోవియట్‌దళాలకు వ్యతిరేకంగా తొమ్మిది సంవత్సరాలుగా పోరాడుతున్న ముజహిద్దీన్ల తంత్రాలను, ఉపాయాలను చూడడానికి అఫ్ఘనిస్తాన్ రావలసిందిగా శ్రీ యునీర్ పాలస్తీనా వర్గాలను ఆహ్వానించాడు.

''హామస్'' అనే ముస్లిమ్ వర్గాలకు శ్రీ యునీర్ తమ సద్దతును ప్రకటించాడు.

''మేము పాలస్తీనా వర్గాలలో కలిసి పోరాడటానికి సంసిద్ధంగా ఉన్నాం, అయితే అరబ్ రాష్ట్రాలు మా దళాలను తమ సరిహద్దుల నుండి దాటుకుపోవడానికి అనుమతించటంలేదో తెలియదు'ని అయన అన్నాడు.

జ్యోతిషం సర్టిఫికెట్ కోర్సు పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, మార్చి 25: తెలుగు విశ్వవిద్యాలయం 1989 జనవరి 30వ తేదీన నిర్వహించిన జ్యోతిషం సర్టిఫికెట్ కోర్సు పరీక్షలో ఈ కింది నెంబర్ కల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

0957.8.9.60.;2.3.5.6.7.9 70.2 అభ్యర్థులు తమ మార్కులు పట్టికను కార్యాలయం నుంచి ఈ నెల 27 తరవాత పొందవచ్చు.

KEEP YOUR HOME FREE FROM BAD ODOUR GERMS & INFECTIONS
USE REGULARLY
PETERS PRINCE PHENYLE
IT IS BEST BY TEST
NATH PETERS
HYDERABAD-500 659

సినిమా రంజని చదవండి

RK
రాష్ట్రంలో అన్నిప్రాంతములకు అత్యధికముగు అభిరుచులు
ALL MODELS
సర్వమర్జిబుల్ పంపుసెట్లు
2 HP to 60 HP
అమ్ముడుపోతున్నవి
ఉచిత సర్వీసు
30 సంవత్సరాలుగా ప్రజల నమ్మకమును చూరగొన్న సంస్థ
శ్రీరామకృష్ణాయింజనీరింగు కంపెనీ
విడవలూరు ఫోన్: 71
శ్రీరామకృష్ణాయిల్‌ప్రెస్
విడవలూరు ఫోన్: 298
శ్రీరామకృష్ణాయింజనీరింగు కంపెనీ
రాజమండ్రి ఫోన్: 5228
శ్రీరామకృష్ణాయింజనీరింగు కంపెనీ
విశాఖపట్టణం ఫోన్: 61713
శ్రీరామకృష్ణాయింజనీరింగు కంపెనీ
సికింద్రాబాదు ఫోన్: 70428
శ్రీదేవియింజనీరింగు కంపెనీ
జంగారెడ్డిగూడెం ఫోన్: 430
శ్రీరామకృష్ణా వెంటర్ ప్రైజెస్
విజయవాడ-7 ఫోన్: 75973
Mfg-B.R.Industries, Ahamedabad

తెల్ల మచ్చలు
మా సమీప నాటు వైద్య వెంబడి, లోపల గల మచ్చల రంగు 36 గంటల్లో మారును. త్వరగా వాటిని నివారించును. చికిత్స కోసం పూర్తి వివరాలతో రాయండి. ఒక పేజీ ఉచితంగా పొందండి. ఎడ్రెస్సు ఇంగ్లీషులో రాయండి.
JUGAL KISHORVAID (NO55),
P.O. KATRISARAI (GAYA)

తెల్ల జుట్టు
మా చికిత్స వల్ల తెల్ల జుట్టు కోరుకున్న రంగులో మారును. ఇక ముందు తెల్ల జుట్టు రాకుండా నివారించును. మీ యిష్ట ప్రకారమైన ఇంగ్లీషులో రాయండి. పోస్టేజి వార్తలతో పాటు చికిత్సకు రూ. 100 లు.
NASHIM DAWAKHANA (NO55),
P.O. KATRISARAI (GAYA)

అమెరికాలో పెడ్‌మీదవున్న నూతన్‌ప్రసాద్, ప్రక్కనే వారి సతీమణి

నూతన్ ప్రసాద్ కృతజ్ఞతలు !

ప్రేక్షకులు నాన్ని కురిపిస్తున్న ప్రేక్షకోటికి శతకోటి నమస్కారం !"

"బామ్మమాటబంగారుబాట" చిత్రంలో తాతయ్యగా నన్ను అభిమానిస్తూ, ఆదరిస్తూ వస్తున్న పుత్రరాలను చూచినపుడు, నాకు కొండంత బలం చేకూరింది. అస్పత్రిలో వైద్యం పొందుతున్న నాకు అభిమానుల అభివందన ఎగిరి గంతెయ్యాలన్న వుత్సాహాన్ని కలిగించింది. మంచం కదలని నేను అభిమానుల అప్రతీమేయత్వాన్ని విని వెంటనే కదలి రావాలనిపించింది.

ఆత్మబలంతో పాటు ప్రేక్షకుల ఆదరణబలం నాకు సమర్తాన్నాన్ని ఏర్పరచింది. "బామ్మ మాటబంగారుబాట" చిత్రం శతదినోత్సవంలో నేను మీ మామూలు నూతన్ ప్రసాద్‌గా పాల్గొనగలనని హామీఇస్తున్నాను. మీ అభిమాన బలమే నేను శీఘ్రంగా కోలుకునేందుకు దోహద పడింది. మీ అభిమానాన్ని మరింతగా అందుకో గలనని, మరెన్నో సంవత్సరాలు నటుడుగా మీ నడుమ నడుయాడగలనని హామీఇస్తూ మీ అందరికీ వందనం-అభివందనం-ప్రేమాభివందనం. -మీ విధేయుడు,

నూతన్ ప్రసాద్.

(-సేకరణ-ఉమ.)

త్రిశంకుస్వర్గంలో బహుగుణఅనుయాయులు

లక్నో, మార్చి 25: లోక్‌దళ్(బి) నాయకుడు శ్రీ హెచ్. ఎన్. బహుగుణ స్వర్గస్థులైన దరిమిలా ఆయన అనుచరులు ప్రస్తుతం త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడుతున్నారు.

అభిజ్ఞవర్గాల అభిప్రాయం ప్రకారం అయోమయంలోపడ్డ వీరి భవిష్యత్తు ప్రస్తుతం రెండే రెండు ప్రత్యామ్నాయాలు కన్పిస్తున్నాయి. ఒకటి ప్రతిపక్షంగానే మిగిలిపోవడం, లేదా కాంగ్రెస్(ఎస్)తో 'భాయీ, భాయీ' అనేయడం.

లోక్‌దళ్ అధినేత శ్రీచరణ్‌సింగ్‌మరణానంతరం, శ్రీ బహుగుణ, శ్రీదేవీలాల్ల నాయకత్వంలో ఏర్పడ్డ పార్టీ చీలికలు, జాతీయ రాజకీయ వేదికపై లోక్‌దళ్ పాత్రను నామమాత్రం చేశాయి.

కాని శ్రీ బహుగుణ నాయకత్వ పాటవాన్ని శంకించడానికి వీలులేదు. శ్రీ దేవీలాల్‌తో మనస్పర్థలూ, ప్రత్యర్థి వర్గం 'కాంగ్రెస్‌తో బహుగుణ చేతులు కలుపుతున్నారన్న' విమర్శలు, జనతా హయాంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని శ్రీ బనారసీదాస్ గెలుచుకోవడం, శ్రీ బహుగుణ తమ అభ్యర్థి శ్రీఆర్.ఎం. పాండే పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించి నందునే పాత్ర మైందన్న అపవాదులు, అదిగా గంకుటలు, దయుత్తుల నెన్నింటినో శ్రీ బహుగుణ ఎదుర్కొని నిలబడ్డాడు.

ప్రతిపక్షంతో సమానంగా పార్టీ ప్రణాళికా రచనలో ఉన్నప్పుడే అయన్ను మృత్యు ద్వారాలు ఆహ్వానించాయి.

కాగా శ్రీ బహుగుణ అంత్య క్రియల్లో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రవర్తన బహుగుణ అనుచర్లకు క్షమాభిక్షలా, అనుకూల పవనాల్లా కన్పిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు'

లోక్‌దళ్, లేదా, కాంగ్రెస్!! కన్పిస్తున్న ఈ రెండు మార్గాంతరాల్లో వీరు తక్షణ పరిష్కారానికై దేనోన్ముఖదాన్ని పిన్నుకోక తప్పదు మరి!

దేశంలో దరిద్రం తగ్గింది

న్యూఢిల్లీ, మార్చి 25: ఏడవ పంచవర్ష కాలంలో భారత దేశంలో దారిద్ర్యం శాతం 36నుంచి 26శాతానికి తగ్గుతుందని భావిస్తున్నారు అధికార అంచనాల ప్రకారం 1984-85లో 37శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువనవుండగా వీరి సంఖ్య 1989-90నాటికి 26శాతం కంటె తక్కువ వుంటుంది.

ప్రభుత్వం చేపట్టిన వివిధ దారిద్ర్య నిర్మూలన పథకాల వల్ల ఇది సాధ్యమయిందని అధికార ప్రకటన తెలిపింది. 1980లో ప్రారంభించిన సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం వల్ల ఇప్పటి వరకు 30 లక్షల కుటుంబాలు లాభాన్ని పొందాయి. ఇందులో 41.5 శాతం షెడ్యూల్డు తెగలు షెడ్యూల్డు కులానికి చెందిన వారు కాగా 16.6 శాతం మహిళలు ఉన్నారు.

గ్రామీణ యువకులకు స్వయం ఉపాధి శిక్షణా పథకం(ట్రైసమ్)కింద సుమారు 60 లక్షల యువకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అధికార ప్రకటన తెలిపింది. గ్రామీణ శిశు మహిళా అభివృద్ధిపథకంద్వారా45లక్షలగ్రామీణ యువకులకు ఉపాధికల్పన కలిగిందామని ప్రకటనలో పేర్కొన్నారు.

ఉద్యోగావకాశాలను పెంచేందుకు కూడా జాతీయ గ్రామీణ ఉపాధి పథకాల కింద ఎన్నో చర్యలు తీసుకున్నట్లు ప్రకటనలో తెలిపారు.

ఈ ఏడాది బడ్జెట్‌లో కొత్తగా ప్రకటించిన 'జవహర్‌లాల్ నెహ్రూ యోజనార్ యోజన' పథకాన్ని అమలు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిపారు.

లావోస్‌కు ఎన్నికలు

లావోస్, మార్చి 25: జాతీయ స్థాయిలో మొదటి సారిగా లావోస్‌కియీఆదివారం ఎన్నికలు నిర్వహిస్తారు. కమ్యూనిస్టుపార్టీ ప్రవేశపెట్టిన పాశ్చాత్య పద్ధతుల సరళిలోని సంస్కరణలలో భాగంగానూ ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

1975 నాటి నుండి యిక్కడ కమ్యూనిస్టు పార్టీయే ప్రభుత్వాన్ని నడుపుతోంది.

ప్రధాని శ్రీ కాయిసోని ఫోమ్‌విహాన్‌తోపాటు, అనర్హత అభ్యర్థి దుశ్రీ ఫామీవోంగ్‌విచిట్ కూడా ఈ ఎన్నికల కారణంగా పదవీ విరమణ చేస్తారని లావోస్‌లోని థాయ్‌లాండ్ రాయబారి శ్రీ నిరాన్ పొనుపొంగ్ చెప్పారు.

అధ్యక్షుడు శ్రీ పోమీ, సుప్రీమ్ పీపుల్స్ కౌన్సిల్ చేర్మన్ శ్రీ నిసోమ్ సోన్ లానోన్ సాయ్ పదవీ విరమణ చేయటానికి తమ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు లావోస్ విదేశాంగమంత్రి శ్రీ సౌబంద్ నిరిథార్ థాయ్‌రాథ్ వార్తా పత్రికకు తెలిపాడు.

79 సీట్లకు, 121 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు వార్తా పత్రికలు తెలిపాయి. కమ్యూనిస్టు పాలనలోలేని ఒక క్రొత్త రాజ్యాంగాన్ని ఈ క్రొత్త కౌన్సిల్ రూపొందిస్తుందని వార్తలు వచ్చాయి.

హరేకృష్ణ అనకుండాచేస్తే ఆరువేల డాలర్లు !

లుగానో (స్విట్జర్లాండ్), మార్చి 25: హరేకృష్ణ భక్తసమాజం అనుచరులైన ఒక వ్యక్తిని ఆ సంస్థనుంచి మరలించటానికి, ప్రయత్నించినట్లు ఆరోపించబడుతున్న బ్రిటన్ జాతీయుడైన మార్టిన్ ఫ్రయర్స్ (35) అను వ్యక్తిని, అతని ముగ్గురు సహాయకులను, కిడ్నాపింగ్ (అంటే వ్యక్తిని అపహరించటం) జరిపినట్లు అనుమానితులుగా నిర్బంధంలోకి తీసుకొన్నట్లు పోలీసువారు ధ్రువీకరించారు. "హరేకృష్ణ" భక్తసమాజంవారు నిర్వహించే ఒక క్షేత్రానికి వెడుతూ వుండగా, శాంద్రో ప్యాసెరా (25)ను గత గురువారం పట్టుకొని, ఒక అజ్ఞాత స్థలానికి, అతని మనస్సును హరేకృష్ణ సంస్థనుంచి మార్చేందుకు, తీసుకొని వెళ్ళారట. అతని ఉనికిని 24 గంటలలోగా పోలీసువారు "హరేకృష్ణ"బృందంవారు చేసిన రిపోర్టుపై తెలుసుకొని, విముక్తి కలిగించారు.

హరేకృష్ణ మార్గానికి తన మొగ్గును విడనాడేట్లు చేసే, స్పెషలిస్టుగా ఫ్రయర్స్‌ను తన తలిదండ్రులు డబ్బు ఇచ్చి ఏర్పాటు చేసుకొన్నారని, శాంద్రో చెప్పినట్లు, పోలీసువారు తెల్పారు.

ఫ్రయర్స్ ప్రాన్సులోని సెయాన్-క్లాడ్ నివాసి. అతడు యీ రకమైన సంస్థా మార్పు కార్యక్రమానికి 10 వేల స్విస్ ఫ్రాంక్‌లు అనగా 8140 డాలర్లు చార్జి చేస్తాడని పోలీసులు చెప్పారు.

చీర లెత్తుకుపోతున్న మహిళల ముఠా

రైల్వేకోడూరు, మార్చి25: బట్టల దుకాణాల యజమానుల కళ్లుగప్పి అతి చాకచక్యంగా చీరలెత్తుకుపోతున్న మహిళలముఠా రైల్వేకోడూరు పట్టణంలో సంచరిస్తూ ఇటీవల ఒక షాపు నుండి 5 చీరలు అపహరించిన ఉదంతం తెలిసింది.

ఒక దుకాణంలో ఇద్దరు మహిళలు చీరలు చూపించమని అడుగగా వారికి చీరలు చూపిస్తున్న సమయంలో మరో ఇద్దరు మహిళలు వచ్చి చొక్కాగుడ్డలు అడిగారని గుడ్డలు తీసుకొని వచ్చేలోగా ఆ ఇద్దరు వెళ్ళిపోయారని తడవాత చూస్తే 5 చీరలు మాయమయ్యాయని దుకాణం యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దుకాణ యజమాని శ్రీ డి. నాగరాజు ఫిర్యాదులో రంగంలోనికి దిగిన పోలీసులు అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు మహిళలను అదుపులోనికి తీసుకొని సోదాచేయగా వారి వద్ద చీరలులేవు. దీనితో వారిని నిర్దోషులుగా భావించి పోలీసులు వదిలివేశారు. అదేరోజు రాత్రి బస్టాండులోని ఒక ఇంట్లో దొరకబడి ఈ మహిళా దొంగల ముఠా చీరలు అపహరిస్తుండగా ఇంటివాడు మేలుకొని వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించాడు. ఈ మహిళల వెనుక ఒక ముఠాఉందని అనుమానిస్తున్నామని పీడ్ర కడప, రేణిగుంట ప్రాంతాలకు చెందిన వారని ఎస్. బి శ్రీ సి. ఎం.సింగ్ తెలిపాడు.(కం)

ఉచిత నేత్ర చికిత్సా శిబిరాలు

డాకిమర్రి, మార్చి 25: పులివెందుల రోటరీ క్లబ్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ముగింపు ఉత్సవం మార్చి 16న జరిగింది. ఈ సభలో పులివెందుల రోటరీ క్లబ్ అధ్యక్షుడు నా, జయకుమార్ అధ్యక్షత వహించారు.

మార్చి 12 నుండి 17 వరకు నిర్వహించిన ఉచిత శిబిరంలో 132 రోగులకు కంటి ఆపరేషన్లు చేశారు. శిబిరపు నిర్వహణ తవ్వంతరి డా. గుంటుపల్లి రామకృష్ణమూర్తి ఆధ్వర్యంలోని డాక్టర్ల బృందం 600 మంది కంటి రోగులకు శిక్షణ చేసింది.

శిబిరానికి హాజరయినవారికి ఉచిత మందులు మందులను సరఫరా చేశారు. రోగులలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లని కూడా ఇచ్చారు. (వి)

నాగర్‌కర్నూల్ ఎంమ్మెల్యే రాజీనామా అబద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25: మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ శాసనసభ్యుడు శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీనుంచి రాజీనామా చెయ్యనున్నట్లు వచ్చినవార్త నిజంకాదని, కొందరు స్వార్థపరులు పన్నిన పన్నాగంలో భాగమే ఆ వార్తని గోపాల్‌పేట్ మండల రైతుసంఘం అధ్యక్షులు శ్రీ జి. ప్రతాప్‌రెడ్డి శుక్రవారంనాడు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వివరించారు.

పెనుపోతుల సూర్యనారాయణరావుఅండ్ సన్

అయోధ్యారామపురం, సామర్లకోట-533440. ఫోన్ 435

BRANCHES:
1. 43-1-54, మెయిన్‌రోడ్, కన్యకాపరమేశ్వరిగుడివద్ద, కాకినాడ-533001. Ph:6815
2. 40-23-15, ఆశ్రమబజార్, పడమటలంక, విజయవాడ-14. Ph: 52342

4.5 BRAND Tarpaulins

తయారీదార్లు, సప్లయర్సు:
P.S. బ్రాండు తార్పాలిన్సు, మడతమంచంగుడ్డలు, మోటారువాహనముల కవర్లు, లారీల భద్రములు, ప్లాస్టిక్ తార్పాలిన్సు, పట్టిపేరు చాపలు వగైరా.

బ్రిటన్‌లో "అప్రమత్తం"

లండన్, మార్చి 25: 'ఇరిష్టాన్' ప్రదారాన్ని మరింత తీవ్రతరం చేయాలని పాంథిక్ కమిటీ నిర్ణయించటంతో బ్రిటన్ అంతటా అప్రమత్తస్థితిని ప్రకటించాడు.

మంగళవారంనాటినుంచిబ్రిటన్‌లో అనుమానితులు వచ్చిన కొత్త ఉగ్రవాదచట్టం కింద యీ ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే అప్రమత్త స్థితినిప్రకటించినట్లు సౌత్‌లాండ్‌యార్డుపోలీసులు నిర్ధారించలేదు కానీ పరిస్థితిని తమఅధికారులుతీవ్రంగా పరిశీలిస్తున్నారని వారు పేర్కొన్నారు.

'ఐరన్‌లో పంథవించిన పరిణామాల ప్రభావం బ్రిటన్‌లో కూడా పడుతుంది. స్థానిక నాయకులతో మేము సన్నిహితంగా చర్చిస్తున్నామని వారుచెప్పారు.

అప్రమత్తతలో పాంథిక్ కమిటీ జారీచేసిన ప్రకటనలో మరో 13మందిని చేర్చుతూ నిషేధితవ్యక్తులని పేర్కొన్నారు. వీరిలో అయిదుగురు, అమెరికా, కెనడా, సింగపూర్, నెదర్లాండ్స్, పశ్చిమ జర్మనీలకు చెందిన నిక్కుజాతీయులున్నారు.

బ్రిటన్‌లో బుధవారంనుండి అనుమతులోకి వచ్చిన కొత్తచట్టంద్వారాఖరిస్తాన్ వాదులు బ్రిటన్‌లో హింసాకాండ జరపటం, నిధులసేకరణవంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఇంతవరకూ తీవ్రవాద ఐర్లండ్ ఉగ్రవాదులకు మాత్రమే వర్తించే యీచట్టం యిప్పుడు ఖలిస్తాన్ వాదులకు కూడా వర్తిస్తుంది. అంతర్జాతీయ ఉగ్రవాదంపై యీ చట్టం చర్యలు తీసుకుంటుంది.

అయితే బ్రిటన్‌లోని సిక్కు ఉగ్రవాదుల నిధుల సేకరణ విషయంలో కఠినచర్యలు తీసుకోవాలంటే దేశంలోని ఉగ్రవాదుల ఆధీనంలో వున్న 30గుర్తు తెలియని ప్రదేశాలపై దర్యాప్తు జరపాలి. ఈ సున్నద్వారాలలో చాలామంది భక్తులు సమర్పించిన నిధులకు జమాబద్దులు లేవు. అందువల్ల ధర్మసంస్థల చట్టాన్ని కూడా బ్రిటన్ ప్రభుత్వం సవరించాలి.

ITC LIMITED
ILTD DIVISION

REQUIRE SAFETY OFFICER
Ref: 3/89

We are looking for retired persons with Engineering background who worked successfully as Safety Officer, atleast for a period of around 10 years, in a reputed industry.

The selected candidate will be offered a two-year contract at our project now Under construction at Chirala, Andhra Pradesh.

Interested persons may apply with personal resume to:

The Divisional Personnel Manager,
ITC Limited - ILTD Division,
P.B. No. 317
GUNTUR : 522 004 (A.P.)

The cover, superscribed with reference number and post applied for should reach latest by 5th April 89.

కుటీర్
మీ చర్మాన్ని కోమలంగా వుంచుతుంది
దీని అతిముఖ్యమైన మూలపదార్థం వేప

ఇది కె.వి.ఐ.సి వారి నుండి ప్రసిద్ధిగన్నవేప వుత్పాదనలలో ప్రప్రథమం
కుటీర్ టాయిలెట్ సబ్బు
అన్ని ఖాదీ భండారములలో లభ్యం
కె.వి.ఐ.సి గ్రామీణాభివృద్ధి కమీషన్

రాలుతున్న పూలతోట 38

డీలీ సీరియల్

నాతవాహన

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు

త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
మచిలీపట్నం.

నీ బతుకు బీభత్సం చేస్తాం!!

హఠాత్తుగా ప్రియదర్శిని కళ్ళముందు చంద్రకళ ముఖం ప్రత్యక్షమైంది. తరువాత చంద్రలోక్ అపార్టుమెంట్స్ భాగ్యలక్ష్మి, తరువాత తను రాసిన ఎన్నెన్నో విషాద వార్తలకు ఆధారమైన స్త్రీ ముఖాలు కనిపించసాగాయి.

నీవు ఏకవక నవ్వితే
నీ తండ్రి ఆరాలు తీస్తాడు
అన్నలు చివాట్లు పెడతారు

నీవు ఎంతగా నవ్వావో
అంతగా ఏడ్చేవరకూ
వారి మనసులు కుదుటపడవు
వివేకం ఓడిపోయినా- ఆ క్షణంలో
వారిని క్షమించేందుకు
నీవు వగలబడి నవ్వు!!!

ఇప్పుడు ప్రియదర్శిని హృదయంలో ఎందరో స్త్రీలు హఠాత్తుగా ఏడ్చు ఆపేసి నవ్వుతున్నారు. వగలబడి నవ్వుతున్నారు.

అయితే అది ఆనందంతో కూడుకున్న నవ్వు కాదు. మృత్యుదేవత విశ్వరూపం ప్రదర్శించి కత్తులతో గిలిగింతలు పెడుతూ ఏడిస్తే చస్తావ్ అని బెదిరిస్తుంటే ఏడ్వలేక నవ్వుతున్న నవ్వు అది. మృత్యువు చేయిస్తున్న శవ దరబోసం అది.

ఆ కవిత చదవటం పూర్తికాగానే మళ్ళీ ఆమెకు చంద్రకళే గుర్తుకు వచ్చింది. ఆమె ఆవేదన అప్పుడు స్పష్టంగా బోధపడసాగింది.

ఇంతకీ అంత మంచి కవిత రాసిందెవరో? ప్రియదర్శిని చూసింది. కవిత కింద 'మనవి' అని మాత్రమే వుంది. అంటే అది అసలు పేరు అయివుండదు. కలంపేరు అయి వుంటుంది.

ఆ కవిత రాసినవారి అసలు పేరు ఏమిటో వెంటనే తెలుసుకోవాలనిపించి వెంటనే ఆదివారం అనుబంధం ఎడిటర్ దగ్గరకు వెళ్ళింది ప్రియదర్శిని.

"మన ఆదివారం అనుబంధంలో 'మానవి' అనే పేరుతో కవితలు రాస్తున్న దెవరో చెబుతారా సార్?" ప్రియదర్శిని అడిగింది.

ఆయన ప్రియదర్శిని ముఖంలోకి ఒక్కక్షణం రెప్పవాల్చకుండా చూసి తరవాత అన్నాడు.

"సారీ ప్రియదర్శిని. ఆమె తన పేరు ఎవరికీ చెప్పవద్దని రిక్వెస్ట్ చేసింది. నేను అలాగే అని ఆమె పోమీ ఇచ్చాను" ఆదివారం అనుబంధం ఎడిటర్ గంభీరంగా అన్నాడు.

ఆయన ఎప్పుడూ గంభీరంగానే అన్నాడు. ఒకసారి మాట అన్నాడంటే అంతే. దాన్ని తప్పడని ప్రియదర్శినికి తెలుసు. అందుకే ఆమె మౌనంగా అక్కడనుంచి వచ్చి మళ్ళీ ఆదివారం అనుబంధంలో కవితలన్నీ వరసగా చదవసాగింది. వాటిల్లో 'మానవి' కవితలు దాదాపుగా అన్నీ అద్భుతంగా ఉన్నాయి. అవన్నీ స్త్రీ జాతి వేదనకు అద్దం పడుతున్నాయి.

'మానవి' కవితలతోపాటు అమృతవర్షిణి అనే మరో కవయిత్రి కవితలు కూడా ప్రియదర్శినిని కదిలించాయి. 'మానవి' ఎవరో తెలియకపోయినా కనీసం అమృతవర్షిణి ఎవరో ఆమె అడ్రసు ఏమిటో తెలుసుకొని ఆమెను తీరగ్గా కలుసుకోవాలని అనుకుంది ప్రియదర్శిని.

ఆమె అలా కవితామయమైన ప్రపంచంలో పూర్తిగా లీనమైపోయి మొట్టమొదటిసారి తనను తాను తెలుసుకోసాగింది. ఎంతసేపూ అలాగడిచిపోయిందో ఆమెకు తెలియదు. గూడు గంటలు దాటుతుండగా చంద్రకళ టేబుల్ మీద ఫోన్ గణగణ మోగడంతో ఆమె ఈ లోకంలో కొచ్చింది. అది ఖచ్చితంగా శక్తిసామంత్ ఫోన్ అయివుంటుందని ఆమెకు తెలుసు. ఆమె వెంటనే రిసీవర్ అందుకుంది.

"హలో"

"ప్రియదర్శిని గారేనా...నేను శక్తిసామంత్-ని..."

"చెప్పండి సామంత్...ఏమైంది"

"మామూలే నన్ను సస్పెండ్ చేశారు"

"మరెలా ఇప్పుడు ?"

(ఇంకా ఉంది)



'రేపటి భర్త' హెచ్చరికకు చావుతో జవాబు చెప్పింది!

పెళ్లికి ముందురోజే ప్రాణం తీసుకున్న అబల కథ

కొల్లాపూర్, ఏప్రిల్ 26

ఇచ్చేవాడిని మాత్తే వచ్చేవాడు కూడా లేని పస్తాడు అన్నట్లు అత్తింటి వారు ఎన్ని గొంతెమ్మ కోరికలు కోరినా ఆడిగిందే తడవుగా ఆడ కూతుళ్ళుగల కన్న తండ్రి గంగిరెద్దులా తలూపి చేయాల్సిందే.

అడిగిన కట్నం కానుకలు ఇచ్చినా తృప్తి చెందక పెళ్లి కాకముందే ఓ మూర్ఖుడు తన తండ్రికి బెదిరింపు లేఖలు వ్రాయగా తల్లిదండ్రి మనస్తాపం చెందిన ఓ అభాగ్య సోదరి తెల్లారితే పెళ్లికూతురిలా ముస్తాబు కావలసి ఉండగా తెల్లారక ముందే పై లోకానికి ప్రయాణం కట్టింది. ఆమె దీన గాథ ఒకటే కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

మహబూబ్‌నగర్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీ వాసుదేవ వారి తన ప్రథమ పుత్రిక కుమారి చిన్నమ్మ (18)ను పెద్ద కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన పెద్ద కార్పాముల గ్రామస్తుడైన జె. యాదగిరికి ఇచ్చి ఈ నెల 9వ తేదీన వివాహం చేయ నిశ్చయించుకొన్నారు. ఈ మేరకు శ్రీ వాసుదేవవారి తనకు కాబోయే అల్లుడు శ్రీ జె.యాదగిరి కుటుంబ సభ్యులతో చర్చించి ఏప్రిల్ 9వ తేదీ రాత్రి 8 గంటల 45 నిముషాలకు ముహూర్తం కూడా నిర్ణయించి తులలేఖలు కూడా ముద్రించి ఊరూరా తమ బంధువులకు శ్రీ వాసుదేవవారి పంపించేశారు.

జె.యాదగిరి తనకు కాబోయే భార్య కుమారి చిన్నమ్మ పేరు తన పేరు బలంతో సరిపోదు అని ఆ పేరును కాస్త విజయలక్ష్మిగా మార్చి పెండ్లి పత్రికలు వేయించారు. విజయలక్ష్మిగా మారిన చిన్నమ్మ తన కాళ్ళకు పసుపు పారాణి పూసుకొని పెండ్లి పీటల మీద కూర్చోక ముందే తనకు కాబోయే భర్త జె.యాదగిరి కట్నం కానుకల దాహానికి తండ్రిని తన మారేళ్ళ జీవితాన్ని తన చేతుల తోనే అంతం చేసుకొంది. జె.యాదగిరి వివాహం చేసుకోవడానికి ముందుగా వియ్యాల వారు రాసి పెద్ద కొత్తపల్లి మండలంలో అందుకొన్న శ్రీ వాసుదేవవారి వెంపలేత్తి లిఖిత పత్రిలో తన భార్యకు, తన కుటుంబ సభ్యులకు చూపించి తన నిశ్చయతకు 8వ తేదీ ఉదయం రోదించాడు.

తన వివాహం చేయడానికి తనను కన్నతల్లి తండ్రులు పడే బాధలను ఇబ్బందులను చూసి మనస్తాపం చెందిన కుమారి చిన్నమ్మ ఈ వరకట్న దురాచారాలను నరనరాల జీర్ణించుకొని ఆడ పిల్లలను వేధిస్తున్న మగరాయుళ్ళు ఉన్న ఈ పాప లోకంలో తాను జీవించలేననుకుని తన చావైనా తన తల్లి తండ్రుల కష్టాలను గట్టెక్కిస్తుందని భావించిన కుమారి చిన్నమ్మ తనకు పెళ్ళికి ఒక రోజు ముందుగా ఏప్రిల్ 8వ తేదీ రాత్రి నిద్రమాత్రలు మింగి తనువును చాలించింది.

అడిగిన ప్రకారం పెళ్లికొడుక్కి 3 వేల రూపాయల నగదు, ఆరతులం బంగారు ఉంగరం ఒక చేతి గడియారం ఇవ్వడానికి అటు జె.యాదగిరి కుటుంబ సభ్యులకు, ఇటు వాసుదేవవారి కుటుంబ సభ్యులకు ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందములో భాగంగా కట్నం డబ్బు 3 వేల నగదూ పెళ్ళి కంటే ముందుగా ఇవ్వాలని, మిగతా ఆరతులం బంగారం, చేతి గడియారం పెళ్ళిరోజు అంటే ఏప్రిల్ 9వ తేదీ ఇవ్వాలని నిర్ణయాలు జరిగాయి.

కాని కట్నం కానుకల రుచి మరిగిన జె. యాదగిరి తనకు 9.4.88 వ కాబోయే మామ శ్రీ వాసుదేవవారికి ఒక ఉత్తరం వ్రాశాడు. ఆ ఉత్తరంలో తనకు కట్నంగా ఇచ్చే 3 వేల రూపాయలలో బాకీ పడిన 500 రూపాయలు, ఆరతులం బంగారం, పెళ్ళి వస్త్రాల కుట్టు ఛార్జీలకు 120 రూపాయలు, 4 వందల రూపాయల ఎలువ తగ్గకుండా ఒక చేతి గడియారం, తలంబ్రాల బట్టలు మొదలైన వన్నీ పెళ్ళి ముందుగానే తనకు అందజేయాలనీ, ఈ కోరికలన్నీ తీర్చకపోతే వివాహం అనేది జరగదనీ మీ కూతురు' మీ ఇంట్లోనే, నేను మా ఇంట్లోనే ఉంటానని అంటూ జె.యాదగిరి తనకు కాబోయే మామ శ్రీ వాసుదేవవారికి ఒక "బాంబు" లాంటి ఉత్తరాన్ని చల్లగా రాశాడు.

ఆ ఉత్తరం చదివిన కుమారి చిన్నమ్మ తనకు కాబోయే భర్త జె.యాదగిరి కిచ్చిన కట్నం కానుకలు తనకు ఎసరు పెట్టాయని గ్రహించి తన పెళ్ళికి ముందు రోజే ఆత్మహత్య చేసుకొంది.

తన కూతురు చిన్నమ్మ చిండు మారేళ్ళను బూడిద చేస్తూ తన కూతురును తనకు కాకుండా చేసిన జె.యాదగిరిని కఠినంగా శిక్షించాలనీ తద్వారా ఆత్మహత్య చేసుకొన్న తన కూతురు చిన్నమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రీ వాసుదేవవారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, రాష్ట్ర హోం శాఖ మంత్రికి పంపిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

ప్రియదర్శిని నయన సరోవరాల్లో మొట్టమొదటిసారి ఒయాసిస్సు పుట్టుక రాసాగింది. అడ్డుపడుతున్న నీటిపొరను ఛేదించుకుంటూ ఆమె చూపు ముందుకు నడిచింది.

ప్రేమించే ప్రయత్నం చేశావా!
ఎంత పెద్ద పొరపాటు చేశావు!
మానుంచి నువ్వు పొందేది మాత్రం
రండా- ముండా అనే తిట్లే!
మేము నీకు పుట్టిన వాళ్ళమే
నీ తోడబుట్టినవాళ్ళమే- ఐనా
నీకు తెలియదు మేము నీపాలిట యముళ్ళమని
నీ కాళ్ళూ చేతులూ విరిచేస్తాం
జుట్టుపట్టి బజారుకు ఈడ్చేస్తాం
నీ బతుకు బీభత్సం చేస్తాం!!

Venkat

కోట్లాది ప్రజలు కోరుకునే
త్రివేణి
సుగంధ పక్కపొడి
TRIVENI NUT POWDER Mfg.Co., Machilipatnam-521 001.(A.P.)

నలుదిశలా సాగరం మధ్యలో ద్వారకానగరం!!
నవయుగ ఆరంభానికి అదే నాందీ ప్రస్తావనం!!!

ధర్మ సంస్థాపనార్థం భూలోకాన శ్రీకృష్ణుడిగా అవతరించాడు శ్రీమహావిష్ణువు. ఎన్నో లీలలు ప్రదర్శించాడు. గోకులంలో గోపికలతో ఆడుకున్నాడు. పాడుకున్నాడు. యమునా తీరాన బృందావనంలో రాధను తన మురళి గానంలో ముగ్ధురాలిని చేశాడు.

అయితే అతడు ఏ మహత్తరమైన ఆశయం కోసం అవతరించాడో అది ఇంకా ప్రారంభం కాలేదు. సాందీపనిముని ఆశ్రమంలో పరశురాముడు అదే విషయాన్ని శ్రీకృష్ణ పరమాత్ముడికి గుర్తు చేశాడు. శ్రీకృష్ణుడు కంసుణ్ణి వధించిన తరువాత మధుర ప్రజలు ఎంతగానో ఆనందిస్తారు. ఆ సంతోష సంరంభాల మధ్యనే ఉగ్రసేన మహారాజు మళ్ళీ మధుర రాజ్యానికి రాజుగా సింహాసనాన్ని అధిష్ఠిస్తాడు.

అయితే మధుర ప్రజల ఆనందాన్ని ఎంతో కాలం నిలువ నివ్వడు జరాసంధుడు. అతడు మధుర మీదకు దండెత్తుతూ మధుర సంపదను దోచుకుంటూ, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటాడు. మరోసారి మధురను జరాసంధుడి బారి నుంచి కాపాడవలసిన బాధ్యత కూడా శ్రీకృష్ణుడి మీదే వుందని పరుశురాముడు అంటాడు. ధర్మ సంస్థాపనకు ఉపకరించగల సుదర్శన చక్రాన్ని శ్రీకృష్ణుడికి అందజేసి వెళ్ళిపోతాడు.

శ్రీకృష్ణుడు మాత్రం అందుకు అంగీకరించడు.

జరాసంధుడి బారినుండి మధుర ప్రజలను కాపాడటంలో భాగంగా ముందుగా మధురా నగరాన్ని విడిచి వెళ్లిపోదామంటాడు. వీరులనే వాళ్ళు అవసరమైనప్పుడే యుద్ధం చేయాలి తప్ప అనవసర యుద్ధాలకు దిగకూడదని,

ఆ సమయంలో జరాసంధుడితో యుద్ధం చాలా అనవసరమని చెపుతాడు శ్రీకృష్ణుడు.

జరాసంధుడికి భయపడి మధురను ఖాళీచేసి వెళ్ళటం యదువంశాన్ని అపకీర్తిపాలు చేస్తుందని అది నూటికినూరుపాళ్లూ పిరికివాళ్ళ లక్షణమని ఆగ్రహంతో అంటాడు బలరాముడు. అక్రూరుడు, వసుదేవుడు కూడా అలాగే భావిస్తారు.

కాని ఉగ్రసేన మహారాజు మాత్రం శ్రీకృష్ణుడి అభిప్రాయంతో ఏకీభవిస్తాడు. అయితే మధురను ఖాళీచేసి ఎటు వెళ్ళాలన్న ప్రశ్న లేవనెత్తుతారు అందరూ.

నలుదిశలా సాగర జలాలు వుండగా మధ్యలో ద్వారకా నగరం నిర్మించాలని చెప్పి వెంటనే విశ్వకర్మను రప్పిస్తాడు శ్రీకృష్ణుడు.

దేవతల కాలానుసారం సాగరమధ్యంలో ద్వారకా నగరాన్ని మహాద్భుతంగా అతి శీఘ్రంగా నిర్మిస్తాడు విశ్వకర్మ. మధుర ప్రజలు మధురను ఖాళీచేసి ద్వారకా నగరానికి చేరుకుంటారు.

భూలోకంలో అంతటి మనోహరమైన రాజధానీ నగరం ఎక్కడా వుండదు. ఆ నగర సౌందర్యాన్ని, శోభను తిలకించి ఉగ్రసేనుడు, వసుదేవుడు, అక్రూరుడు, బలరాములతోపాటు ప్రజా సమూహంలో ప్రతి ఒక్కరూ ఆశ్చర్యంతో కూడుకున్న ఆనందంలో లీనమవుతారు.

సరికొత్త రాజధానీ నగరంలో నవయుగం ప్రారంభమవుతుందని ఆ నవయుగ సారధి శ్రీకృష్ణపరమాత్ముడేనని అందరూ గుర్తిస్తారు.

ద్వారకానగరంలో ఇలా వుండగా అటు హస్తినాపురంలో భీష్ముడు ధృతరాష్ట్రుడితో యువరాజ పట్టాభిషేకం గురించి ఘర్షణ పడుతుంటాడు. హస్తినాపురానికి యువరాజు ఎవరో అంతవరకు ప్రకటించకపోవటం శోచనీయమని భావిస్తాడు భీష్మ పితామహుడు. యువరాజుగురించి నిర్ణయం తీసుకునే వేళ రాజ్య ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించకుండా, స్వంత పుత్రుడి శ్రేయస్సు గురించి ఆలోచిస్తూ కూర్చుంటే ప్రజల్లో తిరుగుబాటు సంభవిస్తుందని చెప్పి వెళ్ళిపోతాడు భీష్ముడు.

ధృతరాష్ట్రుడు భీష్ముడి మాటలు విని ఆందోళనకు లోనవుతాడు. గూఢచారులను పంపి రాజ్యంలో ప్రజల అభిప్రాయం ఏమిటో తెలుసుకోమని శకునిని ఆజ్ఞాపిస్తాడు ధృతరాష్ట్రుడు.

శకుని పంపిన గూఢచారి మారువేషం ధరించి రాజ్యంలో ప్రజలమధ్యకు వెళ్తాడు. హస్తినాపురం ఏచోటవిన్నా, ఎక్కడకు వెళ్ళినా ప్రతిఒక్కరూ పాండు పుత్రుడు యుధిష్ఠురుడే యువరాజు కావాలని కోరుకుంటూవుంటారు. అంతేకాక భీష్ముడు భావిస్తున్న విధంగా యుధిష్ఠిరుణ్ణి యువరాజును చేయకపోతే తిరుగుబాటుకూడా చేయాలని ప్రజలందరూ భావిస్తుంటారు.

గూఢచారి ఇదే వార్తను శకునికి చెబుతాడు. శకుని వెంటనే దుర్యోధనుడి మందిరంలోనికి వెళ్ళి అతణ్ణి రెచ్చగొడతాడు. బలవంతంగా అయినా సరే రాజ్యాధికారాన్ని లాక్కోమని దుర్యోధనుడికి నూరిపోస్తాడు. అతడు వెంటనే ధృతరాష్ట్రుడి దగ్గరకు వెళ్ళి తండ్రిమీద తన తిరుగుబాటును ప్రకటిస్తాడు.

ధృతరాష్ట్రుడు అంధుడుగనుక విదురుడు చెప్పిన నీతిని అనుసరించి పాండురాజు హస్తినకు రాజయ్యాడు. ధృతరాష్ట్రుడు అందుడు కాకుండా వుంటే పాండు రాజయ్యే వాడేకాదు.

తన తండ్రి ధృతరాష్ట్రుడు అంధుడే కానీ తను అందుడు కాదు కనుక హస్తినకు తానే యువరాజు నంటాడు దుర్యోధనుడు. అలా అని ప్రకటించకపోతే పరిణామాలు భయంకరంగా వుంటాయని తల్లినీ, తండ్రినీ బెదరిస్తాడు.

పుత్రుడి మాటలు విని గాంధారి కలతచెందుతుంది. కానీ ధృతరాష్ట్రుడికి మాత్రం పుత్రుడి మాటల్లో ఏవిధమైన లోపమూ కనిపించదు. దుర్యోధనుడి ప్రశ్న ఎంతో సముచితంగా కనిపిస్తుంది.

మరునాడు ధృతరాష్ట్రుడు న్యాయస్థానంలో భీష్ముడు, విదురుడు, ద్రోణుడు, కృపాచార్యుడు, సైన్యాధిపతితోపాటు ఇతర మంత్రులను సమావేశ పరిచి దుర్యోధనుడి ప్రశ్నను వాళ్ళ మధ్య వుంచుతాడు.

అర్జునుడు, దుర్యోధనుడూ ఇద్దరూ ద్రోణుడి శిష్యులే అయినా అర్జునుడు అతనికి ప్రియాతి ప్రియమైన శిష్యుడని అందరికీ తెలుసు. ఆ సమయంలో తను యుధిష్ఠిరుడే యువరాజు కావాలని అంటే దుర్యోధనుడు దాన్ని పక్షపాత వైఖరిగా భావించే అవకాశం వుంటుంది. కనుక తన అభిప్రాయం ఏమిటో చెప్పకుండా మౌనం వహిస్తాడు ద్రోణుడు.

భీష్ముడు, కృపాచార్యుడు యుధిష్ఠిరుడే యువరాజు కావాలని భావిస్తారు.

యుధిష్ఠిరుణ్ణి యువరాజుగా ప్రకటించకుంటే మొత్తం రాజ్యంలో తిరుగుబాటు సంభవిస్తుందని తాను కూడా తిరుగుబాటు దారులతో చేరిపోతానని అంటాడు సైన్యాధిపతి. మంత్రులూ అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతారు. ధృతరాష్ట్రుడి ఆందోళన అంతకంతకూ అధికమవుతూ ఉంటుంది.

అప్పుడు ధృతరాష్ట్రుడు భావిస్తున్న విధంగా దుర్యోధనుడి ప్రశ్న ఒక ప్రశ్నే కాదంటాడు విదురుడు. పుత్రుడు తండ్రి సంపత్తికి మాత్రమే వారసుడవుతాడు. అవిధంగా చూసినప్పుడు హస్తినాపురం ధృతరాష్ట్రుడి సంపత్తి కాదు. కనుక దుర్యోధనుడికి హస్తినాపురంమీద ఏవిధమైన హక్కూ లేదని చెబుతాడు విదురుడు. ఏవిధంగా చూసినా యుధిష్ఠిరుడికే రాజ్యసింహాసనం లభించాలని అతడు నిర్మొహమాటంగా చెబుతాడు.

ధృతరాష్ట్రుడికి వాళ్ళ మాటలు ఏమాత్రం రుచించవు. పైగా అందరూ కలసి పాండవుల పక్షం వహించి దుర్యోధనుడికి అన్యాయం తలపెడుతున్నారని ఆయన భావిస్తాడు.

అయినా ధృతరాష్ట్రుడు ఆ సమయంలో మహారాజు. ధర్మశాస్త్రం, రాజనీతి ఏమంటున్నా రాజుగా తన నిర్ణయాన్ని ప్రకటించే అధికారం ఆయనకు వుంటుంది.

అందుకని బాగా ఆలోచించుకుని మరునాడు బహిరంగ రాజ సభలో తననే ప్రకటించమని చెప్పి అందరూ నిష్క్రమిస్తారు. ధృతరాష్ట్రుడు ఒంటరిగా మిగిలిపోతాడు. మరునాడే రాజ్యసభ.

మహాభారతం

విపుల భారతం

కరుణానిధిపైకి వన్నియార్ల శరసంధానం !

ఎన్నికల బహిష్కరణను అపూర్వంగా విజయవంతం చేసిన తమిళనాడు వన్నియార్ల సంఘం ఇప్పుడు నేరుగా కరుణానిధి ప్రభుత్వం మీదికే బాణం సంధించింది. తమిళనాడు ప్రభుత్వోద్యోగాలలోను, విద్యాలయాలలోను వన్నియార్లకు ఇరవై శాతం స్థానాలు కేటాయించాలని వీరు కోరుతున్నారు.

ఇంతకు ముందు వీరు నిర్వహించిన ఆందోళనా కార్యక్రమాలన్నీ నాయకుల చేయిదాటి హింసాయుతంగానే సాగాయి. అయితే ఈసారి తమ ఆందోళన పూర్తిగా శాంతియుతంగాను, క్రమశిక్షణతోను సాగేలా జాగ్రత్త వహించగలమని వారి నాయకుడు శ్రీ రామస్వామి ప్రకటించారు.

మంచిమాట

పేదరికమే విప్లవానికీ, నేరానికీ తల్లి. - అరిస్టాటిల్

ఒకులేయవి యొనరించిన శతవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మవళములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

కీ చ క కళ

మన రాజకీయనాయకుల చర్యాలు బహుదళసరి. నూదితో కాదుకదా, దబ్బనంతో గుచ్చినా వారికేమీ అనిపించదు. ఈ నంగతి నాలుగు దశాబ్దాల ప్రజాస్వామ్యంలో మనకు అనేకసార్లు రుజువయింది. జయాపజయాలను తారుమారు చేయడం కోసం తమను వరించని విజయలక్ష్మిని చెరపట్టి బలాత్కరించడం, జనవాణిని అదిమి పట్టడం, మెలితిప్పడం వంటి కీచక కళను ఘనంగా నేర్చుకొన్నారు. వాటిలో అనితర సాధ్యమైన ప్రావీణ్యతను సంపాదించుకొన్నారు. ప్రజాస్వామ్య కాంతను ఆమె మనోభీష్టానికి వ్యతిరేకంగా బంధించి అపహరించుకుపోయే ఈ రావణ క్రీడలో, ఈ కీచక కళలో ఎన్నో వద్దతులు, మరెన్నో మెళుకువలు. ఒకరి వేరుతో ఇంకొకరు వోటు వేయడం, ప్రత్యర్థులకు వడిన వోట్ల పెట్టెలను అపహరించుకుపోవడం, పోలింగ్ బూత్‌లపై బాంబులు విసరడం, పోలింగ్‌ను పర్యవేక్షించే అధికారులతో లాలూచీ పడి వోటు వాణిని కాటువేయడం, అలా లొంగిరాని అధికారులను బెదిరించడం, వోటు పెట్టెలలోనే బాంబులు పెట్టడం, బలహీన వర్గాలకు చెందిన వోటర్లు ప్రత్యర్థి వర్గానికి వోటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిస్తే వారి వేటలపై మారణాయుధాలతో దాడులు చేసి వారి కూడు, గూడు గొడ్డు-గోదసర్వస్వాన్నీ నాశనం చేయడం వారి స్త్రీల మానాభిమానాలను దోచుకోవడం- ఎన్నని వివరించగలం, ఏమని వర్ణించగలం ప్రజాస్వామ్య వ్యవస్థ కల్పించిన స్వేచ్ఛతో ఆ ప్రజాస్వామ్యం కళ్లనే పొడిచివేసే ఘాతుక చర్యలు, కీచక కళలు అనంఖ్యాకంగా, అపారంగా వెలిసివర్ధిల్లుతున్నాయి. ఎన్నికలు జరిగినప్పుడెల్లా ఓ కొత్త కీచక కళా రూపం ప్రభవిస్తూ చూసేవారికి, వినేవారికి ఆశ్చర్యాన్ని గొలుపుతున్నది. ప్రజాస్వామ్యం గూండాల, ముష్కరుల పాదాక్రాంతం అయిపోతున్న వైనం ఊడల మర్రిలా ఏనాటికానాడు పాతుకుపోతూ ఉన్నది.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు 1986 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో అధికార పక్షమైన తెలుగుదేశంతో బాటు బి.-జె.పి., కాంగ్రెస్ వంటి ఘనత వహించిన జాతీయ రాజకీయపక్షాలు, మజ్లిస్, ఇండిపెండెంట్లు రిగ్గింగుకు అంటే పైన చెప్పుకొన్న కీచక కళా ప్రదర్శనకు పాల్పడ్డారని, ఇందులో 'తెలుగుదేశం'దే పైచేయి అని జస్టిస్ కృష్ణారావు కమిషన్ వెల్లడిచేసింది. ఈ ఎన్నికలలో వోటును చెరబట్టే చేష్టలు హద్దులు మీరి సాగాయని కొండొక చోట ఎదిరిబూత్‌కానికి వోటు వేయవచ్చిన మహిళలపై హద్దు మీరే ప్రవర్తన కూడా చోటు చేసుకొన్నదని, ఇత్యాది ఆరోపణలు పెద్ద ఎత్తున వినవచ్చాయి. భారీస్థాయి రిగ్గింగ్ వార్త ఆనాటి పతాక శీర్షికలకు ఎక్కింది. ఈ ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కృష్ణారావు అధ్యక్షతలో దర్యాప్తు కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ కొంతకాలం క్రితమే నివేదిక సమర్పించింది. కాని, ప్రభుత్వం తనంతతానుగా దానిని బహిర్గతం చేయలేదు. ప్రతిపక్షం కోరగా స్పీకర్ ఆదేశం మేరకు నివేదికను గురువారంనాడు శాసనసభకు సమర్పించింది. ఆ విధంగా ఇదికూడా థక్కర్ నివేదిక మాదిరిగా 'అసూర్యంపశ్య'గా జనాంతికంగా ఉండే పరిస్థితి నుంచి తప్పించుకున్నది. ఇందుకు స్పీకర్ శ్రీ జి. నారాయణరావును అభినందించాలి.

ఈ నివేదిక ప్రకారం తెలుగుదేశం ప్రభుత్వం ఆనాటి ఎన్నికలకు తగిన బందోబస్తు చేయలేదని, చాలినంతమంది పోలీసు బలగాన్ని నియోగించలేదని, తెలుగుదేశం కార్య కర్తలు ఆరు పోలింగ్ కేంద్రాలలో రిగ్గింగ్‌కు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని, ఈ నిర్వాకంలో బి. జె. పి. ద్వితీయ స్థానం ఆక్రమించిందని కాంగ్రెస్, మజ్లిస్, ఇండిపెండెంట్లు కూడా యథాశక్తి రిగ్గింగ్‌కు తలపడ్డారని కమీషన్ వెల్లడి చేసింది. తెలుగుదేశం కార్యకర్తలు వోటర్లను భయభ్రాంతులను చేయడానికి బాంబులు ప్రయోగించారని, అశాంతిని సృష్టించారని కమీషన్ నివేదిక తెలుపుతున్నది.

రిగ్గింగ్, దౌర్జన్యకాండ, వోటుకాంత అపహరణ కొత్తగా వచ్చినవి కావని ముందే చెప్పుకొన్నాము. కాంగ్రెస్‌పార్టీ ఏలికలో గత నలభై ఏళ్లుగా ఈ కళ దినదినాభివృద్ధి చెందుతూ వచ్చిందన్నది వాస్తవం. అయితే కాంగ్రెస్ పార్టీ దుష్ట పాలనా విధులను గొంతు చించుకొని తూర్పారబట్టిన తెలుగుదేశం తనదాకా వచ్చేసరికి తానుకూడా ఈ కీచక వృత్తిలో ప్రజాస్వామ్యాన్ని చెరబట్టే నీచ ప్రవృత్తిలో కాంగ్రెస్‌కు ఏమాత్రం తీసిపోనని నిరూపించుకోవడమే విడ్డూరం. వాస్తవానికి అన్ని రంగాలలోనూ, అన్ని విధాలుగానూ తెలుగుదేశం పార్టీ, దాని నాయకత్వం కాంగ్రెస్ కంటే ఒకింత అధికంగానే భ్రష్టు పట్టిపోయింది. అడ్డదారులు తొక్కటంలో హస్త ముద్రాంకితుల కంటే అరు ఆకులు ఎక్కువే చదివామని సైకిల్ సారథులు చాటుకొన్నారు. కాంగ్రెస్ కావురుష పాలనకు విసిగిపోయి 'తెలుగుదేశం' పార్టీని నెత్తిన పెట్టుకొన్నందుకు తెలుగు ప్రజలకు మంచి శాస్తి జరిగింది.

కాంగ్రెస్‌ను పోనాడి అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే తెలుగుదేశం ప్రజాస్వామ్య విద్రోహానికి తలపడిందని 1986 నాటి రిగ్గింగ్ ఉదంతం రుజువు చేస్తున్నది. రిగ్గింగ్‌ను ఆపడానికి జస్టిస్ కృష్ణారావు సూచించిన పద్ధతులు దుర్భేద్యాలేమీ కావు. రాజకీయ నాయకులలో ఆత్మవిమర్శ చోటుచేసుకొని ప్రజాస్వామిక నడవడిక అలవడనంత కాలం ఈ కీచక కళ మూడు పువ్వులారుకాయలుగా వర్ధిల్లుతూనే వుంటుంది.

కరుణామయుని పునరుత్థానం

ఏడు మారు రెండువేల సంవత్సరాల క్రితం లోకుల పాపాలకు బలిదానంగా కరుణామయుడయిన యేసుక్రీస్తు జెరుసలేం పట్నం గొల్గొతా కొండపై సిలువపై మరణించాడని సమాధి చేసిన తర్వాత మళ్లీ ఆదివారం ఉదయమే బ్రతికిలేచాడని క్రైస్తవుల ప్రగాఢ నమ్మిక. ఈ ఆదివారంనే ఈస్టరు పండుగ ఆదివారంగా ఆచరిస్తారు. ఈరోజున తెల్లవారాక సామూహికంగా విజయగీతాలు పాడుకొంటూ నజీవ సూచకంగా సమాధులపై వెలిగించిన క్రొవ్వొత్తులు ఉంచుతారు. తిరిగి దేవాలయానికి చేరి ప్రార్థనలు సన్నుతి గీతాలు పాడుతారు. దేవాలయాన్ని, ఇండ్లను అలంకరించుకొంటారు. బంధువులకు, సన్నిహితులకు ఈస్టరు శుభాకాంక్షలు తెలుపుకొంటారు. యేసు నీతితో, ప్రేమతో లోకాన్ని మరణాన్ని, నమాధిని జయించాడని వారుకూడా అట్లే పాపాన్ని సైతాన్ని జయించాలని దానికి యేసు-బోధలు ఆదర్శ జీవితమే మార్గము అనే ప్రతిజ్ఞతో ఈ పండుగను వైభవంగా చేసుకొంటారు. దేవాలయానికి పండ్లు, పలహారాలు కృతజ్ఞతా కానుకలుగా అర్పిస్తారు. హృదయ కానుక ప్రధానం అని పదే పదే ప్రకటిస్తారు.

బైబిల్‌లోని మొదటి భాగం పాత నిబంధన, రెండవ భాగం కొత్త నిబంధన, కొత్త నిబంధన ప్రకారం క్రిస్టమస్ గుడ్‌ఫ్రైడే ఈస్టరు మూడు సమాన పండుగలయినా ఈస్టరు పండుగను ఒక ప్రత్యేకతగా దైవశక్తికి మించిన శక్తిలేదు అనే నమ్మికతో జరుపుకొంటారు.

యేసుక్రీస్తు గుడ్‌ఫ్రైడే రోజున సిలువ చావు పొందాడు. "అయ్యో! ఆ వంచకుడు (ఏసు) బ్రతికి ఉన్నపుడు మూడవ దినం ఆదివారం సమాధినుండి బ్రతికి లేస్తానన్నాడు. మాకు జ్ఞాపకమున్నది కాబట్టి ఆదివారం వరకు యేసు సమాధి భద్రము చేయు ఆజ్ఞాపించండి. వాని శిష్యులు వచ్చి ఎత్తుకొనిపోయి ఏసు మృతులలోనుండి లేచాడంటారు." అని ద్రోహులు గవర్నర్‌కు విన్నవించారు. అందుకు గవర్నరు "కావలివారు ఉన్నారుగదా మీరు వెళ్ళి చేతనైనంతమట్టుకు సమాధిని రక్షించండి" అని చెప్పాడు. వారు వెళ్ళి కావలి వారినికూడా ఉంచుకొని ఏసు సమాధిపై పెద్ద బండరాయి ఉంచి సీలువేస్తారు. ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి ఆ పెద్ద బండరాయి పొర్లించి దానిమీద కూర్చుంది. అపుడు మహాభూకంపము కలిగింది. ఆ దూత స్వరూపం మెరుపువలె ఉన్నది. అతని వస్త్రం హిమమంత తెల్లగా ఉంది. అతనికి భయపడుటవలన కావలివారు వణకి చచ్చినవారివలె ఉండిపోయారు. యేసుక్రీస్తు బ్రతికిలేచాడు.

మగ్దలేనే మరియయు యాకోబు తల్లియగు మరియయు సలోమే ఆదివారం సూర్యోదయాన్ని సుగంధద్రవ్యములు ఆయనకు పూయుటకు యేసు సమాధివద్దకు వచ్చారు. సమాధిపై రాయి పొర్లింపబడి ఉంది. యేసు లేడు. ఖాళీ సమాధి చూసారు. చింతిస్తున్నారు. దేవదూత ప్రత్యక్షమై సిలువ వేయబడిన ఏసును మీరు వెదకుచున్నారు. ఆయన చెప్పినట్లే బ్రతికి లేచాడు. ఇక్కడ లేడు అన్నాడు. ఆ స్త్రీలు భయంతో గొప్ప ఆనందంతో సమాధి యొద్దనుండి త్వరగా వెళ్ళి ఆ వర్తమానం ఏసు శిష్యులకు తెలుపుటకై ఆ జెరూసలేం పట్నంలోకి పరుగెత్తుచుండగా యేసువారిని ఎదుర్కొని మీకు శుభం అన్నాడు. ఆ స్త్రీలు ఆయనవద్దకు వచ్చి ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కగా యేసు "భయపడకండి మీరు పట్నంలోనికి వెళ్ళినా సహోదరులు శిష్యులు గలిలయ కొండకు వెళ్ళమనండి వారు అక్కడ నన్ను చూస్తారు"ని తెల్పమన్నాడు.

ఆ స్త్రీలు జెరూసలేం పట్నంలోనికి వెళ్ళుచుండగా సమాధి వద్ద కావలి వారిలో కొందరు జెరూసలేం పట్నంలోనికి వచ్చి జరిగిన సంగతులన్నిటిని ప్రధాన యాజకులలో చెప్పారు. కాబట్టి వారు పెద్దలతో కూడి వచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాల ద్రవ్యమిచ్చి "మేము నిద్రపోవుచుండగా ఆతని (ఏసు) శిష్యులు రాత్రివేళ ఏసును ఎత్తికొనిపోయారు. అని చెప్పండి." అని బోధించారు.

యేసు తమకు ఆ స్త్రీలతో కబురుచేసినట్టు ఏసు శిష్యులు గలిలయ కొండకు వెళ్ళారు. యేసు వారివద్దకు చేరి సమస్త భూజనులను నా భక్తులనుగా చేయండి. మనస్సు మంచితో ప్రేమతో నింపుకొని నేను మీకు ఏ సంగతులు ఆజ్ఞాపించానో వాటినన్నటిని ఆచరించండి.

-కొమ్మర ఆనందరాజు

చరిత్ర పుటలపై చెరగని ముద్రలు (2)

పేకమేడలైన ఆశాసౌధాలు

(గతసంచిక తరువాయి)

తరుణ స్వతంత్ర దేశాలు సామ్రాజ్య వాదాన్ని గట్టిగా వ్యతిరేకిస్తాయన్న ఆశాభావంతో ఆనాటి చైనా నాయకులు 'బాండుంగ్' (పంచశీల) సభకు మద్దతు ఇచ్చారు. ఈ సభలోని ఆలోచనలకు విస్తృతరూపమే అలీనోద్యమం. పంచశీల రాజకీయ పరమైనదికాగా, అలీనోద్యమం అన్నిరంగాలకు సంబంధించినది. దీనిలో రాజకీయ దృష్టికన్నా ఆర్థికదృష్టి పాలే ఎక్కువ.

'మావి పేదదేశాలు. అయినా స్వతంత్రంగా జీవించాలనుకుంటున్నాం.' మేము ఏ రాజ్య కూటంలోను చేరబోము. మేము సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని, అలాగే, కమ్యూనిజం వ్యాప్తిని వ్యతిరేకిస్తున్నాం. అయినప్పటికీ మాకు అన్ని విధాలా సహాయం కావాలి. మేము బాగు పడితేనే ప్రపంచానికి శాంతి', అని అలీనోద్యమంలో చేరిన దేశాలు చాటి చెప్పాయి.

అమెరికా నాయకత్వాన 'నాటో'కూటమి, రష్యా నాయకత్వాన 'వార్సా'కూటమి ఒకటి కొకటి పోటీపడుతున్న కాలంలో అలీనోద్యమం పుట్టింది. ఈ ఉద్యమం ప్రపంచ గమనాన్ని కొత్త మలుపు తిప్పింది.

ఈ పంచదార పూతగల చేదు మాత్రను ఆనాడు రష్యావారు మ్రింగకుండా వుంటే, ప్రపంచ చరిత్ర మరో విధంగా వుండేది. కాని, ఈ మాత్రను మ్రింగిన ఫలితంగా ఈనాడు రష్యా చరిత్రే మారిపోయింది. అన్ని దేశాల చరి-

వి. ఐ. లెనిన్

త్ర పుటలకు చెద పట్టింది. కోట్లాది ప్రజలు ఆకలి మంటలతో అలమటిస్తున్నారు. దోపిడీకి, దౌర్జన్యాలకు, హత్యాకాండకు గురి అవుతున్నారు. వర్తమాన ప్రపంచం అంతర్యుద్ధాలకు దారి తీస్తోంది.

అలీనోద్యమంలో క్రమంగా అనేక దేశాలు చేరాయి. ఇది ఐక్యరాజ్య సమితికి పోటీగా వుండే విస్తృతమైన అంతర్జాతీయ వేదికగా తయారైంది. ఈ 'అలీనం' అనబడే విధానం తరుణ స్వతంత్ర దేశాలలో అధికారంలోవున్న వర్గాలు బలపడ టానికి బాగా దోహదపడింది. ఈ దేశాలలోని ప్రభుత్వాలు 'ప్రజాస్వామ్యం' పేరుతో అమెరికా, బ్రిటన్‌వంటి దేశాల నుంచి, 'సోషలిజం' పేరుతో కమ్యూనిస్టు దేశాలనుంచి ఓ ప్రక్క సహాయం పొందుతూ, ఆ మేరకు బలపడుతూ, అదే సమయంలో తమ దేశంలోని వామపక్ష ఉద్యమాలను, చతుర్విధ ఉపాయాల ద్వారా అణచివేయడానికి సకల చర్యలూ తీసుకున్నాయి.

ఈ పరిణామం రష్యావారికి రుచించక పోయినా అమెరికా ఆధిపత్య ప్రతిఘటన, ఆత్మరక్షణ అనే ఆలోచనలు 'శ్రామికవర్గ అంతర్జాతీయత' అనే సూత్రాన్ని పూర్తిగా కప్పివేశాయి. అప్పటినుంచే రష్యన్ నాయకులు వర్గపోరాట పతాకానికి బదులు 'శాంతి పోరాట' బావుటాను చేతపట్టి దేశదేశాలు తిరగడం ప్రారంభించారు.

ఇక, పెద్ద పారిశ్రామిక దేశాలు బడుగుదేశాలలోని పరిణామాలపట్ల లోలోపల సంబరపడిపోతూ ఆయుధ సహాయం, ఆర్థిక సహాయం ఇవ్వాలన్నా, పెంచాలన్నా 'అలీన' విధానాన్ని విడిచి పెట్టాలని బెదరిస్తూ వచ్చాయి. ఓ ప్రక్క బెదరిస్తూనే, మరోప్రక్క బడుగు దేశాలను రుణగ్రస్త దేశాలుగా చేశాయి. అందుకే ఈ దేశాలలోని ప్రభుత్వాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి 'ఎమర్జన్సీ' 'మార్షల్‌లా' అనే కొరడాలతోను, తుపాకులతోను రాజ్యాలు ఏలుతున్నాయి. వర్గపోరాటాలు లుప్తమైపోగా వివిధ జాతులనుంచి, మతాలనుంచి వస్తున్న తిరుగుబాట్లను అణచివేయడంలో నిమగ్నమవుతున్నాయి.

మార్పులకు మరోకారణం చైనా వైఖరి అని చెప్పవచ్చు. చైనా, జనచైనాగా మారిన తర్వాత తనవనుకున్న భూభాగాలను పటిష్టం చేయదలుచుకుంది: మొదటి చర్యగా టిబెట్‌ను ఆక్రమించుకుంది. ఈ కారణంగా భారత్‌తో చైనాకు విభేదాలు ప్రారంభ మయ్యాయి. ఆ తర్వాత సోవియట్ యూనియన్ వైపు, భారత్ వైపు, నేపాల్, బర్మాలవైపు తన భూభాగాలు వున్నవని, వాటి విషయంలో చర్చలు జరిపి పరిష్కరించుకుందామని చైనా ప్రకటించింది. భారతదేశంతో జరిపిన చర్చలు విఫలమై యుద్ధం జరగడం, భారత్‌లోని ఈశాన్య ప్రాంతాన్ని ఆక్రమించుకొనడం జరిగింది. ఈ సందర్భంలో రష్యా, భారత్‌ను బలపరచడం అంతర్జాతీయ రాజకీయాలలో మరో మార్పునకు కారణమైంది. రష్యా, భారత దేశాన్ని, చైనా, పాకిస్తాన్‌ను బలపరచడం వల్ల కమ్యూనిస్టు రాజ్యాల విధానం ప్రముఖ చర్చనీయాంశమైంది. ఈ చర్చలు వామపక్ష ఉద్యమాలలో ఏలికలకు దారి తీశాయి, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి కేంద్రం మాస్కో అని కొందరు, పెకింగ్ అని కొందరు వాదించుకుంటూ విడిపోవడం జరిగింది.

రష్యా, చైనాలను తన ప్రధాన శత్రువులుగా అమెరికా భావించింది. అలాగే రష్యా, అమెరికాలను తన ప్రధాన శత్రువులుగా చైనా పరిగణించింది. మరో ప్రక్క అమెరికా, చైనాలను తన ప్రధాన శత్రువులుగా రష్యా పరిగణించింది. ఈ రీతిలో 1960 నుంచి సుమారు 20 సంవత్సరాలకు పైగానే అంతర్జాతీయ రాజకీయాలు మూడు ముఖ్య కేంద్రాలుగా చేసుకుని నడిచాయి. ఇవి వాషింగ్టన్, మాస్కో, పెకింగ్ (బీజింగ్)లు.

1960-80 మధ్య కాలంలో 'తృతీయ ప్రపంచం' అనబడుతున్న బడుగుదేశాలలోని పరిణామాలను కూడా పరిశీలించడం అవసరం. కొన్ని దేశాలలో మాత్రమే వామపక్ష ఉద్యమాలు బలంగా వుండేవి. అవి కూడా క్రమంగా రెండు దశాబ్దాల కాలంలో బలహీనమై నామమాత్రంగా మిగిలాయి. వర్గదృక్పథంగల సాయుధ పోరాటాలు అతి కొద్ది ప్రాంతాలలో (హిట్ అండ్ రన్) పరిమిత స్థాయిలోనే జరుగు తున్నాయి. వీటి ప్రభావం కూడా నామ మాత్రంగానే వుంటున్నదని చెప్పవచ్చు.

చైనా తర్వాత జనాభాలో పెద్దదైన భారతదేశం- అనగా పాలక వర్గాలు- నిర్వహించిన పాత్ర పేర్కొనదగినదే. రష్యా అండను పొంది, రాజకీయంగా ఈ పాలక వర్గాలు బలపడ్డాయి. ప్రణాళికాబద్ధ విధానమని, ప్రభుత్వరంగమని, ప్రజాస్వామ్య సోషలిజమని, భూసంస్కరణలని- ఇలా రకరకాల నినాదాల హోరుతో ప్రచారం సాగిస్తూ, మరో ప్రక్క పెట్టుబడి దారి వ్యవస్థను పటిష్టం చేశారు. నినాదాలన్నీ గాలిలో కలిసిపోగా, వాస్తవంలో మిగిలిన దేమిటి?- అప్పులు, ద్రవ్యోల్బణం, లోటు బడ్జెట్లు, అధిక ధరలు, నిరుద్యోగం, అష్టకష్టాలు, పెరుగుతున్న నేరాలు, హత్యలు, ఉగ్రవాద మారణహోమం, ఎన్ కౌంటర్ మరణాలు, అత్యా చారాలు, ఆత్మహత్యలు, ఆకలి చావులు.

దాదాపు ఇలాంటి పరిస్థితుల్లోనే బడుగుదేశాలు వున్నాయి. వీటికి ప్రవర్తమాన మనేది ఏకోశాన లేకపోయినా, వర్తమాన దేశాలన్న ముద్దు పేరుకూడా వుంది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా ఖండాలలోని మెజారిటీ దేశాల్ల పరిస్థితి ఇదేనని చెప్పుకోవచ్చు.

సుమారు అయిదేళ్ల క్రితం నుంచి మరో కొత్త మార్పు ప్రారంభమైంది. ఇది అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించినది. ఆసియాలో వున్న జపాన్, దక్షిణ కొరియాలు పాశ్చాత్య దేశాలను సవాలు చేయగల స్థితికి చేరాయి. పశ్చిమ ఐరోపాలోని దేశాలమధ్య వాణిజ్యానికి సంబంధించి తగవులు ఎక్కువయ్యాయి. బ్రిటన్, పశ్చిమ జర్మనీలకు లొత్తిగా పడటంలేదు. యుద్ధకూటాల నిబంధనలకు కట్టుబడి వుండటం పోయింది. రష్యా, చైనా సహా ప్రపంచంలో ఏ దేశంతో నైనాసరే వ్యాపారం చేసి లాభాలు గడించాలన్న ఆలోచనలో పడ్డాయి. రష్యా, చైనా సహా అన్ని సోషలిస్టు దేశాలు కూడా ఇదే ఆలోచనలో పడిపోయాయి.

ఆశయాలు, విలువలు, సిద్ధాంతాలు, లక్ష్యాలు ఏ గాలిలో ఎగిరి పోయాయో ఎవరికీ తెలియదు. వస్తూత్పత్తిలోను, ముఖ్యంగా ఆయుధోత్పత్తిలోను, ఎగుమతులలోను అందరూ పోటీపడి పోతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ల సంపాదనే ఈనాటి ప్రధాన సిద్ధాంతంగా తయారైంది. ఈ కారణంగానే వీలైన ప్రతిచోట ప్రాంతీయ యుద్ధాలు సృష్టించ బడుతున్నాయి. ఇప్పుడిక 'నాటో' లేదు- 'వార్సాకూటమీ లేదు', అంతా ఒకటే కూటమి. అవకాశవాద కూటమి. ఇదే ఈనాటి ప్రపంచం.

ఒకప్పుడు- శ్రామికవర్గ అంతర్జాతీయత సూత్రానికి- విలువ ఇచ్చినప్పుడు, ప్రపంచ ప్రజలకు మహర్దశ రానున్నదనుకున్నారు. కాని ఈ విలువైన సూత్రాన్ని గాలికి వదిలేసి నప్పటినుంచి మహర్దశకు బదులు దుర్దశ ప్రారంభమైంది.

కమ్యూనిజానికి వ్యతిరేకత, ప్రజాస్వామ్యానికి రక్షణ- అనే నినాదాల చాటున కొన్ని దేశాలు పెట్టుబడులను, ఆయుధాలను ఎగుమతి చేశాయి.

అలాగే- సామ్రాజ్యవాద వ్యతిరేకత, ప్రపంచశాంతి రక్షణ- అనే నినాదాల ముసుగులో మరికొన్ని దేశాలు తమ పెట్టుబడులను, ఆయుధాలను ఎగుమతి చేసాయి.

'శాంతి'కోసం ఏళ్ల తరబడి ఎక్కడో ఒకచోట



మహాత్మాగాంధి

యుద్ధాలు జరుగుతూనే వున్నాయి. 'నిరాయుధీకరణ'కోసం ఏళ్ల తరబడీ ఆయుధాలు తయారవుతూనే వున్నాయి.

ఒక ప్రక్క అత్యాధునికమైన ఆయుధాలు తయారుచేస్తూ, మరో ప్రక్క పనికిరాని, కాలం చెల్లిన ఆయుధాలను ధ్వంసం చేసి- నిరాయుధీకరణలో ప్రగతి సాధిస్తున్నామంటూ ప్రపంచాన్ని మోసగిస్తున్నారు.

ఈ పరిణామాలకు మూలకారణ మేమిటి?- 'నేషనలిజం'. ఉదారవాదుల వసుదైక కుటుంబం అనే సూత్రంలోగాని, అలాగే- వర్గ దృక్పథంగల వారి 'శ్రామికవర్గ అంతర్జాతీయత సూత్రంలోగాని, ఏ విధంగా ఆలోచించినా, ఈ 'జాతీయత' ఇమడలేదు. ఇతర దేశాల పాలనలో వలసలుగా వున్నప్పుడు జాతీయోద్యమాలు రావడం సహజం. జాతీయోద్యమాల దశదాటిన తర్వాత, సామాన్య ప్రజలను అన్ని విధాలుగాను దోపిడీ చేస్తున్న పాలక వర్గాలను ఓడించడానికి, తద్వారా మానవాళికి నిజమైనశాంతి, సౌఖ్యాలు కలిగించడానికి వర్గదృక్పథం గల ఉద్యమాలు అవసరమవుతాయి. అంటే శ్రామికవర్గ అంతర్జాతీయతకు ప్రాధాన్యత ఇవ్వడమన్నమాట. కాని, జరిగిన చరిత్ర ఇందుకు పూర్తి విరుద్ధంగా వుంది. అందువల్లనే ప్రస్తుత పరిణామాలు సంభవించాయి. దీని ఫలితంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల గమనం వెనుకకుజ వేసింది.'గతితార్కిక భౌతికవాదం- మతిమాలిన మాయాజాలం', అని ఓ తెలుగు కవి కొన్నేళ్ల క్రితం వ్రాశారు. అది ఆయన కోరిక కావచ్చు. కాని, మానవుడు ఆశాజీవి- తన విముక్తికి, ఉజ్వల భవిష్యత్తుకు మార్గాన్ని ఎంచుకోగల యుక్తి, పురోగమించగల శక్తి అతడికి వున్నాయనడంలో సందేహం లేదు.

-బోసుబాబు

కలుషితం కానీకండి. దేశంపార్టీ కొంత మేలు!

"అసెంబ్లీ రద్దుకైనా తావిస్తాం కానీ అసమ్మతికి చోటివ్వను" అని అనడం సి. ఎమ్. విశిష్ట వ్యక్తిత్వాన్ని చెపుతుంది. నిజంగా వీళ్ళకు పదవులే కావాలా?. పదవులు లేకుండా ప్రజాసేవ చేయలేరా? వర్గంగా వారా బలపడుతున్నవారిని బలహీనపరచే ఉమ్మడి శక్తిగా తెలుగుదేశం వాళ్ళందరూ ప్రతిఘటించాలి. కాంగ్రెస్ (ఐ) కన్నా అన్ని విషయాల్లో తెలుగుదేశం కాస్త అభివృద్ధిగా ఉన్నదని కాలమే నిరూపిస్తూ వున్నది.

జనం అవకాశవాదుల్ని గమనిస్తున్నారు. మంచో-చెడో తమకు నచ్చిన వాళ్ళనే వారే ఎంచుకుంటారు. కాంగ్రెస్ నిలువ-నీటి నాచు అయితే..తెలుగుదేశం ఇప్పుడిప్పుడే ఓ సరస్సు.. దీనిని కలుషితం కానీకండి. తెలుగువాళ్ళు అంటే పలుగావ్యవహరించబడే వాళ్ళు అయితే..భారతదేశ రాజకీయాలలో ఏ పాత్ర నిర్వహిస్తున్నా..అంతస్థాయిలో గుర్తింపు పొందినా తెలుగుదేశం "రాజకీయాల వల్లనే" "జియోపాలిటిక్స్" కు ఓ సజీవ ఉదాహరణ తెలుగుదేశం. పైవిధ్యం ఉంది. తప్పటడుగు ఉంది. సరిదిద్దుకోండి..

-మరో చార్లెస్, విజయవాడ-2.

రష్డీ మరణశిక్షను ప్రజలంతా ఖండించాలి

ఓ మతానికి అభ్యంతరమైన రాతలు ఏమైనా వుంటే నిజానికి గ్రంథాన్ని నిషేధించకుండానే ఆ సంబంధితమైన భాగాలు, వాక్యాలు తొలగించవచ్చు లేదా తప్పనిసరి అని భావిస్తే గ్రంథాన్నే నిషేధించవచ్చు. కాని రచయితనే ఉరి తీస్తామనడం, చంపిన వారికి బహుమతిని ప్రకటించడం అచ్చితంగా ఆయాతుల్లా ఖొమేనీకి చెల్లు!

ఇదే విషయమై యిరాన్ బ్రిటన్‌ల మధ్య దౌత్య సంబంధాలు తెగిపోవటం బ్రిటన్ ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించాలని యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటీని కోరడం శ్రీ రష్డీ తన రచనలవల్ల 'ఓ మతానికి కలిగిన మనస్థాపానికి క్షంతవ్యుడ్ని అని పశ్చాత్తాప పడినప్పటికీ ఖొమైనీ తన పట్టు విడవకుండా తన మతం వారిని రెచ్చగొట్టడం పర్యవసానంగా సదరు మతవాదులు మతాభిమానులు హింసలకు పాల్పడటం అభివృద్ధి నిరోధక అవాంఛనీయ మతోన్మాద ధోరణి అవుతుంది. ఇది గర్హనీయం! ఖండనీయం.

ప్రపంచం ఒకవైపు శాస్త్రపరంగా ఎంతో అభివృద్ధి చెందుతూ వుంటే మరొకవైపు ఆ శాస్త్రాభివృద్ధిని సామాజిక భద్రతను విచ్ఛిన్నంచేస్తూ మానవులు మృగాలుగాను, దానవులుగాను ప్రవర్తిస్తుంటే సభ్య సమాజం జన సామాన్యంతోపాటు చూస్తూ ఊరుకొంటుంటే యిక ఎక్కడి ప్రజాస్వామ్యం? ఎక్కడి ప్రగతి? ఎక్కడి సాంఘిక భద్రత?

ఈ ప్రపంచంలో కులంపేరిట, మతం పేరిట, ధనం పేరిట, కీర్తి పేరిట, అధికారం పేరిట, భాష పేరిట, ప్రాంతాల పేరిట, ఆఖరికి రంగు పేరిట కూడా దౌర్జన్యాలు, విధ్వంసాలు, పోరాటాలు జరుగుతున్నాయనే విషయం మనందరకు తెలిసిందే.

మత సహనం, మత సామరస్యం తెలియనివాళ్ళు మత్రమే మతం వంటి సంకుచిత ఉన్మాదాలకు లోనవుతారు. మతంకోసం ప్రాణాలర్పితచవచ్చు కాని ప్రాణాలు తీయరాదు. ఇదే ఏ మతానికైనా ప్రాథమిక సూత్రం.

ఇప్పటికైనా, మానవత్వంతో రష్డీని క్షమించి శ్రీ ఖొమైనీ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరుతూ, వీరి నిర్ణయమును సభ్య-సమాజం యావత్తూ ఖండించాలని కోరుతున్నాను.

-డి. పున్నంచంద్, బూర్గంపాడ్-507 114.

హోమియోపతి లేఖల్లో ఎన్నెన్నో తప్పులు!?

మన పత్రికలో హోమియోపతిపై ఉత్తరాలు వ్రాయువారు తప్పులు వ్రాయుచున్నారు. హోమియోపతిలో దాదాపు నాలుగువేల మందులున్నాయి. ఇవి చాలటంలేదని అంటున్నారు.. అన్ని మందుల అవసరం వైద్యం చేతకానివారికి మాత్రమే. ఈ విధానాన్ని కనిపెట్టిన హానిమన్ మహాశయుడు వంద మందులు లోపుతోనే అద్భుతాలు చేశారు. వృక్ష, జంతు. ఖనిజ సం.న పదార్థములతో అవసరమైన మందులన్నీ తయారుచేశారు. హోమియోపతి డిగ్రీ బున్నవారు ఎంతమంది తమ వైద్యశాలలో సర్జరీ విభాగం ఏర్పరచుకున్నారు? మార్చి 9వ తేదీ ప్రచురించబడిన ఒక లేఖలో "ఆర్గనాన్‌తో పాటు హోమియో ఫిలాసఫీ" అని రాశారు. ఆర్గనాన్‌నే హోమియో ఫిలాసఫీ అంటారని తెలియనివారి "మెడికోస్". మరో విచిత్రం ఏమిటంటే జియాలజీ కూడా హోమియోవైద్యులకు తెలియాలిట. జియాలజి అంటే భూగర్భశాస్త్రం అని అర్థం వీరికి తెలిసి వుండదు. యిహపోతే గొప్ప వైద్యునిని పేరు పొందిన వారు కూడా తమ పేరు పేపరులో పడటానికన్నట్లు ప్రకటనలు. జబ్బులతో ఉన్నవారికి చికిత్స చెప్పరు. కాని ఆ జబ్బులనే నిర్మూలించే ప్రయత్న

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్

203, అదిణోదయా అపార్ట్‌మెంట్స్, 3-6-200, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029

31 డిశంబర్ 1988తో అంతమైన ఆరు నెలలకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (అంచనా) (రూపాయలు లక్షలలో)

	31-12-88 తో అంతమైన ఆరు నెలలకు	31-12-87 తో అంతమైన యిదే ఆరు నెలలకు	30-6-88 తో అంతమైన గత అక్కౌంటింగ్ సంవత్సరం
వికర అమ్మకాలు	272.50	319.38	550.26
ఇతర ఆదాయం	–	9.75	9.75
మూడి వడుకు ఖర్చు	43.82	45.03	77.14
వేతనాలు	12.15	11.10	23.57
వడ్డీ	68.06	56.32	114.80
లాభం మొత్తం (+)/ నష్టం(–)	(–)19.89	(+)30.43	(+) 1.17
పన్నుకు కేటాయింపు	–	–	–
తరుగుదలకు కేటాయింపు	42.02	61.17	61.16*
నికర లాభం(+)/ నష్టం(–) (తరుగుదల మరియు పన్ను తర్వాత)	(–)61.91	(–)31.34	(–)59.99

* కంపెనీం చట్టం 1956కు గల షెడ్యూలు XIV నకు వర్తించే విధంగా తరుగుదల ఏర్పాటు చేయబడింది.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం. 2007/సెంట్రల్

ఈ దిగువ పనులకుగాను సర్వేంపేజీ పద్ధతిలో సీలుచేసిన టెండర్లు దిగువ సంతకందారుని కార్యాలయంనకు 12.4.1989 నాడు మ. 3.00 గం.ల వరకు చేరునట్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావత్తు సొమ్ము
1)	లాలాగూడా, రైల్వే డిగ్రీ కాలేజీలోని లెవెల్‌క్రాసింగ్ వద్ద 2 రూములు మరియొక రూము వసతికు సంబంధించి మిగిలిన పని.	2.23 లక్షలు	6,000/-
2)	సికింద్రాబాదు, లోయిగూడా వద్ద పది పనకల నద్దానేట్ల విశ్రాంతి గదికి సంబంధించిన మిగిలిన పని. (పైన తెలిపిన పని దీనికదే విడి పని)	1,69 లక్షలు	5,000/-

) టెండర్లు ఈ దిగువ సంతకందారుని కార్యాలయం నుండి రు. 32/- (ముప్పయి రెండు రూపాయలు)లు చెల్లించిపొందిన నగదు రసీదు దాఖలు పర్చి పొందిన నిర్ణీత ఫారములందే ఉండవలెను.

) పైన తెలిపిన మొత్తాలు డివిజనల్ ఇంజనీయర్(పే) హైదరాబాద్ డివిజన్, యస్.సి.ఆర్. సికింద్రాబాదు లేదా దక్షిణ మధ్య రైల్వేకి చెందిన ఏదేని స్టేషన్ మాస్టర్‌కుగాని చెల్లించవలెను. ఆ మీదట పొందిన నగదు రసీదును టెండరు ఫారం జారీకై పంపు అభ్యర్థనతో పరిపుకొనవలెను.

) టెండరు ఫారములు పోస్టు ద్వారా 5-4-89 వరకు పంపబడును. మరియు అటు పిమ్మట స్వయంగా 11.4.89 మ. 1.00 గం. వరకు ఇవ్వబడును.

) టెండరు ఫారములు స్వీకరణకై దిగువ సంతకందారుని కార్యాలయంలో ఉ. 10.00 గంటల నుండి మ. 3.00 గం.వరకు ఒక పెట్టె వుంచబడి ఆదేరోజు సా. 4.00 గం.లకు మూసివేయబడును.

) టెండర్లు 12.4.89 నాడు మ. 3.30 గం.లకు తెరువబడును. ఒక ఆ సమయంలో టెండరుదార్లు హాజరు కాగోరు పక్షంలో హాజరు కావచ్చును.

(సం) డివిజనల్ రైల్వే మేనేజర్ [వర్క్స్]
హైదరాబాద్ డివిజన్, సికింద్రాబాద్

UB 823/88.89

తెలుగు విశ్వవిద్యాలయం,

కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్.

చిట్ టెండర్ నోటీస్

నం. 4/88-89 తేది : 16-3-89

ఈ క్రింద నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు గుత్త పద్ధతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంజనీరింగు విభాగములో రిజిష్ట్రారు నాబడిన మొదటి మరియు రెండవ తరగతి కాంట్రాక్టర్ల నుండి 26-4-89 మధ్యాహ్నము గం. 3-00ల వరకు, రిజిష్ట్రారు, తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారి కార్యాలయములో స్వీకరిస్తారు. అదే రోజు మధ్యాహ్నము గం. 3-30 వి.లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడతాయి.

గుత్తదార్లు టెండరు పుస్తకములు కొనుక్కు పెట్టుకొన్న దరఖాస్తులో వారి యొక్క నమోదు-పత్రము, తత్సంబంధమైన పని యందు వారికి గల అనుభవం. ప్రజ్ఞలను తెలిపే దృవీకరణ పత్రాలు కూడా జత పరచాలి. అదుకు భిన్నంగా యిచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయి. ప్రథమ రావత్తు సొమ్ములేని టెండర్లు తిరస్కరింపబడతాయి.

టెండరు పుస్తకాల కోసం దరఖాస్తు పారంలో రిజిష్ట్రారు. తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారి పేర్న కట్టిన డిమాండు డ్రాఫ్టు జత పరిచి, రిజిష్ట్రారుకు 17-4-89 సాయంత్రం 5-00 గం.ల లోగా అందేటట్లు పంపాల్సి ఉంటుంది.

టెండరు పుస్తకాలు 20-4-89 నుండి కార్యాలయం పనిచేసే సమయంలో మాత్రమే ఇవ్వబడతాయి.

ప్రథమ ధరావత్తు సొమ్ము ఏ జాతీయ బ్యాంకులోనైనా రిజిష్ట్రారు, తెలుగు విశ్వవిద్యాలయం వారి పేరున హైదరాబాదు బ్రాంచిలో చెల్లింపబడేట్లు క్రాసు చేయబడిన డిమాండు డ్రాఫ్టు కట్టి టెండరు పుస్తకానికి తప్పనిసరి. టెండరు పుస్తకాలు టపా ద్వారా పంపబడవు.

నం.	పని యొక్క వివరణ	ఎవరికొతకు జమకట్టవలసినది	టెండరు పుస్తకం ఖరీదు	ధరావత్తు సొమ్ము	పని కాలము	టెండరు పని పట్టుటకు గలతరగతి
)	నిన్నాయ భవనం మొదటి అంతస్తు పై రెండవ అంతస్తు నిర్మాణం, బోమ్మూరు, రాజమండ్రి.	రిజిష్ట్రారు. తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్	రు. 120.00 రు. 120.00 రు. 127.00	1) టెండరు పుస్తకంలో రూ. 14,250 2) అగ్రిమెంట్ సమయంలో రూ. 9,500	శ్రీ మొదటి మరియు రెండవ తరగతి కాంట్రాక్టర్లు

[సం] ఎన్ శివరామమూర్తి
కులసచివులు,
తెలుగు విశ్వవిద్యాలయం,
హైదరాబాద్.

గమనిక: టెండర్లలో ఏ ఒక్కటిగాని లేదా అన్నీ గాని తగిన కారణము చూపకనే తిరస్కరించడానికి కులసచివులకు అధికారాలు ఉన్నాయి. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

ఎస్.ఎస్.సి. లెక్కల పేపర్లో అవకతవకలు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25:

పన్నా రాష్ట్రీ విద్యాధాన పనిచేసు ముగ్గురు పంపిణులు అమె అవకతవకలు అన్నట్లుగా వుందని వి. జె. పి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుధాకరరావు శుక్రవారంనాటి పత్రికా ప్రకటనలో పేర్కొన్నాడు.

పరీక్షలనిర్వాహణలో అవినీతిలుశక్తి వంచన లేకుండా తన నిర్లక్ష్యానికి ఎంతోమంది విద్యార్థులు బలిపశువులుగా చేస్తున్నారని ఆయన విమర్శించారు.

మొన్న జరిగిన పదవ తరగతి పరీక్షలలో లెక్కలు పరీక్ష పత్రంలోని ఒక నెక్షనులో 10 ప్రశ్నలు యిచ్చి 5 ప్రశ్నలకు జవాబు రాయండని చెప్పడం. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు చొ॥ 12 మార్కులు అని ఉండటం అర్థరహితంగా వుందని ఆయన పేర్కొన్నాడు.

కాని ప్రశ్నా పత్రంలో 5 ప్రశ్నలకు జవాబు రాయండని రాసి, 12 మార్కులని ఉండటవల్ల అక్షలాది మంది పదవ తరగతి విద్యార్థులు 5 ప్రశ్నలకే జవాబులు రాశారని, వారందరికి 2 మార్కులు చొప్పున నష్టం రానున్నదని అయన అన్నాడు.

అయితే ఇది అచ్చు తప్పలేక అధికార్ల సహజ నిర్లక్ష్యమా అని శ్రీశర్మ ప్రశ్నించాడు.

అందుకు నేపథ్యంగా పరీక్షరాసిన పదవ తరగతి విద్యార్థులందరికి బోనస్ మార్కులు కల్పాలని శ్రీ శర్మ డిమాండు చేశాడు.

పాణి గ్రహణం

దేశ విదేశీయులకు తగిన వధూవరులను సత్వరం సమకూర్చుటకు సంప్రదించండి. డా॥ దేవా, దోర్ నెం. 2.1.91, రత్నాటాకీస్ వద్ద, తెనాలి.

లాటరీ

అన్ని రాష్ట్రాల లాటరీ టిక్కట్లు పోస్టు ద్వారా పంపబడును. అనకి గలవారు రిజిష్టర్ పోస్టు వార్షికి పెట్టి M.O పంపాలి, శ్రీ బాలాజీ లాటరీ ఏజన్సీ, కామాక్షీ పాల్యా, బెంగళూరు-560

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

మైలారం ప్రాజెక్టు సైటు వద్ద పెరేడ్ స్థలము మరియు అట స్థలములు ఏర్పాటుకు గాను కమాండర్ వర్క్స్ ఇంజనీర్ (పి) ఎద్దుమైలారం వారిచే 29.3.89 నాటికి ధరావత్తులు కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 5.80 లక్షలు. ధరావత్తు సొమ్ము రు. 8700/- ఇతర వివరాలకై 15 మార్చి 1989నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడగలరు.

davp 683(2558)88

సి.పి.డబ్ల్యు.డి. విశాఖపట్నం

విశాఖపట్నం, విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు టౌన్‌షిప్ వద్ద లోవలివిద్యుచ్ఛక్తి విగినులు మరియు 3 బ్లాకులు లోని 72 నం.లు 'సి' టైప్ బ్రహ్మాదుల వసతులకు ప్యాన్లు ఏర్పాటుకు గాను అనుమతించబడిన మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు(ఇ) విశాఖపట్నం సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సెంట్రల్ సిద్ధబ్ల్యుడి, విశాఖపట్నం వారిచే 10.4.1989 మ.3.00 గం. వరకు అందుకోబడి ఆదేరోజు 3.30గం॥కు తెరువబడును అంచనా విలువ రు. 4,69,325/- ధరావత్తు సొమ్ము రు. 10,000/- నిబంధనలు మరియు టెండరు పారములను ఈ కార్యాలయం నుండి రు. 100/- అమ్మకం పన్ను (తిరిగి యివ్వబడదు) చెల్లించి ఇంజినీర్ ఇన్ కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ దాఖలు పరిచి 8.4.1989 నాడు సా.4.00 గంటలకు పొందవచ్చును.

davp 635 (1894) 88

టెలికమ్యూనికేషన్స్

హైదరాబాద్

ముసాయిదా టెండరు నోటీసు

వాటర్ ప్రూఫ్ కోట్లు (Water proof coats) సరఫరా కొరకై భారత రాష్ట్రపతి తరఫున సీలుచేసిన టెండర్లు డిప్యూటి జనరల్ మేనేజర్ టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, హైదరాబాద్-1 వారిచే కోరబడుచున్నవి. టెండరుపారములు మరియు ఇతర స్పెసిఫికేషన్ వివరాలను అసిస్టెంట్ డైరెక్టర్ (జనరల్) వారి కార్యాలయం నుండి స్వయంగా పొందవచ్చును. టెండర్లను తగిన విధంగా సీలువేసిదిగువ సంతకందారుని కార్యాలయంలో 7-4-89నాడు మ. 2-00 గంటల లోపుగా దాఖలు పరచవలసియుండును. టెండరు అదే రోజు మ. 3-30 గం.కు తెరువబడును. ప్రతి టెండరులో పాటు రు. 1.000/- (ఒక వేయి రూపాయలు మాత్రమే)లను అక్కౌంట్స్ ఆఫీసర్ (వైనాన్స్), టీవీ జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, టెలికమ్యూనికేషన్లు, హైదరాబాదుచే జారీ చేయబడిన ధరావత్తు సొమ్ము రసీదు లేదా అక్కౌంట్స్ ఆఫీసర్(వైనాన్స్) టీవీ జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, టెలికమ్యూనికేషన్లు, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, హైదరాబాద్ వారి పైన ఏదేని ఒక జాతీయ బ్యాంకులో తీసిన క్రాస్‌చేసిన డిమాండ్ డ్రాఫ్టును గాని జత పరచవలసియుండును. లేని పక్షంలో టెండరు పూర్తిగా తిరస్కరింపబడును. ఈ దిగువ సంతకందారు ఏ కారణం తెలియజేయనవసరం లేకుండా ఏ ఒక్క టెండరు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సర్వహక్కులు కలిగియున్నాడు.

[సం] టి. బాలకృష్ణ
డిప్యూటి జనరల్ మేనేజర్
o/o టీవీ జనరల్ మేనేజర్
టెలికమ్యూనికేషన్స్,
ఆంధ్రప్రదేశ్ సర్కిల్
హైదరాబాద్-500001.

గొరిగూడలోని గుడ్డగ్రంథ సాహెబ్‌లో కీర్తనలు చేస్తున్న ప్రొఫెసర్ దర్శన్‌సింగ్ రాగి

విదేశీవనితలతో టి. వి. ప్రకటనలు నిషేధం

కౌలాలంపూర్, మార్చి 25:

తమ దేశ సంస్కృతికి భిన్నంగా ఉండే వ్యాపారప్రకటనలను నిషేధించాలను మలేషియా సమాచార మంత్రి శ్రీ మొహమ్మద్ రహమత్ ప్రకటించాడు మోడల్స్‌లో విదేశీ సుందరీమణులతో తీసిన టి.వి. ప్రకటనలను రద్దు చేయాలని అయన ఆదేశించాడు.

జూలై ఒకటికల్లా విదేశాల గొప్పతనం గురించి దాదే ప్రకటనలు రేడియోలో ప్రసారం చేయరాదని అంటూ, మలేషియా జాతీయ వ్యక్తిత్వానికి అవి భంగం కలిగిస్తున్నాయని శ్రీ రహమత్ అభిప్రాయపడ్డాడు. మలేషియా పౌరులకు, చైనా పౌరులకు, భారతీయులకు, విదేశీయతఉట్టిపడే ముఖ కవళికలుఉండవని అయన అన్నాడు.

మలేషియా ప్రజలకు వ్యాపార ప్రకటనలకు వాడే విదేశీయులకు ఎటువంటి సంబంధం లేదని శ్రీ రహమత్ అసోసియేటెడ్ ప్రెస్‌కి తెలిపాడు. ఇక్కడ ఉన్న వారిలో 17 మిలియన్ల మంది మలేషియన్లు. మిగతా చాటువైనీయులు, భారతీయులు, ఇస్లాం రాష్ట్రీ మతంగా ఉంది.

అయితే వీరికి నచ్చే విధంగా ప్రకటనలు లేవని మంత్రి అన్నాడు.

మత పరమైన ప్రచారాలపై కూడా శ్రీ రహమత్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు యీనెల 17న ఒక ప్రకటన కూడా చేసాడు. 1980లో ఇక్కడ మద్యం విషయంలో వచ్చే వ్యాపార ప్రకటనలుటి.వి. రేడియోలలో నిషేధించారు.అదేవిధంగాముద్రిత ప్రకటనలలో మద్యపాన ప్రకటనలో మలేషియా నటుల చిత్రాలను వాడరాదని ప్రకటించారు. పందిమాంసం విషయంలో వచ్చే రేడియో ప్రకటనలనుగూడా రద్దుచేశాడు. మతపరమైన విషయాలలో ముందు జాగ్రత్తగా వ్యాపారులు "హలాల్" పత్రాన్ని ప్రభుత్వంనుంచి పొందుతారు. ఇస్లామేతర ప్రచారమే వారి వస్తువులు తయారు చేయబడ్డాయని ప్రభుత్వంతెలుపుతూ ఒక పత్రాన్ని జారీ చేస్తుంది.

1982 పొగాకు వార్తాప్రకటనలను రేడియో, టి.వి. నుండి తొలగించారు. సిగరెట్ల ప్రతి డబ్బాపైన "పొగ త్రాగుట హానికరం" అనే ప్రకటన ముద్రించి ఉంటుంది. 1983లో అమ్మాయిలను స్నానం దుస్తుల్లో చూపటం నిషేధించారు.

శానిటరీ నాపికిన్స్ ప్రకటనలను రాత్రి పది తరవాతగానీ ప్రచారం చేయకూడదు. పవకగది, స్నానాల గది సీనులు కూడా రద్దు చేశారు. బాహు మూలంను టి.వి.లో చూపకూడదు. దీని తరవాత అమ్మాయిలు పాడర్‌ను బుడ్డాపై చల్లుటనే ప్రకటనలు ప్రారంభమయ్యాయి. పరిమళాలను గాలిలోకి చల్లటం మొదలైంది.

ప్రతి ప్రకటన దేశ సంస్కృతికి విరుద్ధంగా ఉండరాదనేది శ్రీరహమత్ అభిమతం.

మెడికల్ ఎస్పీ బదిలీ మూడవసారి రద్దు

సంగారెడ్డి, మార్చి 25 :

మెడిక్ ఎస్పీ శ్రీ వి. వెంకయ్యను హైదరాబాద్ సి.ఐ.డి శాఖకుబదిలీచేస్తూ అయన స్థానంలో వరంగల్లు అదనపు ఎస్పీ శ్రీ భూపతిరాజును నియమిస్తూ ఇటీవల ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు రద్దయినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. శ్రీ వెంకయ్యను బదిలీచేయడం, ఆ ఉత్తర్వులు రద్దు కావడం ఇది మూడవసారి.శ్రీవెంకయ్య త్వరలో డి. ఐ. జి. గా ప్రమోషన్‌పై బదిలీ అవుతారని, అంతవరకు ఆయన మెడిక్ ఎస్పీగా కొనసాగుతారని వరిశీలకులు భావిస్తున్నారు. (న.వా)

దినఫలం

26-3-89 ఆదివారం

గంటల పంచాంగం

శ్రీ విభవ నామ సం. ఫాల్గున మాసం బ. చవితి.

1989వ సం. మార్చి 26, ఆదివారం బ.చవితి : రా. 12-48, విశాఖ: 24-00, వర్జ్యం.: ఉ. వ.10-19 మొదలు 12-05 వరకు.

1989వ సం. మార్చి 27, సోమవారం బ. పంచమి: రా. 2-22, విశాఖ.: ఉ. 6-35, వర్జ్యం.: ప. 10-55 మొదలు 12-39 వరకు

మేషం: ధన లోపంలేదు. వృత్తిలోపంలేదు. వ్యాపార వస్తు సేకరణకై దూర భారాలకు ప్రయాణించనున్నారు. సుఖశాంతులున్నాయి. శుభవార్తా శ్రవణం, గమనించాలి.

వృషభం: ధనవంతుల మూలాన నష్టపోయమున్నది. సభామర్యాదయున్నది. వ్యాపారాన బంధు నష్టం లభ్యం కావచ్చు. గమనించాలి.

మిధునం: ధనాగమనానికి లోటులేదు. బంధువులతోనో, పరాయివారితోనో, తగాదాలు రావచ్చు. గొడవపడటం తగదని మీరే గ్రహిస్తారు.

కర్కాటకం: ధనలోపం లేదు. వ్యాపారమందు అనుకూలతయున్నది.క్రయవిక్రయానుకూలత యున్నది. అందు నిమిత్తమే ప్రయాణించవలసి రావచ్చు.

సింహం: ధనలోపం ఏర్పడవచ్చు. అప్పుగాయిచ్చిన పైకం రాకపోవచ్చు. స్థితియందు వెంపు చేకూరవచ్చు. శ్రమ మూలంగా ఆనందమున్నది.

కన్య: దూరప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యమున్నది. ఒకవేళ అది రాజకీయ రంగాన కావచ్చు. వ్యాపార రంగం కావచ్చు. సభా గౌరవమున్నది.

తుల : ఒకానొక వ్యవహారాన మీరు సత్యనందులనే గౌరవం తెచ్చుకొంటారు. విద్యార్థులకు అనుకూలదినం. సభాగౌరవమున్నది.

వృశ్చికం: బంధువులో, మిత్రులో యింటికిరానున్నారు. నికరంగా లభ్యమయ్యే ఆదాయంలో లోపంలేదు. చిత్తశుద్ధితో మీరు గావించిన పనులు లాభదాయకాలు.

ధనుస్సు: ఆదాయమున్నది. అన్ని రంగాలలో అభివృద్ధియున్నది. సుఖశాంతులున్నాయి. వ్యాపారమందు వృద్ధియున్నది. సభా గౌరవమున్నది.

మకరం: విద్యారంగాన మేలున్నవారికి, ఆటపాటలందు ప్రావీణ్యమున్నవారికి సర్వానుకూల దినం.రాజకీయాలందు మేలైన దినమే.

కుంభం: సభాగౌరవం, వృత్తియందు అనుకూలం, సుఖశాంతులు, ఆనందం, వృత్తియందు అనుకూలం, ఒకటేమిటి? ఏదైనా మేలే. రాజకీయంగా మాత్రం మేలుగాదు.

మీనం: సభా గౌరవమున్నది. ఉత్తముల స్నేహమున్నది. రాజకీయాలందు అనుకూలత యున్నది. కాని వర్గము ఉన్నది. జాగ్రత్త!

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

పోలీసుస్టేషన్‌పై నక్సలైట్ల దాడి

మహబూబ్‌నగర్, మార్చి 25:

మహబూబ్‌నగర్ జిల్లా కోడేడు మండలం పోలీసుస్టేషన్‌పై గురువారం రాత్రి 11గంటలకు నక్సలైట్లు బాంబులతో దాడి చేయగా పోలీస్ ఇన్స్పెక్టర్ ఒక కానిస్టేబుల్ గాయపడ్డారు.

గురువారం రాత్రి నక్సలైట్లు పారాయిదర తగ్గించాలని హెచ్చరికలు చేస్తూ పారాయి దిపోపై దాడి చేసి రు.5వేలు విలువగలపారాయి పాకెట్లను కాల్చి వేసి, ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.

ఈ సంగతి తెలిసిన వెంటనే పోలీస్ ఇన్స్పెక్టర్, ఒక కానిస్టేబుల్ ఆ స్థలానికి వెళ్ళారు. పోలీసులు వస్తున్న సంగతిని గమనించిన నక్సలైట్లు బాంబులతో వారిపై దాడి చేశారు. పోలీస్ ఇన్స్పెక్టర్ గారిలోకి కాల్పులు జరిపారు. నక్సలైట్లు చెట్ల చెదురై పారిపోయారు.

అటు పిమ్మట తమ అనుచరులు తప్పిపోవటంతో పోలీసులు తీసుకెళ్ళారని భావించిన నక్సలైట్లు ఆ స్టేషన్‌పై పథకం ప్రకారం దాడిచేశారు.

దాడి సమయంలో ఆ స్టేషన్‌లో వున్న పోలీసులుతీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో పోలీసుల దగ్గర ఆయుధాలు లేకపోవడంవల్ల నక్సలైట్లు ఒక కానిస్టేబుల్‌ను కిడ్నాప్‌చేసి తీసుకెళ్ళి శుక్రవారం ఉదయం వదిలిపెట్టారు

మహబూబ్‌నగర్ యస్.పి శుక్రవారం మధ్యాహ్నం ఆ స్థలానికి చేరుకున్నాడు.

1989
THE PATRIKA YEAR BOOK

... IS NOT JUST ANOTHER REFERENCE BOOK

It is of course entirely different with full of facts & figures.

✱ Important and up-to-date information about the nations of the world

- Populations
- Natural Resources
- Industrial Production
- Per Capita Income
- People
- Culture & Brief History
- National Flags & Maps In Multi Colour

All this information makes it a useful handy encyclopaedia.

✱ It's also a Students Guide and gives much more information in the form of concised essays on ...

— Economics	— Pollution
— History	— Nobel Prizes
— Geography	— Labour & Industrial Law
— Political Science	— Rural Development
— Chemistry	— Wild Life
— Physics	— The Common Wealth
— Botany	
— Forestry	— U.N.O
— Zoology	— Sports & Games
— Computers	— General Knowledge

A large Question Bank provided in the book is highly useful for the candidates preparing for examinations — I.A.S. Preliminary, Bank Services, Service Commissions etc.

This is not all!

— Current affairs, Latest events, Brief Who's who and of course valuable information about our own country are also included.

— THE PATRIKA YEAR BOOK is intended to serve as a reference book for students, teachers, journalists and others who may wish to consult a book of this type.

This is moderately priced at Rs. 25/-

All you have to do is to fill up the coupon given below and send it with your remittance.

I want the 1989 Patrika Year book of Facts & Figures.
Send me _____ copies @ Rs. _____ each.
I enclose DD/IPO/M.O receipt for Rs. _____
Name: _____
Address: _____
Send this coupon to: The Andhra Patrika, Gandhinagar, VIJAYAWADA-520 003.

RUSH YOUR ORDER NOW!

గుంటూరులో క్రీడానందం

క్రీడాకారుల కలకు గ్రీన్ సిగ్నల్ 'జ్యోతి'

శుక్రవారం గుంటూరులో ప్రారంభమైన అంతర్రాష్ట్ర జాతీయ 'అథ్లెటిక్స్' పోటీలకు స్వాగతం పలుకుతున్న ఆంధ్ర సాంస్కృతిక బృందం. 'జ్యోతి' విహారం.



అంతర్రాష్ట్రీయ క్రీడలపోటీ చిహ్నం 'లేడి'

అంతర్రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్ప్రారంభం

గుంటూరు, మార్చి 25 (పత్రికా వార్త): అథ్లెటిక్స్ పోటీల కోసం పలురాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు గురువారం సాయంత్రం షికారుగా వీధుల్లో తిరిగారు. మున్సిపల్ కార్యాలయం ఎదుటగానున్న మున్సిపల్ గాంధీపార్కులోకి నేల తీర్చుకొనేందుకు ప్రవేశించారు. అక్కడి కూర్చోవడానికి కనీసం బెంచీలు లేక పోవడం, పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉండటంతో గోడకు ఆనిన బంతివలె వెంటనే పార్కునుండి వెనక్కి వచ్చారు. పార్కు పరిస్థితి చూసి నవ్వుకోటం తప్ప ఏంచేయలేదు.

ఫోటోలు
అహో బలరామ
కొల్లూరి వెంకట్



ప్రారంభ 'ఉత్సవం'లో బీహార్ బృందం

'షార్ట్‌పుట్'లో ఫస్టొచ్చిన 'నిసాన్' (మహారాష్ట్ర)

'వాయువేగం'తో పరుగుల 'లేడి' పి.టి. ఉష.

'రన్‌రంగా'నికి సిద్ధమౌతున్న పరుగులరాణి
పి. టి. ఉష.



క్రీడాకారుల నుంచి వందనాలు స్వీకరిస్తున్న రాష్ట్ర క్రీడా శాఖామంత్రి శ్రీ కె.వివేకానంద

వ్యర్థవిషపదార్థాలఎగుమతితగ్గింపు

బాసెల్ (స్విట్జర్లాండ్). మార్చి 25:

వ్యర్థ విష పదార్థాల ఎగుమతులని తగ్గించే ఒక ఒప్పందాన్ని 117 దేశాలలో కూడిన సమావేశం ఏక గ్రీవంగా అంగీకరించింది.

ఐక్యరాజ్య సమితి పర్యావరణ కార్యక్రమం ఆధ్వర్యంలో తయారు చేసిన ఈ ఒప్పందాన్ని అమలు చేయటానికి ఆరునెలల నుంచి ఒక సంవత్సరం కాలం అవుతుందని అధికారులు తెలియజేశారు.

మూడు రోజులపాటు జరిగిన ఈ సమావేశంలో ఆఫ్రికన్ దేశాల సూచనలకు కొన్నింటి పారిశ్రామిక దేశాలు వ్యతిరేకించాయి. వ్యర్థ విష పదార్థాలవల్ల కలిగే నష్టానికి ఎగుమతి చేసే దేశాలే బాధ్యత వహించాలన్నది వాటి సూచనలలో ఒకటి.

పెద్ద పారిశ్రామిక దేశాలు ఏటా 250 నుంచి 500 మిలియన్ టన్నుల వ్యర్థ విష పదార్థాలని ఎగుమతి చేస్తున్నాయి. ఈ ఎగుమతిని పూర్తిగా నిషేధించాలని, ఆఫ్రికా దేశాలు, 'గ్రీన్ పీస్' వంటి పర్యావరణ సంస్థలు కోరాయి. ఈ వనికి రాని విష పదార్థాలని అభివృద్ధి చెందిన దేశాలే విడ్చూలించే పనులు చేపట్టాలని కోరుతున్నాయి.

పెద్ద పెద్ద సంస్థలు వ్యర్థ విషపదార్థాలని అభివృద్ధి చెందుతున్న దేశాలైన బ్రెజిల్ మెక్సికో వంటి దేశాలకి ఎగుమతి చేస్తున్నట్టు గ్రీన్ పీస్ ఆరోపించింది. ప్రస్తుతం కుదిరిన ఒప్పందం వల్ల ఏమి లాభంలేదని గ్రీన్ పీస్ అంది.

34దేశాలు సంతకాలు చేసిన ఈ ఒప్పందం ప్రకారం, అణుపత్రాలు, ప్లాస్టిక్స్, పెయింట్స్, లెడ్, ఆస్బెస్టాస్ మొదలైన వాటి నుంచి విడుదలయ్యే విషపదార్థాల ఎగుమతిని తగ్గిస్తారు. వ్యర్థవిషపదార్థాల ఎగుమతిని నిరోధించటానికి అంతర్జాతీయ సెక్రటేరియట్‌ను కూడా ఈ ఒప్పందంలో ఉంది.

నారాయణపేటలో ఉచిత నేత్ర చికిత్స

హైదరాబాద్, మార్చి 25:

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో ఏప్రిల్ 2,3 తేదీలో హైదరాబాద్ సరోజినీదేవి కంటాసుపత్రి ఉచిత నేత్ర చికిత్సలు అందుపుతుంది. నారాయణపేట లయన్స్‌క్లబ్ పేషెంట్లకు ఉచిత గ్రామవాసాలు కల్పిస్తారు. కళ్లద్దాలు ప్రదానం ఇస్తుంది.

ఋణాల పంపిణీ

వరంగల్, మార్చి 25:

వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం క్రింద జిల్లాలోని 10,836మన్నుసందిసన్నకారురైతులకు రూ. 326 లక్షల మేరకు ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఫిడ్రవరిమాసాంతం వరకు పరపతి సౌకర్యాన్నికల్పించిందని జిల్లాకలెక్టర్ తెలియజేశారు. శ్రీ ఎ.వెంగన్న ఈ నెల 8వ తేదీన ధర్మాసాగర్ గ్రామంలో 189 బలహీనవర్గాల కుటుంబాలకు రూ.7.49 లక్షల మేరకు ప్రాధాన్యతా ఋణాలను పంపిణీ చేస్తూ అయన ఈ విషయం చెప్పారు. ఈ ఋణాలను సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం, షెడ్యూల్డుకులాల కార్యాచరణ ప్రణాళిక, వెనుకబడిన తరగతుల కార్యాచరణ ప్రణాళికల క్రింద మంజూరు చేశారు. ఋణాలు పొందినవారు ఆ సొమ్మును తమ సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచుకోవడానికి ఉపయోగించుకోవాలని కలెక్టర్ సలహా యిచ్చారు.

శాసనసభ్యుడు శ్రీ రాజయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ కె.డి.ఆర్. జయకుమార్, దర్శాసాగర్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు, శ్రీ డి.వీరభద్రయ్య, లీడ్ బ్యాంక్ అధికారి శ్రీ సత్యనారాయణ కూడా సమావేశంలో ప్రసంగించారు.

కండక్టర్ నిజాయితి

కామారెడ్డి, మార్చి 25:

కామారెడ్డి డెపోకు ఎక్స్ప్రెస్ బస్సులో అపరేటర్ ఎం. పురుషోత్తం యిటీవల ఇక్కడ వరంగల్ డిపో బస్సు ఎక్కి హన్మకొండ వెళ్ళారు. 4 తులాల బంగారం ఉన్న తేత సంచిని బస్సులో మరచిపోయి దిగేశారు. కండక్టర్ టి.హన్మంతుల్లు ఆ సంచిని అందులోవున్న వంగరాన్ని అడ్రస్ చూసి పురుషోత్తంకు తిరిగి భద్రంగా అప్పగించారు.

జనతాపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీరామ కృష్ణహెగ్డే నగరానికి వచ్చినప్పుడు అయన సమక్షంలో జనతాపార్టీ రాష్ట్రనాయకులు శ్రీ జైపాల్ రెడ్డి, శ్రీ సి.రాజసింహారెడ్డి, శ్రీ నర్సిరెడ్డి.

ఆర్.టి.సి యూనియన్ నాయకుని ప్రకటన ఖండన

హైదరాబాద్, మార్చి 25:

ఎ.పి.యస్.ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ (ఎబిసియస్ అనుబంధం) మార్చి 18న నిర్వహించిన సమ్మె పూర్తిగా విఫలమైందని, ఎపియస్ ఆర్టీసి నేషనల్ మజదూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమోహనరావు కొన్ని పత్రికలలోచేసిన ప్రకటనను, ఎ.పి.ఎస్ ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రామారావు తీవ్రంగా ఖండించారు.

శ్రీ రామమోహనరావ్ చేసిన ప్రకటన వారికే అవమానకరమైందని, తాము చేసిన సమ్మె జయప్రదమైందని, రాష్ట్రం మొత్తం మీద వందమంది ఉద్యోగులు సస్పెండ్ చేస్తుండగా అరెస్టు అయ్యారని శ్రీరామారావు తెలిపారు.

జూన్19, 1985 దాకా నేషనల్ మజ్దూర్ యూనియన్ గుర్తింపు పొందిన సంఘంగా వుందని, వారి హయాంలో ఎటువంటి డిమాండ్లను నేరవేర్చలేక పోయారని అయన అన్నారు.

అక్టోబర్ 9 1985న తమ యూనియన్ గుర్తింపు పొందిన తర్వాత, సస్పెండిన జీతాలను అమలు చేసే విషయంలో ప్రభుత్వంలో పోరాడమని అయన అన్నారు.

అయితే ఈ విషయంలో నేషనల్ మజదూర్ యూనియన్ తమతో సహకరించిక ఆర్టీసి యాజమాన్యానికి వత్తాసుపలికిందని అయన విమర్శించారు.

1988 ఫిబ్రవరి దాకా 14 నెలలు గుర్తింపు పొందిన సంఘంగా వున్న నేషనల్ మజదూర్ యూనియన్ ఉద్యోగులకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఎటువంటి సేవ చేయలేదని అయన అన్నారు.

200 ఆబ్కారీ పోలీస్ పోస్టులు భర్తీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25:

ఆబ్కారీ శాఖలో ఖాళీగా ఉన్న 200 కానిస్టేబుళ్ళ పోస్టులను నెల రోజులోగా భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు శనివారంనాడు శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీయుతులు కె.ఎర్రంనాయుడు, జి.ఎస్ ఎస్.రెడ్డి ప్రభృతులు అడిగిన ప్రధాన ప్రశ్నకు అబ్కారీ శాఖ మంత్రి శ్రీ అప్పల నరసింహరాజు సమాధానం చెబుతుండగా ముఖ్యమంత్రి శ్రీఎన్.టి. రామారావు జోక్యం చేసుకొని పలు అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా పైవిషయాన్ని తెలిపారు.

రాష్ట్రంలో గిరిజనులు 50 శాతం ఉన్న ప్రాంతాలలో ప్రభుత్వం వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుంటే కొందరు ధురానా వ్యక్తులు ఆ ప్రాంతాలలో సారా బట్టీలు పెట్టి సారాను అక్రమంగా విక్రయిస్తున్నారని అక్రమ సారా విక్రయిస్తున్న వాడు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

గుంటూరు పట్టణంలో ప్రభుత్వ లేబుళ్ళతో సారాయిని విక్రయిస్తున్న వారిని పట్టుకోవడం జరిగిందని 30 పేల కాంపౌండు డుసుం కూడా వారి నుంచి వసూలుచేయడంజరిగిందని శ్రీ మహ్మద్ జానీ (కాం) అడిగిన అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానంగా తెలిపారు.

డొంగసారా తయారీ విక్రయాన్ని అరికట్టడానికి ప్రభుత్వం అబ్కారీ-పోలీసు శాఖలమధ్య సమన్వయం ఏర్పాటు చేసిందని ఇందుకు సంబంధించి డిఐజి స్థాయిలో ఒక ఉన్నతాధికారిని నియమించామని గతంలో 9మా విభాగాలు ఉంటే ఇప్పుడు 13 మా విభాగాలను ఏర్పాటు చేసామని మంత్రి శ్రీఅప్పల నరసింహారాజు తెలిపారు.

అబ్కారీ శాఖలో దొంగసారాని అరికట్టడానికి తగినంత సిబ్బంది ఉన్నదని 1988-89 అబ్కారీ విధానాన్ని పటిష్టంగా అమలు చేయడానికి సుమారు 2 కోట్ల వ్యయంతో అదనపు సిబ్బందిని వాహనాలను నాలుగు కొత్త నిషా విభాగాలమంజూరు చేయడం జరిగిందని అయన తెలిపారు.

ప్రస్తుతం 13 నిషా విభాగాలు అసిస్టెంటు కమీషనర్ పర్యవేక్షణలో పనిచేస్తున్నాయని నిషా విభాగానికి సహాయకారిగా ఉండడానికి 5ప్లాటూన్ల సాయుధ సిబ్బందినికూడా సమకూర్చడం జరిగిందని మంత్రి తెలిపారు.

అనియా అభివృద్ధి బాంక్ సహాయంతో 70కోట్ల ఖర్చులో హైదరాబాద్, కరీంనగర్ రామగుండం 216 కిలోమీటర్ల రోడ్డును మెరుగుపరచడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని రోడ్లు భవనాలశాఖామంత్రి శ్రీ ఎ.రామనారాయణరెడ్డి శ్రీయుతులు ఎన్. జనార్దనరెడ్డి, డి. రామచంద్రారెడ్డి, కె. ఎర్రంనాయుడు, జి.ఎస్.ఎస్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

జియా ధాటికి సారిపోయిన వారు తిరిగి రావచ్చు

రావల్పిండి, మార్చి 25:

పాకిస్తాన్‌లో మార్షల్‌లావల్లో దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళిన వారందరికీ పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్ రక్షణ కల్పిస్తామని ప్రకటించారు. వారందరూ పాకిస్తాన్‌కి తిరిగి రావటానికి ఎటువంటి ఆంక్షలు విధించమని ఆమె అన్నారు.

గురువారం నాడు పాకిస్తాన్ దినోత్సవం సందర్భంగా చేసిన రేడియో ప్రసంగంలో ఆమె ఈ విషయం తెలియజేశారు. పాకిస్తాన్ సాయుధ దళాలకు నివాసంకల్పిస్తూ, రక్షణశాఖ ఉద్యోగులకు, 'మెడల్స్ ఆఫ్ డెమోక్రసీ'ని ప్రకటించారు.

పాకిస్తాన్ విదేశీవిధానంపై క్లుప్తంగా మాట్లాడుతూ, రాజీవ్‌గాంధీతో గత డిసెంబర్‌లో చర్చలు జరిపిన అనంతరం రెండుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యాయని ఆమె అన్నారు.

సత్యం హత్యపై — దర్యాప్తుకు హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25:

వరంగల్ జిల్లా మహబూబాబాదు మండలంలోని మల్యాల గ్రామంలో హత్యకు గురైన సి.పి.ఐ కార్యకర్త వేల్పుల సత్యం కేసుపై సి.బి.సి.ఐ.డి దర్యాప్తుసుజరిపిస్తామని హోంశాఖమంత్రి శ్రీ ఎ.మాధవరెడ్డి హామీ ఇచ్చారు.

శనివారం శాసనసభలో 304వ నిబంధన క్రింద శాసనసభ్యులు శ్రీయుతులు సి. హెచ్.రాజేశ్వరరావు, సి. విఠల్‌రెడ్డి, యు. నారాయణరావు, యం. ఓంకార్, డి. కె. సమరసింహారెడ్డి, మహ్మద్ రజబ్‌అలీ, యం. బి. మోహన్‌లు ఇచ్చిన నోటీసుపై జరిగిన చర్చకు మంత్రి పైవిధంగా సమాధానం చెప్పారు.

మల్యాల గ్రామ నివాసి వేల్పుల సత్యం ఈ నెల8వతేదీమధ్యాహ్నం 2 గంటల సమయంలో భద్రాచలం వెళ్ళటానికి గాను మహబూబాబాద్‌కు వెళ్లుతుండగా ఈ హత్య జరిగిందని మంత్రి చెప్పారు.

హత్య జరిగినప్పుడు హతునిభార్య శ్రీమతి ప్రేమీం, వారి ఇద్దరు పిల్లలు, హతుని చిన్నాన్న కుమారుడు వేల్పుల వెంకన్న అక్కడనే వున్నారని శ్రీ మాధవరెడ్డి తెలిపారు.

మల్యాల గ్రామానికిచెందిన 11 మంది వ్యక్తులు కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ జనార్దనరెడ్డి కుమారుడు శ్రీ అన్నారెడ్డి మురళీధరరెడ్డి ప్రోద్బలంతో ఈ దారుణానికి పాల్పడినట్లు ఆరోపించారని మంత్రి చెప్పారు.

మృతుడు సిపిఐకి పార్టీకి చెందగా, నిందితులు కాంగ్రెస్(ఐ) పార్టీకి చెందిన వారని- వీరంతా ఒకే గ్రామానికి చెందినవారని,ఏడుగురు నిందితులను అరెస్టు చేశామని మంత్రి తెలిపారు.

అంతకు ముందు సిపిఐ పక్ష ఉపనాయకుడు శ్రీమహ్మద్‌రజబ్ అలీ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ ప్రాంతంలో బాజుపట్టినటువంటి ఫ్యూడల్ వ్యవస్థను చెందిన అవశేషాలు అక్కడా వున్నాయని, పదినెత్తుడు త్రాగుటకు అలవాటుపడిన ఆ ప్రాంతపు భూస్వాములు ప్రజల మాన, ప్రాణాలను హరిస్తూ, వారి గృహదహనాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత రెండుసంవత్సరాలలో ఐదుగురిని హత్య చేశారని అయన అన్నారు.

వేల్పులసత్యం హత్యతో జన్నారెడ్డి భూస్వాములకు సంబంధముందని. ఈలాంటి ఘోరకృత్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని అయన కోరారు.

ఆప్రాంత భూస్వాములు పథకం ప్రకారం తమ పార్టీ కార్యకర్తలను హత్యచేస్తున్నారని, ఆ ప్రాంతంలో తమ పార్టీ నాయకుడు శ్రీ బండి పుల్లయ్యపై కూడా హత్యా ప్రయత్నాలు చేస్తున్నారని. తమ పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని శ్రీరజబ్ అలీ ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు.

యం.సి.పి.ఐ. సభ్యుడు శ్రీ మద్దికాయల ఓంకార్ మాట్లాడుతూ రాష్ట్రములో తెలుగుదేశం అధికారంలోవుంటే మహబూబాబాదు ప్రాంతంలో పూర్వం నైజాం కాలం నుంచి ఈనాటి వరకు అత్యంత క్రూరమైన ఫ్యూడల్ సరహంతక రాక్షసులు రాజ్యాన్ని ఏలుతున్నారని ఆరోపించారు.

ఈహత్య భూస్వాముల కుట్రలో జరిగిందని ఈ కేసులో శ్రీ మురళీధర్ రెడ్డి ప్రధానముద్దాయిమని అయన అన్నారు. ఇక్కడి దొరలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతారని అయన వివరించారు.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ యం. నర్సింహారెడ్డి మాట్లాడుతూ శ్రీ జన్నారెడ్డి జనార్దన్‌రెడ్డిని అవమానపర్చాలనే ఉద్దేశంతోనే అయన కొడుకుపై కేసు పెట్టారని, వాస్తవానికి అయనకు ఆ కేసుకు సంబంధంలేనప్పటికీ వ్యాఖ్యానించారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (కాం) మాట్లాడుతూ వాస్తవాలను తెలుసుకోవాలని, స్థానిక పోలీసులపై నమ్మకం లేకపోతే ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపిస్తుందని అన్నారు అనవసరంగా పెద్ద పనుపులను ఇరికిస్తే దాగుండదని వ్యాఖ్యానించారు.

శ్రీ పి. విఠల్‌రెడ్డి (సి.పి.ఐ) శ్రీనర్రారాఘవరెడ్డి(సి.పి.ఎం)లు మాట్లాడుతూఉన్నతాధికారులతో సి.బి.సి.ఐ.డి. దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

మీరంటే మీరే

శ్రీ రజబ్ అలీ మాట్లాడుతూ ఫ్యూడల్ భూస్వామిగా శ్రీ జనార్దన్ రెడ్డిని చిత్రీకరించటాన్ని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి.కె. సమరసింహారెడ్డి ఖండించారు. కొన్ని క్షణాల పాటు వారిద్దరిమధ్య వాగ్వివాదం జరిగింది.

శ్రీ రజబ్‌అలీ మాట్లాడుతూ శ్రీసమరసింహారెడ్డిని కూడా ఫ్యూడల్ భూస్వామివే అని అన్నారు.

శ్రీ సమరసింహారెడ్డి 'నేను కాదు మీరే' అన్నారు.

మీరంటే మీరే అని వారు ఒకరి నొకరు నిందించుకున్నారు.

జీరో అవర్ రికార్డు నుంచి తొలగింపు

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే వసంత నాగేశ్వరరావు బాజీ కామ ప్రస్తావనను శ్రీ మైసూరారెడ్డి తీసుకురాగా ఆ విషయం ప్రస్తావించకూడదని డిప్యూటి స్పీకర్ శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు ఆదేశించగాసభలో దాదాపు 15 నిమిషాల పాటు గందరగోళం జరిగింది. శ్రీ సూర్యనారాయణరాజు జీరో అవర్‌ను రికార్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు.

ఎందుకు ప్రస్తావించకూడదని కాంగ్రెస్ సభ్యులు వేలుపుడు సభలో మాట్లాడటంతో ఎవ్వరేమి మాట్లాడుతున్నారో అర్థంకాలేదు. స్పీకర్ కుర్చీలో నుంచి లేవినిలబడి సభ్యులను శాంతంగా వుండాలని కోరారు. సభ్యులు వర్జించుకోకపోవటంతో తమ అనుమతిలేనిది ఏది మాట్లాడిన రికార్డులోకి పోదన్నారు. సభలో అల్లరి సర్దుమణగక పోవడంతో జీరోఅవర్‌ను రికార్డునుంచి తొలగిస్తున్నట్లు డిప్యూటి స్పీకర్ ప్రకటించారు.

ఫ్రాన్స్‌లో 3వశతాబ్దపు నాణెలు

అమియన్స్(ఫ్రాన్స్) మార్చి 25:

ఒక ఫాక్టరీస్థలాన్ని బుల్‌డోజర్లతో చదును చేస్తుండగా క్రీ.శ.3వశతాబ్దానికి చెందిన 8వేల వెండి, రాగినాణేలు బయటపడ్డాయని పురావస్తు శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

ఉత్తరఫ్రాన్స్‌పై బార్బేరియన్లు దాడి చేసినపుడు రెండు జాడీలలో ఈ నాణేలను పూడ్చి పెట్టారని. ఇది జరిగి 1700 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇవి చెక్కుచెదర లేదని పారిశ్రామిక పురావస్తుశాఖకు చెందిన ప్రాంతీయ పురావస్తు శాస్త్రజ్ఞుడు శ్రీ తిహర్‌బెన్ రెడ్‌జెబ్ తెలిపారు.

గాలోరోమన్ వ్యాపారస్తులయిన ఈ భవనపు యజమానులు దురాక్రమణకు గురౌతామేమోనన్నభయంతో తమనాణేలను పూడ్చిపెయడానికి ప్రయత్నించి ఉండవచ్చునని శ్రీబెన్ రెడ్‌జెబ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

గత 30 సంవత్సరాలలో ఫ్రాన్స్‌లో జరిగిన అరావస్తు ప్రదర్శనలో అతి ప్రధానమైనదిగా దీనిని అయన అభివర్ణించారు.

కొత్త ఉత్ప్రేరకం-మదుమేహానికి కూడా మందు

న్యూఆర్లిన్స్, మార్చి 25:

అల్జైమర్ శరీరాలను శక్తి వంతం చేసే క్రొత్త రకమైన మందును పరిశోధకులుకనుగొన్నారు. దీనివల్ల ప్రమాదకరమైన కృత్రిమ ఉత్ప్రేరకాలను తగ్గించి అవసరంఅల్జైమర్లను తప్పించి, మహా వ్యాధి పీడితులు కొలెస్ట్రాల్ తగ్గించుకునేందుకు ఇన్సులిన్ నీడ్లు గా తీసుకునే పిల్లను కూడా నివారించడం మందు కల్పించినవి మరియు అలర్జీ అంటున్నారు.

గారేరక ప్రయోగాల అమెరికా సంస్థల సమాజ్య సమావేశంలో ప్రసంగిస్తూ రసాయనిక శాస్త్ర ప్రొఫెసర్ గారీ ఎవన్స్ క్రోమియమ్ పికోలి, నేట్, ఉపయోగాలను వివరించారు. మిన్నెసోటాలోని మిడ్డిల్ స్టేట్ యూనివర్సిటీలో ఈ సమావేశం జరిగింది. క్రోమియం కండరాలను పెంచి, శరీరంలోని క్రొవ్వును తగ్గించినట్లు మిడ్డిల్ రాష్ట్రంలో జరిగిన రెండు పరిశోధనల్లో వెల్లడయింది. ఒక పరిశోధనలో ఒకే రకమైన వ్యాయామం చేసే ఫుట్‌బాల్ క్రీడాకారులు కొందరికి క్రోమియం పికోలినేట్, మరికొందరికి ప్లాసిబో ఇవ్వడం జరిగింది. క్రోమియం పికోలినేట్ స్వీకరించిన అబ్బాయిలలో చక్కగా ఉన్నశరీరంలో 42శాతం పెరుగుదల కనిపించిందని శరీరం లోని క్రొవ్వులో 22 శాతం తగ్గుదల కల్పించింది. అయితే కంట్రోల్ గ్రూపులో 1.06 శాతం తగ్గుదల మాత్రమే కనిపించింది: నిర్ణీత పరిమాణాల్లో క్రోమియం పికోలినేట్ ఉపయోగించినప్పుడు కృత్రిమ ఉత్ప్రేరకాలవల్ల కలిగే పక్షాలు కనిపిస్తున్నాయని ఇది కృత్రిమ ఉత్ప్రేరకాలను సురక్షితమైన ప్రత్యామ్నాయం అని ఆ పరిశోధకుడు వెల్లడించారు.

"ఈ రకమైన పరిశోధనల వల్ల అల్జైమర్లకు కృత్రిమ ఉత్ప్రేరకాల (స్పిరాయిడ్స్) కు ప్రత్యామ్నాయం లభిస్తుం"దని అంతర్జాతీయ బాడీబిల్డర్స్ సమాజ్య ప్రధాన వైద్యుడు డాక్టర్ బాబ్ గోల్డ్‌మాన్ అన్నారు. తాజా ఈమందును ఉపయోగించి పరిశోధనలు పరిశీలిస్తానని అయన తెలిపారు.

అయితే ఈ పరిశోధనల వివరాలు పరిశీలించకుండా ఏవన్స్ పరిశోధనలపై ఎటువంటి అభిప్రాయానికి రాలేమని అయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఇరుగుపొరుగు రాష్ట్రాలలో నంబర్ వన్ సెలక్షన్!

నవచలనచిత్ర వారపత్రిక

సినిమారంజని

29-3-89 సంచికలో

★ నంబర్ వన్, టూ స్థానాల మీద నమ్మకం లేదంటున్న యువతరం హీరో!! -ఎవరా హీరో?!

★ దేవుడితో మాట్లాడిన ఎవర్ రైజింగ్ స్టార్?!

★ శ్రీదేవి నంబర్ వన్, మాధురి నంబర్ ఎయిట్!! -ఓ అగ్ర దర్శకుడు చెప్పిన నంబర్ల కథ!

★ కాలు జారిన కన్నె 'లేడీ'?! ఎవరా లేడీ, ఏమా కాలు జారిన కథ?

★ మందు కొట్టిన మహానటుడు?! -ఎవరా నటుడు?

★ ఇద్దరు పెళ్ళాలున్న వాడా నాకు సరిజోడు?! -నవయవ్వన లేడి వాడి ప్రశ్న!

మధ్యపేజీ మనోరంజని 'అశోక చక్రవర్తి'లో బాలకృష్ణ, సుపర్ణ

ఇవేకాక ఎన్నో మరెన్నో

హాటెస్ట్, లేటెస్ట్, స్వీటెస్ట్ వార్తల కోసం వెంటనే తాజా సంచిక కొని చదవండి!

ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న కొత్త చిత్రంలో వెంకటేష్, అతని సరసన నటిస్తున్న కొత్త కథానాయిక(?)

ముఖచిత్రం

★ మూతి మీద మీసమున్న రోషమున్న జబ్బర్దస్తీ గబ్బర్‌సింగ్ అంటున్న సుప్రీమ్ సుందరుడు!

కంటికి విందు! మనసుకు పసందు!!

సినిమారంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం!

విజయవంతమైన 3వ వార



DJANGO STRIKES AGAIN 'జాంగో స్ట్రైక్స్ ఎగైన్'

మిమ్మల్ని ఆశ్చర్య చకితుల్ను సాహస కృత్యాలు, పన్ను జలజేసే యాక్షన్‌తో కూడిన చిత్రం

కుమార్ 70ఎంఎం
రోజూ 3ఆటలు 4.00 7.00 1

సంగీత్ 70ఎంఎం (సికింద్రాబాద్)
రోజూ మ. 1.45 గం.కు

అడ్వాన్సు బుకింగ్ : ప్రతి ఆట ఒక గంట ముందుగా ఇవ్వబడును

– పద్మాలయా ఫిలింస్ రిలీజ్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శించబడుతున్నది

కోట్లాది ప్రేక్షకుల అభిమాన నటి, అందాల రాశి "శ్రీదేవి" మిమ్మల్ని అబ్బురపర్చడానికి ఓ క్రొత్త రకమైన యాక్షన్ పాత్రలో విచ్చేసింది.

"గైర్ కానూనీ"

కా॥ శ్రీదేవి, గోవింద, రజనీకాంత్, కిమికాట్కర్, శశికపూర్, రంజీత్, కాదర్‌ఖాన్

నేడు 4 ఆటలు

రామకృష్ణ 35ఎంఎం
11.15 2.30 6.00 9.00

పరమేశ్వరి 35ఎంఎం
11.45 3.00 6.30 9.30

సటరాజ్ ఎ/సి
11.15 2.30 5.45 8.45

మిలన్ 70ఎంఎం
11.30 2.46 5.45 8.45

రామా విమల్ 70ఎంఎం శ్యామ్ తిరుమల
11.30 2 45 5.45 8.45 12.15 3.30 6.30 9.30

అడ్వాన్సు బుకింగ్ సమయంలో సాగుతున్నది. ఉ. 11గం. నుండి మ. 1గంట. & సా. 3గం. నుండి 6గం. వరకు. – వందన ఫిల్మ్స్ రిలీజ్

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది

వారమంతా రోజూ 4 ఆటలు

దేవి 70mm మహేశ్వరి 70mm మేనక యాదగిరి
11-00 2-00 6-00 9-00

కోణార్క్ 70mm శ్రీరమణ
11-45 2-45 6-45 9-45

రాఘవేంద్ర 10.45 1.45 5.45 8.45

నవరంగ్ 11-45 3-00 7-00 10-00

శ్రీనివాస ఎ/సి రామచంద్రాపురం 11.00 2.45 6.30

మీరా ఎ/సి 11.15 2.00 6.00 9.00

సురేష్ 70mm 12-00 2-45 6-45 9-45

ఆరాధన 70mm 11.30 2.30 6.30 9.30

వెంకటేశ్వర (పటాన్‌చెరు) 11-45 3.30 7.15 10.15

నేడు 4 ఆటలు

రాజేశ్వర్ 11-15 2-00 6-00 9-00

ఆనంద్ - శోభన 11.00 2.00 6.00 9.00

అంబా 12-00 2-45 6-45 9-45

సత్యం 70mm షా (హెచ్.ఎం.టి. రోడ్) సుష్మ
11-45 2-45 6-45 9-45

శ్రీనివాస ఎ/సి ఉప్పల్ 12.15 3.15 7.15 10.15

రామకృష్ణ 70mm & మంజు ఎ/సి రోజూ ఉ. 10-30 గం.కు

జెమిని ఎ/సి (వరంగల్), వెంకట్రామ కళామందిర్ (వరంగల్)

అలంకార్ (హనుమకొండ) శ్రీదేవి ఎ/సి (హనుమకొండ)

మినీభవాని ఎ/సి (కాజీపేట) శ్రీనివాస ఎ/సి (ఖమ్మం)

సత్యం 70mm (ఖమ్మం) రాజరాజేంద్ర (నిజామాబాద్)

పవన్ 70mm (నిజామాబాద్) వెంకటసాయి 70mm (కరీంనగర్) బాలకృష్ణ (కరీంనగర్)

అడ్వాన్సు బుకింగ్ : దేవి 70mmలో ఉ. 11గం. నుండి మ. 1గం. & సా. 4గం. నుండి 5గం. వరకు.

★ హెచ్చరిక: ఈ చిత్రానికి సంబంధించిన వీడియో హక్కులు ఎవ్వరికీ ఇవ్వలేదు. ఎవ్వరైనా ఎక్కడైనా వీడియో కాసెట్స్ ప్రదర్శించిన, కలిగియున్న సినిమా హక్కుల చట్టము 1957 సెక్షన్ 51, 52A 63, 64 మరియు 68A క్రింద మేము కోరుకొను నివిల్, క్రిమినల్ చర్యలకుదాద్యులగుదుము. అన్ని ప్రింట్లుపైన ప్రత్యేక కోడ్‌గుర్తులుకలవు. – నవయుగ రిలీజ్

Printed and Published for Nageshwara Rao, Estates Ltd., by S. Nageshwara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29, Editor: C.V. Rajagopal Rao [Hyderabad], Chief Editor: S. Radhakrishna, Phones: Business: 68092, Editorial: 68037